




www.aksharamtelugudaily.com

సుఘం

# అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

శనివారం 30 నవంబర్ 2024 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 07 సంచిక : 244 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI


డిసెంబర్ 4న పెద్దపల్లిలో
సీఎం రేవంత్ సభ..



# రేవంత్ భరోసా!

- నేడు పాలమూరులో ప్రకటించనున్న సీఎం రేవంత్
- రైతు సదస్సు ముగింపు సభకు ముఖ్యమంత్రి హాజరు
- పలు కీలక పథకాలపై ప్రకటన చేసే అవకాశం
- రూ.2 లక్షల వరకు రుణమాఫీ చెక్కుల పంపిణీ
- ఏడాదిలో వ్యవసాయ ప్రగతిని వివరించనున్న సీఎం



**హైదరాబాద్(అక్షరం న్యూస్)**

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తవుతున్న సందర్భంగా.. శనివారం మహబూబ్‌నగర్‌లో నిర్వహిస్తున్న రైతు సదస్సు కీలక ప్రకటనలకు వేదిక కానుంది. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరవుతున్న సీఎం రేవంత్‌రెడ్డి.. ఈ సందర్భంగా రైతు భరోసా పథకం అమలుకు సంబంధించి ప్రకటన చేయనున్నట్లు తెలుస్తోంది. ఈ ఏడాది రెండో పంటకాలం నుంచి ఎకరానికి రూ.7,500 చొప్పున పెట్టుబడి సాయం అందించే రైతు భరోసా పథకాన్ని సంక్రాంతి పండుగ నుంచి ప్రారంభించాలని ప్రభుత్వం ఇప్పటికే నిర్ణయానికి వచ్చినట్లు సమాచారం. దీనిపై మహబూబ్‌నగర్ రైతు సదస్సులో సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటన చేసే అవకాశాలున్నాయి. గతంలో ఎకరానికి రూ.5 వేల చొప్పున ఉన్న పెట్టుబడి సాయాన్ని రూ.7500కు పెంచి రైతు భరోసా పేరిట అందజేస్తామని ఎన్నికల సమయంలో కాంగ్రెస్ హామీ ఇచ్చింది. కానీ, అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తవుతున్నా ఈ పథకాన్ని ప్రారంభించకపోవడంతో.. పెట్టుబడి సాయం పెంపు కోసం రైతులు ఎదురుచూస్తున్నారు. ఈ నేపథ్యంలో పాలమూరు రైతు సదస్సులో ఈ అంశంపై సీఎం రేవంత్‌రెడ్డి కీలక ప్రకటన చేసే అవకాశముందని భావిస్తున్నారు. మంత్రివర్గ ఉపసంఘం నివేదిక, అసెంబ్లీలో చర్చించిన తర్వాత మార్గదర్శకాలు

# ఫార్మా క్లస్టర్ రద్దు!

-లగచర్ల భూసేకరణ నోటిఫికేషన్ ఉపసంహరణ
-గిరిజనుల ఆందోళనతో ప్రభుత్వం వెనక్కి
-అక్కడే బహుళ ఉపయోగ పారిశ్రామిక పార్క్
-వస్త్ర సంబంధ పరిశ్రమలకు ప్రాధాన్యం
-స్థానికులకు భారీగా ఉపాధికి అవకాశం
-ప్రతిపాదనలు సిద్ధం చేసిన టీజీఐఐసీ
-త్వరలోనే భూసేకరణ నోటిఫికేషన్?
-తాండూరు సబ్ కలెక్టర్‌కు బాధ్యతలు
-లగచర్లలో ఫార్మా విలేజ్ పెట్టడం లేదని
-వారం క్రితమే వామపక్షాలకు చెప్పిన సీఎం




## గురుకులాల్లో పాయిజన్ కుట్ర

# ప్రవీణ్ కుమార్ దే

## మంత్రి కొండా సురేఖ



**హైదరాబాద్(అక్షరం న్యూస్)**

గురుకులాల్లో ఫుడ్ పాయిజినింగ్ ఘటనల వెనుక కుట్రల వెనుక ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ హస్తం ఉందని మంత్రి కొండా సురేఖ ఆరోపించారు. గతంలో ఆయన గురుకులాల కార్యదర్శిగా పని చేశారని గుర్తు చేశారు. తన అనుచరులనే సిబ్బందిగా నియమించుకున్నట్లు చెప్పారు. తన అనుచరులతోనే ఇటువంటి ఘటనలకు పాల్పడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బద్నాం చేస్తున్నారని ఆరోపించారు. హైదరాబాద్ లో ఆమె నేడు మీడియాతో మాట్లాడుతూ, సంక్షేమ హాస్టళ్లను గత ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. బీఆర్ఎస్ హయాంలో హాస్టళ్లలో భోజనంలో పురుగులు వచ్చేవన్నారు. సంక్షేమ హాస్టళ్లలో సదుపాయాలు కొరవడినా బీఆర్ఎస్ ప్రభుత్వం పట్టించుకోలేదని ఆరోపించారు.

తమ ప్రభుత్వం వచ్చాక హాస్టల్లో ఓ విద్యార్థిని చనిపోయిందన్నారు. బాధిత విద్యార్థినికి ప్రత్యేక వైద్య సదుపాయం అందించామన్నారు. దురదృష్టవశాత్తూ చనిపోయిందన్నారు.

## బీఆర్ఎస్ పాలనలో

# కళాశాల విద్య నిర్లక్ష్యమే

## ఇరిగేషన్, సివిల్ సప్లై శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

**హుజూర్‌నగర్ (అక్షరం న్యూస్)**

బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో కళాశాల విద్యను నిర్లక్ష్యం చేశారని ఇరిగేషన్, సివిల్ సప్లై శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. హుజూర్‌నగర్‌లోని ప్రభుత్వ డిగ్రీ, జూనియర్ కళాశాలలో మౌలిక సదుపాయాలు, నూతన భవనాల మంజూరుపై అధికారులతో ఇవాళ ఆయన సమీక్షించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ తేజస్ నందన్ లాల్, ఇతర అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఉత్తమ్ మాట్లాడుతూ%ా% హుజూర్‌నగర్‌లోని ప్రభుత్వ డిగ్రీ, జూనియర్ కళాశాల ఏర్పాటు చేసిందీ, అభివృద్ధి చేసేది తామేనని తెలిపారు. పది సంవత్సరాలు కళాశాలను నిర్లక్ష్యం చేశారని




## ఆసిఫాబాద్ జిల్లాలో

# పులి దాడి

## మహిళ మృతి



# ఎన్నికల అక్రమాలపై ఉద్యమం

- దేశవ్యాప్తంగా ప్రజాఉద్యమం చేపడతాం
- పార్టీ ప్రక్షాళనకు కఠిన చర్యలు తప్పవు
- అదానీ కుంభకోణం, మణిపూర్ అల్లర్లు, మత కల్లోలాలపై ఆందోళనల నిర్వహణ
- కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ భేటీలో తీర్మానం
- కార్యకర్తలు పోరాటం ఆపొద్దు: రాహుల్



**న్యూఢిల్లీ, నవంబరు 29 :**

దేశంలో ఎన్నికల ప్రక్రియలో జరుగుతున్న అవకతవకలకు, ప్రశ్నార్థకంగా మారిన ఎన్నికల కమిషన్ వ్యవహార శైలికి వ్యతిరేకంగా.. దేశవ్యాప్తంగా ప్రజా ఉద్యమం నిర్వహించాలని కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ తీర్మానించింది. ఈవీఎంల దుర్వినియోగం, ఓట్ల లెక్కింపు, ఓటర్ల జాబితా విషయంలో జరిగిన అక్రమాలకు వ్యతిరేకంగా నిరసన ప్రదర్శనలు, ర్యాలీలు నిర్వహించాలని నిర్ణయించింది.

# శరణార్థిగా గుర్తించండి

## అమెరికా ప్రభుత్వానికి ప్రభాకరరావు పిటిషన్



**హైదరాబాద్(అక్షరం న్యూస్)**

ఫోన్ ట్యాపింగ్ కేసు దర్యాప్తు కొత్త మలుపు తిరిగింది. కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న ఇంటెలిజెన్స్ మాజీ చీఫ్ ప్రభాకర్‌రావు తెలంగాణ ప్రభుత్వానికి షాకిచ్చారు. ప్రస్తుతం ప్రభాకర్‌రావు

## ఇందిరమ్మ ఇళ్లపై సీఎం

# రేవంత్ సమీక్ష !

దివ్యాంగులు, వ్యవసాయ కూలీలు, సాగుభూమి లేని వారు, పారిశుద్ధ్య కార్మికులకు పెద్దపీట..
పూర్తిస్థాయి సిబ్బందితో గృహ నిర్మాణ శాఖ బలోపేతం
లబ్ధిదారు ఆసక్తి చూపితే అదనపు గదుల నిర్మాణానికి అనుమతి..



# రేవంత్ భరోసా!

ఖరారు చేసి.. రైతుభరోసా ప్రారంభిస్తామని ప్రకటించే అవకాశం ఉంది. దీంతోపాటు రైతు రుణమాఫీ కింద 2 లక్షల వరకు బకాయిలున్న రైతులకు రుణ విముక్తి కలిగించి చెక్కులను పంపిణీ చేయనున్నారు.

రూ.2 లక్షల రుణమాఫీ చెక్కుల పంపిణీ..

రాష్ట్రంలోని రైతులకు ప్రభుత్వం ఇప్పటివరకు మూడు విడతలుగా రుణమాఫీ చేసిన విషయం తెలిసిందే. తొలుత రూ.లక్ష వరకు, రెండో విడతలో రూ.1.50 లక్షల వరకు, మూడో విడతలో రూ. 2 లక్షల వరకు రుణాలున్న రైతులకు మాఫీ చేసింది. అయితే ఈ కేటగిరీల్లో కొందరు రైతులు పలు కారణాల వల్ల రుణమాఫీ కాకుండా మిగిలిపోయారు. తెల్ల రేషన్‌కార్డులు లేనివారు, కుటుంబ నిర్ధారణ కానివారు, ఆధార్ కార్డులో తప్పులు ఉన్నవాళ్లు, బ్యాంకు ఖాతాల్లో పొరపాట్లున్న రైతులు, పేర్లలో తప్పులు దొర్లినవారు.. ఇలా రాష్ట్రవ్యాప్తంగా సుమారు 3.50 లక్షల మందికి రుణమాఫీ కాలేదు. మండల వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయికి వెళ్లి రైతులు, కుటుంబ సభ్యుల వివరాలు, ఆధార్ కార్డులు సేకరించి, సెల్ఫీలు దిగి, రైతు నుంచి డిక్లరేషన్ తీసుకొని, 'యాప్'లో నమోదు చేశారు. కుటుంబ నిర్ధారణ పూర్తిచేశారు. వీటితోపాటు కెనరా బ్యాంకు సహా కొన్ని బ్యాంకులు గతంలో ప్రభుత్వానికి ఇవ్వని పంట రుణాల వివరాలను ఇప్పుడు సమర్పించాయి. ఇటువంటి రైతులు సుమారు 50 వేల మంది ఉన్నారు. దీంతో మొత్తం కలిపి 4 లక్షల మంది రైతుల లెక్క తేలింది. వీరికి రూ.2 లక్షల రుణమాఫీ చేయడానికి రూ.2,700 కోట్ల నుంచి రూ. 2,800 కోట్లు సర్దుబాటు చేయాల్సి వస్తోంది. వీరికి శనివారం పాలమూరులో నిర్వహించే రైతు సదస్సులో సీఎం రేవంత్‌రెడ్డి చెక్కులు పంపిణీ చేయనున్నారు. డిసెంబరు మొదటి వారంలో ఉద్యోగులకు వేతనాలు, పింఛన్లు చెల్లించిన తర్వాత.. రుణమాఫీ సొమ్మును రైతుల ఖాతాల్లో జమ చేసేలా ప్రణాళిక రూపొందించారు. దీంతో రూ.2 లక్షల వరకు రుణమాఫీ ప్రక్రియ పూర్తి కానుంది.

ఇతర పథకాలపైనా ప్రకటన!

రైతు సదస్సులో భాగంగా.. గడచిన ఏడాది కాలంలో రాష్ట్ర ప్రభుత్వం రైతులకు చేసిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను సీఎం రేవంత్‌రెడ్డి వివరించనున్నారు. సన్నాలకు బోనస్, ఉచిత విద్యుత్తు, పంట ఉత్పత్తుల కొనుగోళ్లు రైతు బీమా తదితర అంశాలపై సీఎం ప్రసంగించే అవకాశాలున్నాయి. భవిష్యత్తు కార్యాచరణను కూడా ఆయన ప్రకటించనున్నారు. దీంతో పాటు రూ.4 వేల పింఛన్‌పైనా ముఖ్యమంత్రి ప్రకటన చేస్తారని ప్రజలు ఆశిస్తున్నారు. కాగా, శనివారం సీఎం సభతో మూడు రోజుల రైతు సదస్సు ముగియనుంది. బహిరంగ సభలో ప్రసంగించేందుకు ముందు వ్యవసాయ శాఖ ఏర్పాటు చేసిన స్టాళ్లను ముఖ్యమంత్రి సందర్శించనున్నారు. లక్ష మంది రైతులతో నిర్వహించే ఈ సభకు అధికార యంత్రాంగం భారీ ఏర్పాట్లు చేసింది. ఉమ్మడి జిల్లాతోపాటు రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి రైతులు సభకు తరలివస్తుండటంతో పోలీస్ శాఖ 2వేల మంది పోలీసులతో భారీ బందోబస్తు ఏర్పాటు చేస్తోంది.

సన్నాలకు బోనస్‌తో రైతుల్లో సంతోషం..

మహబూబ్‌నగర్ జిల్లాలో నిర్వహిస్తున్న రైతు సదస్సులో పాల్గొన్న పలువురు రైతులు... 'సన్నాలకు బోనస్' పథకంపై సంతృప్తి వ్యక్తం చేశారు. బీడు భూములకు, అనర్హులకు రైతుబంధు ఇచ్చే బదులుగా.. పంటలకు గిట్టుబాటు ధరలు, బోనస్ ఇస్తే రైతులతోపాటు కౌలు రైతులకు కూడా మేలు జరుగుతుందనే అభిప్రాయం వ్యక్తం చేశారు. చలమయ్యే అనే ఒక రైతు మాట్లాడుతూ.. ఒకటిన్నర ఎకరాల్లో తన తండ్రి వరిపంట సాగు చేశారని, 45 క్వింటాళ్ల దిగుబడి వచ్చిందని తెలిపారు. ఎమ్మెస్పీతోపాటు బోనస్ కూడా రావడంతో రూ.25 వేల అదనపు ఆదాయం వచ్చిందన్నారు.

# ఫార్మా క్లస్టర్ రద్దు!

**హైదరాబాద్(అక్షరం న్యూస్)**

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సొంత నియోజకవర్గం కొడంగల్‌లో ఏర్పాటు చేయతలపెట్టిన లగచర్ల ఫార్మా క్లస్టర్‌పై రాష్ట్ర ప్రభుత్వం వెనక్కి తగ్గింది. ఇందుకోసం గత ఆగస్టులో ఇచ్చిన భూసేకరణ నోటిఫికేషన్‌ను శుక్రవారం ఉపసంహరించుకుంది. ఈ మేరకు జిల్లా కలెక్టర్ పేరుతో పత్రిక ప్రకటన జారీ చేసింది. ప్రజాభిప్రాయ సేకరణ కోసం వచ్చిన జిల్లా కలెక్టర్‌పై గ్రామస్థులు దాడి చేయడం, మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి సహా 28 మంది నిందితులను అరెస్టు చేయడం, పోలీసుల చర్యలపై గ్రామస్థులు ఢిల్లీలోని మానవ హక్కుల కమిషన్ వరకు వెళ్లడం, కమిషన్ బృందాలు రాష్ట్రానికి వచ్చి విచారణ జరపడంతో లగచర్ల భూసేకరణ వ్యవహారం దేశవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం ఫార్మా క్లస్టర్ నిర్ణయాన్ని వెనక్కి తీసుకున్నట్లు తెలుస్తోంది. ఫార్మా కంపెనీలు అంటే ప్రజల్లో అనుమానాలు ఉన్న నేపథ్యంలో దాని స్థానంలో అదేచోట బహుళ ఉపయోగ పారిశ్రామిక పార్క్‌ను ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం యోచిస్తోంది. ఇందుకు సంబంధించిన ప్రతిపాదనలను తెలంగాణ పారిశ్రామిక మౌలిక సదుపాయాల కార్పొరేషన్(టీజీఐఐసీ) రాష్ట్ర ప్రభుత్వానికి పంపింది. అందులో ఎక్కువగా వస్త్ర పరిశ్రమ ప్రాజెక్టులకు అవకాశం ఇవ్వనున్నట్లు తెలుస్తోంది. దాంతో పెద్ద ఎత్తున స్థానికులకు ఉద్యోగాలు లభించే అవకాశం ఉంది.

పారిశ్రామిక పార్కు భూసేకరణకు సంబంధించి త్వరలోనే నోటిఫికేషన్‌ను ఇవ్వనున్నట్లు విశ్వసనీయ సమాచారం. ఈ నోటిఫికేషన్‌కు సంబంధించి తాండూరు సబ్ కలెక్టర్‌ను భూసేకరణ అధికారిగా నియమించనున్నట్లు తెలుస్తోంది. ఫార్మా విలేజ్ ఏర్పాటును తీవ్రంగా వ్యతిరేకిస్తున్న స్థానిక ప్రజలు ఇతర పరిశ్రమలు అయితే స్వచ్ఛందంగా భూములు ఇచ్చేందుకు ముందుకు వస్తారని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. లగచర్లలో ఫార్మా విలేజ్ ఏర్పాటు చేయబోవడం లేదని ఇటీవలే తనను కలిసిన వామపక్ష నేతలకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చెప్పారు. పారిశ్రామిక కారిడార్ ఏర్పాటు చేయాలని యోచిస్తున్నట్లు వెల్లడించారు. ఆయన చెప్పినట్లుగానే అది ఇప్పుడు కార్యరూపం దాల్చుతోంది. వికారాబాద్ జిల్లా కొడంగల్ నియోజకవర్గం దుద్యాల మండలం లగచర్ల, రోటిబండ తండా, పులిచర్ల తండా, హకీంపేట్, పోలేపల్లిల్లో 1,359 ఎకరాల్లో గ్రీన్‌ఫీల్డ్ ఫార్మా విలేజ్ ఏర్పాటు చేయాలని ఈ ఏడాదే రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ప్రతిపాదించింది. మొదట రెండు తండాలతో కూడిన లగచర్లలో 580 మంది రైతుల నుంచి 632 ఎకరాల భూములను సేకరించేందుకు గత ఆగస్టు నెలలో నోటిఫికేషన్ జారీ చేసింది. ఫార్మా పరిశ్రమలు ఏర్పాటు చేసేందుకు భూములు ఇచ్చేది లేదంటూ రైతులు ఆందోళనకు దిగారు. గత ఆరేడు నెలలుగా ఆందోళనలు, నిరసనలు కొనసాగిస్తూ వచ్చారు. భూసేకరణ కోసం పలుమార్లు నిర్వహించిన ప్రజాభిప్రాయ సేకరణ సభల్లో రైతులు తమ భూములు ఇచ్చేది లేదంటూ తేల్చి చెప్పారు. ప్రజాభిప్రాయ సేకరణలో భాగంగాఈ నెల 11న లగచర్లలో గ్రామసభ నిర్వహించేందుకు వచ్చిన జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్, కొడంగల్ ఏరియా డెవల్‌పమెంట్ అథారిటీ(కడా) ప్రత్యేకాధికారి వెంకట్‌రెడ్డి, వికారాబాద్ డీఎస్పీ శ్రీనివాసరెడ్డిలపై అక్కడి రైతులు, ఇతర గ్రామాల ప్రజలు దాడి చేశారు. రైతులతో మాట్లాడేందుకు వచ్చిన అధికారులను తరుముతూ రాళ్లు, కర్రలతో దాడికి దిగారు. వారి వాహనాలను ధ్వంసం చేశారు. కలెక్టర్ ప్రతీక్ జైన్, అదనపు కలెక్టర్ లింగ్యానాయక్‌లను కడా ప్రత్యేకాధికారి వాహనంలో అక్కడి నుంచి పంపించివేయగలిగారు. కడా ప్రత్యేకాధికారి వెంకట్‌రెడ్డికి తీవ్ర గాయాలయ్యారు.

ఆయన్ను రక్షించేందుకు ప్రయత్నించిన వికారాబాద్ డీఎస్పీ శ్రీనివాసరెడ్డి పైన కూడా దాడి చేశారు. ఈ ఘటన వెనుక బీఆర్ఎస్ హస్తం ఉందని, ప్రధానంగా కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి ఉన్నారని పోలీసులు ఆయనపై కేసు నమోదు చేశారు. ఆయనతో పాటు మరో 28 మందిని అరెస్టు చేసి జైలుకు పంపారు. లగచర్ల ఘటన రాజకీయ రంగు పులుముకుంది. అధికార, విపక్షాల మధ్య తీవ్ర స్థాయిలో విమర్శలు, ప్రతివిమర్శలు కొనసాగాయి. బీఆర్ఎస్ నేతలు బాధిత రైతుల కుటుంబాలను తీసుకొని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, మహిళా కమిషన్‌లను కలిసి పోలీసులపై ఫిర్యాదు చేశారు. కేటీఆర్ వారితో పాటు ఢిల్లీకి వెళ్లి జాతీయ ఎస్సీ, ఎస్టీ, మహిళా, మానవ హక్కుల కమిషన్లకు ఫిర్యాదు చేశారు. ఫార్మా విలేజ్ రద్దు చేయాలని, తమ భూములు తమకే ఉండేలా చర్యలు తీసుకోవాలని బాధితులు కోరారు. జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యుడు హుస్సేన్, తెలంగాణ రాష్ట్ర ఎస్సీ. ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, జాతీయ మానవ హక్కుల కమిషన్ ప్రతినిధుల బృందం లగచర్ల, రోటిబండ తండా గ్రామాల్లో పర్యటించి విచారణ జరిపారు. గ్రామస్థులతో పాటు జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్, కడా ప్రత్యేకాధికారి, విద్యుత్, పోలీసు అధికారులను కూడా విచారించారు. సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం ఆధ్వర్యంలో వామపక్ష పార్టీల ప్రతినిధులు బాధిత రైతుల కుటుంబాలతో మాట్లాడి తమ పర్యటనలో పరిశీలించిన అంశాలను సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకువచ్చారు. ఈ నెల 11 నుంచి చోటు చేసుకున్న పరిణామాల నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. భూసేకరణ చట్టం 2013లోని సెక్షన్ 11 ప్రకారం జారీ చేసిన ప్రాథమిక నోటిఫికేషన్ గజిట్ నెం.07/2024, తేదీ: 01-08-2024ను సెక్షన్ 93 ప్రకారం ఉపసంహరించుకున్నట్లు జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్(రెవెన్యూ), భూసేకరణ అధికారి/సబ్ కలెక్టర్ - తాండూరు ప్రకటన జారీ చేశారు.

రద్దు హర్షణీయం: సీపీఎం

భూసేకరణ ప్రకటనను ప్రభుత్వం ఉపసంహరించుకోవడంపై సీపీఎం తెలంగాణ రాష్ట్ర కమిటీ హర్షం వ్యక్తం చేసింది. రద్దు నిర్ణయానికి వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో జరిగిన కృషే కారణమని, ఇది లగచర్ల ప్రాంత ప్రజల విజయం అని తెలిపింది. నవంబరు 21న వామపక్ష ప్రతినిధుల బృందం లగచర్ల, పరిసర గ్రామాల్లో పర్యటించిందని, వాస్తవాలను 23న సీఎం రేవంత్‌ని కలిసి వివరించామని వెల్లడించింది. ప్రజాభిప్రాయ సేకరణను ప్రజలు ప్రతిఘటించారని, తక్కువ ధరతో భూములు లాక్కునే పద్ధతిని వ్యతిరేకించారని సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు అన్నారు.

లగచర్ల రైతుల బెయిల్ పిటిషన్ వాయిదా

లగచర్ల ఘటనలో అరెస్టయి సంగారెడ్డి జిల్లాలో రిమాండ్‌లో ఉన్న రైతులకు బెయిల్ ఇవ్వాలని కోరుతూ దాఖలు చేసిన పిటిషన్ విచారణ సోమవారానికి వాయిదా పడింది. ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జడ్జి కోర్టులో రైతుల పక్షాన బీఆర్ఎస్ లీగల్ సెల్ న్యాయవాదులు ఇదివరకే వాదనలు వినిపించారు. ధ్రువపత్రాలు సమర్పించేందుకు గడువు కావాలన్న ప్రాసిక్యూషన్ విజ్ఞప్తి మేరకు పిటిషన్ వాయిదా వేయగా శుక్రవారం విచారణకు వచ్చింది. పబ్లిక్ ప్రాసిక్యూటర్ సెలవులో ఉండడంతో సోమవారానికి వాయిదా వేశారు.

లగచర్ల ఘటనపై ఒక ఎఫ్ఐఆర్ చాలు

పోలీసులకు హైకోర్టు ఆదేశం

లగచర్ల ఘటనలో మొదట నమోదు చేసిన ఎఫ్ఐఆర్ నెంబర్ 153కి మాత్రమే పోలీసులు పరిమితం కావాలని శుక్రవారం హైకోర్టు స్పష్టం చేసింది. భూసేకరణ నిమిత్తం విచారణకు వచ్చిన కలెక్టర్, ఇతర అధికారులపై దాడి చేసిన ఘటనలో మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డిని ఏ-1గా చేర్చుతూ తొలుత బొంరాసపేట పోలీసులు కేసు నమోదు చేశారు. అదే ఘటనలో దాడికి గురైన వేర్వేరు అధికారులు ఇచ్చిన ఫిర్యాదులతో అదనంగా మరో రెండు ఎఫ్ఐఆర్‌లు నమోదు చేశారు. ఒకే నేరంపై అనేక ఎఫ్ఐఆర్‌లు నమోదు చేయడాన్ని సవాల్ చేస్తూ పట్నం నరేందర్‌రెడ్డి హైకోర్టులో రిట్ పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై జస్టిస్ కే లక్ష్మణ్ ధర్మాసనం విచారణ చేపట్టింది. పిటిషనర్ తరఫున న్యాయవాది టీవీ రమణారావు వాదిస్తూ.. ఒకే నేరానికి అనేక ఎఫ్ఐఆర్‌లు నమోదు చేయకూడదంటూ సుప్రీంకోర్టు స్పష్టమైన తీర్పులు ఇచ్చిందని, 'తీన్మార్ మల్లన్న' కేసులోనూ ఇదే ధర్మాసనం దీన్ని పాటించిందని గుర్తుచేశారు. ప్రభుత్వం తరఫున ఏఏజీ తేరా రజినీకాంత్‌రెడ్డి వాదిస్తూ.. చివరి రెండు ఎఫ్ఐఆర్‌ను విలీనం చేయవచ్చుని, దాంతో మొత్తం రెండు ఎఫ్ఐఆర్‌లు ఉన్నట్టవుతుందని పేర్కొన్నారు. వాదనలు నమోదు చేసుకున్న ధర్మాసనం.. ఒకే నేరంపై పలు ఎఫ్ఐఆర్‌లు నమోదు చేయరాదని చాలా స్పష్టమైన తీర్పులు ఉన్నందున మొదటిదానినే కొనసాగించాలని తెలిపింది. ఆ తరువాత నమోదు చేసిన రెండింటిని నిలిపివేయాలని పేర్కొంది. దీంతో పట్నం నరేందర్‌రెడ్డికి హైకోర్టులో ఊరట లభించినట్టయింది

# ఎన్నికల అక్రమాలపై ఉద్యమం

ఇటీవలి ఎన్నికల ఫలితాల నేపథ్యంలో కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ(సీడబ్ల్యూసీ) శుక్రవారం ఇక్కడ ఏఐసీసీ ప్రధాన కార్యాలయంలో సమావేశమైంది. దాదాపు నాలుగున్నర గంటలపాటు జరిగిన ఈ భేటీలో.. హరియాణా, మహారాష్ట్ర ఎన్నికల ఫలితాలను సమీక్షించినట్లు పార్టీ ప్రధాన కార్యదర్శులు కె.సి.వేణుగోపాల్, జైరాం రమేశ్ మీడియాకు వెల్లడించారు. పార్టీని సంస్థాగతంగా మరింత బలోపేతం చేసేందుకు, క్రమశిక్షణను కాపాడేందుకు కఠిన చర్యలు తీసుకోవాలని పార్టీ అ?ధ్యక్షుడు ఖర్గే ఈ సమావేశంలో పిలుపునివ్వగా.. ఎన్ని ఆటుపోట్లు వచ్చినా కార్యకర్తలు నైతిక స్థైర్యం కోల్పోకూడదని రాహుల్ గాంధీ అన్నారు.

రెండు రాష్ట్రాల్లో ఫలితాలు తమకు దిగ్భ్రాంతి కలిగించాయన్న సీడబ్ల్యూసీ.. ఒక పథకం ప్రకారం ఎన్నికల్లో ఫలితాలను తారుమారు చేశారని ఆరోపించింది. ఈ ఫలితాలపై సాంకేతిక, రాజకీయ సమీక్షల్ని నిర్వహిస్తున్నామని, త్వరలో మరింత స్పష్టంగా ఈ అక్రమాలను ప్రజల ముందు పెడతామని తెలిపింది. ఫలితాల విశ్లేషణకు అంతర్గత కమిటీలు ఏర్పర్చాలని నిర్ణయం తీసుకుంది. అన్ని రాష్ట్రాల్లో జిల్లాలవారీగా సమీక్షలు జరిపి పార్టీ పనితీరును బలోపేతం చేయాల్సిన బాధ్యతను ఖర్గేకు అప్పగించాలని సీడబ్ల్యూసీ తీర్మానించింది. ఎన్నికల్లో ఓటమికి జవాబుదారీ ఎవరిదో నిర్ణయించి కఠిన చర్యలు తీసుకోవాలని నిశ్చయించింది. "మహాత్మాగాంధీ బెల్గాంలో 1924లో పార్టీ అధ్యక్ష పదవి చేపట్టి వంద సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా పెద్ద ఎత్తున ఉత్సవాలు జరపాలి. డిసెంబర్ 26-27 తేదీల్లో బెల్గాంలో ప్రత్యేక వర్కింగ్ కమిటీ సమావేశం ఏర్పాటు చేయాలి" అని సీడబ్ల్యూసీ తీర్మానించింది. జమ్ముకశ్మీర్, ఝార?ండ్‌లో ఇండియా కూటమి పార్టీల గెలుపు, వయనాడులో ప్రియాంక ఘనవిజయంపై సీడబ్ల్యూసీ హర్షం వ్యక్తం చేసింది. అదానీ, మణిపూర్, ఉత్తరప్రదేశ్ తదితర రాష్ట్రాల్లో మతపరమైన ఉద్రిక్తతలపై చర్చకు ఒప్పుకోకుండా మోదీ సర్కారు మొండిగా వ్యవహరిస్తోందని నిరసన వ్యక్తం చేసింది.

కఠిన చర్యలు తప్పవు: ఖర్గే

వరుస అపజయాలతో కుంగిపోతున్న కాంగ్రెసకు పూర్వవైభవం రావాలంటే.. పార్టీని మూలాల నుంచి బలోపేతం చేయాలంటే.. కఠిన చర్యలు తీసుకోకతప్పదని ఖర్గే అన్నారు. ఎన్నికల ఫలితాల నుంచి గుణపాఠాలు నేర్చుకోవాలంటే ఓటమికి కారకులైన వారిని జవాబుదారీ చేయాలని, పార్టీలో ఉన్న సంస్థాగత లోపాలను సవరించుకోవాలని ఆయన తన అధ్యక్షోపన్యాసంలో పిలుపునిచ్చారు. ఈవీఏంల పనితీరు కూడా ఎన్నికల ఫలితాలపై అనుమానాలను ఏర్పరుస్తున్నాయని, దేశంలో స్వేచ్ఛగా, సజావుగా ఎన్నికలు జరిగేలా చూడాల్సిన బా??ధ్యత ఎన్నికల కమిషన్‌ది అని ఆయన చెప్పారు. కార్యకర్తలు, నాయకులు.. అంతా కలిసికట్టుగా పోరాడాలని, ఒకరికి వ్యతిరేకంగా మరొకరు బహిరంగ ప్రకటనలు చేయడం మానుకోవాలని సూచించారు. అది జరగనంత కాలం ప్రత్యర్థులను రాజకీయంగా ఎలా ఎదుర్కొంటామని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా వాతావరణం ఏర్పడినంత మాత్రాన విజయం లభించినట్లు కాదని, ఆ వాతావరణాన్ని ఫలితాలుగా మార్చగలిగిన శక్తిని సమకూర్చుకోవాలని పేర్కొన్నారు. పాతకాలం పద్ధతులతో పార్టీ విజయాలు సాధించలేదని.. రాజకీయ ప్రత్యర్థుల ఎత్తుగడలను ఎప్పటికప్పుడు కనిపెడుతూ ఉండాలని, తగిన నిర్ణయాలు తీసుకోవాలని అన్నారు.

ఢిల్లీలో కాంగ్రెస్ ఒంటరి పోరు

ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ఒంటరిగా పోటీ చేయనుంది. మొత్తం 70 నియోజకవర్గాల్లోనూ ఎవ్వరితోనూ పొత్తు పెట్టుకోకుండా పోటీ చేస్తామని ఢిల్లీ కాంగ్రెస్ అధ్యక్షుడు దేవేందర్ యాదవ్ తెలిపారు. ఇండి కూటమిలో భాగంగా ఉన్న ఆమ్ ఆద్మీ పార్టీ హరియాణాలో ఒంటరిగా పోటీ చేయడంతో ఢిల్లీలో కాంగ్రెస్ పొత్తుకు దూరంగా ఉంది.

ఎన్నికల సంఘానికి కాంగ్రెస్ నివేదిక!

న్యూఢిల్లీ, నవంబరు 29: మహారాష్ట్రలో మహా వికాస్ అఘాడీ కూటమి పరాభవానికి ఎన్నికల్లో జరిగిన అక్రమాలే కారణమని కాంగ్రెస్ నాయకులు భావిస్తున్నారు. ఇదేసమయంలో ఎన్నికల సంఘం మాజీ చీఫ్ కమిషనర్ ఎస్.వై. ఖురేషీ కూడా మహారాష్ట్ర ఎన్నికల ప్రక్రియపై పలు సందేహాలు లేవనెత్తారు. ముఖ్యంగా ఓటర్ల జాబితా, పోలైన ఓట్లు, ఓట్ల లెక్కింపును ఆయన నిశితంగా ప్రశ్నించారు. ఈ నేపథ్యంలో తాజాగా కాంగ్రెస్ పార్టీ 12 పేజీలతో కూడిన నివేదికను 'అత్యవసర మెమొరాండం' పేరుతో శుక్రవారం ఈసీకి సమర్పించింది. తాము లేవనెత్తుతున్న సందేహాలపై విచారణ చేయాలని, ఇన్ పర్సన్(భౌతికంగా) సమావేశం నిర్వహించి ఎన్నికల్లో అక్రమాలపై నిగ్గుతేల్చాలని కోరింది. పోలైన ఓట్లకు, లెక్కించిన ఓట్లకు మధ్య తీవ్ర అసమానతలు కనిపిస్తున్నాయని పేర్కొంటూ ఖురేషీ వ్యాఖ్యలను జోడించింది. ఏకపక్షంగా ఓటర్లను తొలగించారని, అదేసమయంలో ఒక్కొక్క నియోజకవర్గంలో 10 వేల మంది చొప్పున ఓటర్లను చేర్చారని తెలిపింది. అదేవిధంగా పోలింగ్ సమయంలో ప్రకటించిన ఓటింగ్ శాతానికి, మరుసటి రోజు ప్రకటించిన ఓటింగ్ శాతానికి మధ్య భారీ వ్యత్యాసం ఉందని పేర్కొంది.

# శరణార్థిగా గుర్తించండి

అమెరికాలో ఉన్న విషయం తెలిసిందే. తనను రాజకీయ శరణార్థిగా గుర్తించాలని అమెరికా ప్రభుత్వానికి ప్రభాకర్ రావు తాజాగా పిటిషన్ పెట్టుకున్నారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో తెలంగాణ ప్రభుత్వం తనను ఇబ్బంది పెడుతోందని పిటిషన్‌లో ప్రభాకర్‌రావు పేర్కొన్నారు.తెలంగాణ ప్రభుత్వంలో తాను కీలక స్థానంలో పనిచేశానని తెలిపారు. రాజకీయంగా తనను వేధిస్తున్నారని ఆరోపించారు. తాను తీవ్ర అనారోగ్య సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నానని ప్రభాకర్‌రావు పేర్కొన్నారు.

ప్రస్తుతం తాను ఫ్లోరిడాలోని కుమారుని వద్ద ఉంటున్నానని తెలిపారు.కాగా,మరో వైపు అమెరికాలో తలదాచుకుంటున్న ప్రభాకర్‌రావును ఇండియాకు రప్పించేందుకు తెలంగాణ పోలీసులు ప్రయత్నాలు చేస్తున్నారు.ఇంటర్ పోల్ ద్వారా ప్రభాకర్‌రావుకు రెడ్ కార్నర్ నోటీసు జారీ చేయించేందుకు పోలీసులు గట్టిగా ప్రయత్నిస్తున్నారు.ఈ కేసులో మరో నిందితుడు, టీవీఛానల్ ఎండి శ్రవణ్ రావు అమెరికాలోని చికాగోలో ఉంటున్నట్లు పోలీసులు కనిపెట్టారు.

## ఇందిరమ్మ ఇళ్లపై సీఎం
# రేవంత్ సమీక్ష !

హైదరాబాద్: ఇందిరమ్మ ఇళ్ల మంజూరులో అత్యంత నిరుపేదలకు తొలి ప్రాధాన్యం ఇవ్వాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. దివ్యాంగులు, వ్యవసాయ కూలీలు, సాగుభూమిలేని వారు, పారిశుద్ధ్య కార్మికులు.. ఇలా ప్రాధాన్యక్రమం ఎంచుకోవాలని సీఎం తెలిపారు.

ఇందిరమ్మ ఇళ్లపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. ఈ మేరకు జూబ్లీహిల్స్‌లోని తన నివాసంలో అధికారులతో సమావేశమయ్యారు. తొలి దశలో సొంత స్థలాలున్న వారికే ప్రాధాన్యమిస్తున్నందున తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, ఈ విషయంలో గ్రామ కార్యదర్శితో పాటు మండల స్థాయి అధికారులను బాధ్యులను చేయడంతో పాటు అవసరమైన సాంకేతికతను వినియోగించుకోవాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు.

ఇందిరమ్మ ఇళ్ల మొబైల్ యాప్ లో ఎటువంటి లోటుపాట్లు లేకుండా చూడాలని.. ఏ దశలోనూ లబ్ధిదారుకు ఇబ్బంది కలగవద్దని.. అదే సమయంలో శాఖపరంగా ఎటువంటి పొరపాట్లకు తావివ్వకుండా చూడాలని సీఎం ఆదేశించారు. ఆదివాసీ ప్రాంతాలు, ఐటీడీఏల పరిధిలో ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి ప్రత్యేక కోటా ఇచ్చేందుకు చర్యలు తీసుకోవాలని సీఎం సూచించారు.

ఇందిరమ్మ ఇళ్లకు అదనంగా గదులు నిర్మించుకునేందుకు లబ్ధిదారులు ఆసక్తి చూపితే అందుకు అవకాశం కల్పించాలని ముఖ్యమంత్రి అధికారులకు స్పష్టం చేశారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం సమర్థమంతంగా కొనసాగించేందుకు వీలుగా గృహ నిర్మాణ శాఖ బలోపేతం కావాలని, ఇందుకు అవసరమైన అధికారులు, సిబ్బందిని నియమించుకోవాలని శాఖ ఉన్నతాధికారులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు.

సమీక్షలో రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ముఖ్యమంత్రి ప్రిన్సిపల్ సెక్రటరీ చంద్రశేఖర్ రెడ్డి, గృహ నిర్మాణ శాఖ కార్యదర్శి డాక్టర్ జ్యోతి బుద్ధప్రకాష్, ప్రత్యేక కార్యదర్శి వి.పి.గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.

## గురుకులాల్లో పాయిజన్డ్ కుట్ర ప్రవీణ్ కుమార్

ఆమె మృతిపై రాజకీయం చేయవద్దని కోరారు. హాస్టళ్లలోని విద్యార్థులను ఉత్తమ విద్యార్థులుగా తీర్చిదిద్దే బాధ్యత ప్రభుత్వానిదే అన్నారు.కేటీఆర్ పదేపదే జైలుకు పోతా అంటున్నారుకేటీఆర్ ఏదో తప్పు చేసినట్లున్నారని, అందుకే జైలుకు పోతానని పదేపదే అంటున్నారని మంత్రి కొండా అన్నారు. గిరిజనుల కోసం, . మూసీ నది కోసం జైలుకు పోతానని కెటిఆర్ అంటున్నారని, అయితే తాను చేసిన తప్పులకు జైలుకు పోతానని కేటీఆర్‌కు తెలుసి ప్రజల కోసం జైలుకు పోతానని అందర్ని నమ్మించే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. బీఆర్ఎస్ హయాంలో తాను కూడా ఎమ్మెల్యేగా ఉన్నానని, కానీ కేసీఆర్ , కేటీఆర్ ఎప్పుడైనా ఎమ్మెల్యేలను కలిసి సమస్యలు విన్నారా? అని ప్రశ్నించారు. కనీసం వారు మంత్రులకు కూడా దొరకలేదని విమర్శించారు. కానీ ఈరోజు నాటకాలు ఆడుతున్నారని విమర్శించారు. ప్రజలు ఐదేళ్లు పాలించాలని అధికారం ఇస్తే ప్రభుత్వాన్ని దింపుతానని సైకోరావు అనడం విడ్డూరమని కేటీఆర్‌ను ఉద్దేశించి అన్నారు.

## బీఆర్ఎస్ పాలనలో
# కళాశాల విద్య నిర్లక్ష్యమే

ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థులు అన్ని రంగాల్లో ముందుండాలని సూచించారు. కాలేజీకి అవసరమైన ప్రతి సదుపాయాన్ని కూడా ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. కాలేజీ అధ్యాపకులు కూడా అడ్మిషన్ పెరిగేలా ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాలని మంత్రి అన్నారు. సమాజంలోనే గొప్ప వృత్తి అధ్యాపక వృత్తి.. దీన్ని ప్రతి ఒక్కరు కూడా బాధ్యతగా తీసుకోవాలని మంత్రి అన్నారు.సమీక్ష అనంతరం రూ.కోటి వ్యయంతో నిర్మించనున్న గరిడేపల్లి నుంచి అలింగాపురం రోడ్డు నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఆ తరువాత రూ.30కోట్లతో నిర్మించనున్న బీటీ రోడ్డు పనులను ప్రారంభించారు.. ఇక అక్కడ నుంచి నేరేడుచర్ల వెళ్లిన మంత్రి అక్కడ, రూ.2 కోట్లు విలువైన వివిధ అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు.

## ఆసిఫాబాద్ జిల్లాలో పులి దాడి

ఆసిఫాబాద్: కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాలో పులి దాడిలో మహిళ మృతిచెందింది. శుక్రవారం ఉదయం కాగజ్‌నగర్ మండలం నజ్రుల్ నగర్‌లో వ్యవసాయ పనులకు వెళ్తుండగా మహిళపై పులి దాడి చేసింది. దీంతో ఆమె తీవ్రంగా గాయపడింది. తోటి కూలీలు కేకలు వేయడంతో అది పారిపోయింది. వెంటనే ఆమెను దవాఖానకు తరలించారు. అయితే ఆమె అప్పటికే మరణించినట్లు వైద్యులు నిర్ధారించారు.మృతురాలిని గన్నారం వాసి మోర్లె లక్ష్మీగా (21) గుర్తించారు. మృతదేహంతో కాగజ్‌నగర్ అటవీ కార్యాలయం ముందు ఆమె బంధవులు ధర్నాకు దిగారు. తమకు న్యాయం చేయాలని ఆందోళన చేస్తున్నారు. ఈ ఘటనపై కేసు నమోదుచేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు

# డిసెంబర్ 4న పెద్దపల్లిలో సీఎం రేవంత్ సభ..

పెద్దపల్లిలో డిసెంబరు 4న జరగనున్న యువ శక్తి సభకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హాజరై సుమారు 9000 మందికి ఉద్యోగ నియామక పత్రాలు అందజేస్తారని రాష్ట్ర పరిశ్రమలు, ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు తెలిపారు. పెద్దపల్లిలో డిసెంబర్ 4వ తేదీన తలపెట్టిన ముఖ్యమంత్రి సభా ఏర్పాట్లపై నేడు సచివాలయంలో ఉన్నతస్థాయి సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ, రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఒక సంవత్సరం పూర్తయిన సందర్భంగా పెద్దపల్లి జిల్లా కేంద్రంలో యువతకై ప్రత్యేకంగా నిర్వహిస్తున్న ఈ సభలో ఇటీవల గ్రూప్4 లో ఎంపికైన 8143 మందికి, 442 సివిల్ అసిస్టెంట్ సర్జన్లు, సింగరేణిలో ఉద్యోగాలు పొందిన వారికి రాష్ట్ర ముఖ్యమంత్రి నియామక పత్రాలను అందచేస్తారని వివరించారు.

ఈ సభలోనే స్కిల్ యూనివర్సిటీలో బాగస్వామ్యమయ్యే 7 ఏజెన్సీలతో ఒప్పంద పత్రాలను సంతకం చేయడం జరుగుతుందని,, డిజిటల్ ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజ్ ప్రారంభోత్సవం, సి.ఎం కప్ ప్రారంభం లతో పాటు వందలాది కోట్ల రూపాయల విలువైన అనేక కార్యక్రమాలను ముఖ్యమంత్రి ప్రారంభిస్తారని వెల్లడించారు.

వివిధ రంగాల్లో ఉన్న ఉద్యోగ అవకాశాలను తెలియచేసే దాదాపు 40 స్టాళ్లను ఈ సభా వేదిక వద్ద ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. ఇప్పటికే, వరంగల్, మహబూబ్ నగర్ లో మాదిరిగానే పెద్దపల్లి సభకు విస్తృత ఏర్పాట్లను చేయాలని అధికారులను మంత్రి శ్రీధర్ బాబు ఆదేశించారు.

రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, రోడ్లు, భవనాల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్, హోమ్ శాఖ ముఖ్య కార్యదర్శి రవి గుప్త, ప్రభుత్వ ముఖ్య కార్యదర్శులు శ్రీధర్, సందీప్ సుల్తానియా, క్రిస్టినా చోంగ్తు, ఫైర్ సర్వీసుల డీజీ నాగిరెడ్డి, అడిషనల్ డీజీ మహేష్ భగవత్, సి.ఎంఓ అధికారి వేముల శ్రీనివాసులు, సమాచార శాఖ ప్రత్యేక కమీషనర్ హరీష్, విద్యా శాఖ డైరెక్టర్ వెంకట నర్సింహా రెడ్డి, పెద్దపల్లి కలెక్టర్ హర్ష, రామగుండం పోలీస్ కమీషనర్ తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

## నిడిగొండలో ఘనంగా రైతు పండుగ



**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ )నవంబరు 29:**
మండలంలోని నిడిగొండ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం రైతు పండుగ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ గంగిడి నర్సింహారెడ్డి, గొట్టం కరుణాకర్ రెడ్డి, ఎండి. అబ్బాస్, యామంకి మనోహర్. తూడి కవిత శ్రీనివాస్, జక్కుల కుమార్, కొలిపాక రాజు, రామాంజనేయులు, లక్ష్మారెడ్డి, మైలారపు అంజనేయులు, షబ్బీర్ మియా తదితరులు పాల్గొన్నారు

## వైరా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో బుక్స్ పంపిణీ



**ఖమ్మం/వైరా నవంబర్ 29( అక్షరంన్యూస్)**
వైరా లయన్స్ క్లబ్ అధ్యక్షులు చింతలపూడి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో వైరాలోని 14 వ వార్డులో ఉన్న ఎస్టీ కాలనీ మండల ప్రజా పరిషత్తు స్కూల్ నందు సీనియర్ సభ్యులు లయన్ మిట్టపల్లి వెంకటరమణ మధులతల పెళ్లిరోజు సందర్భంగా ఐదో తరగతి మూడో తరగతి స్కూల్ పిల్లలకు బుక్స్ పెన్నులు ఎరేజర్స్ పెన్సిల్స్ అందించారు. అనంతరం కేక్ కట్ చేసి దంపతులను సన్మానించారు అనంతరం అధ్యక్షులు చింతలపూడి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ప్రతి లయన్ సభ్యులు తమ పెళ్లిరోజు పుట్టినరోజు సందర్భంగా సేవా కార్యక్రమాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ అబ్బూరి రమేష్ కోశాధికారి మరికంటి రాంగోపాల్ 14 వ వార్డు కౌన్సిలర్ డాక్టర్ దారెల్లి కోటయ్య మీల్స్ ఆన్ వీల్స్ కోఆర్డినేటర్ చింతోజు నాగేశ్వరరావు ఏపూరి రాజారావు, ఏడు నూతల బుచ్చి రామారావు, స్కూల్ హెడ్ మాస్టర్ బి పార్వతి ఎస్జిటి వై సుష్మ, తదితరులు పాల్గొన్నారు.

## గణితంతోనే మంచి భవిష్యత్



**రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /నవంబర్ -29(అక్షరం న్యూస్ )**
గణితంతోనే మంచి భవిష్యత్అని ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు అన్నారుగణిత శాస్త్రవేత్త రామానుజన్ జయంతి పురస్కరించుకుని ముస్తాబాద్ మండలము నామాపూర్ స్కూల్ కాంప్లెక్స్ లో తెలంగాణ మ్యాస్ ఫోరం ఆధ్వర్యంలో నిర్వహించిన మండల స్థాయి గణిత టాలెంట్ టెస్ట్ లో పోతుగల్ జడ్పీ పాఠశాల విద్యార్థి చరణ్, చీకోడ్ జడ్పీ పాఠశాల విద్యార్థి పి హర్షిత ప్రథమ ద్వితీయ బహుమతులను పొందగా, వారికి టీఎంఎఫ్ ఆధ్వర్యంలో బహుమతులు అందజేసారు.విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను పోటీతత్వం ద్వారా వెలికితీయవచ్చునని
విద్యార్థులు రామానుజన్ను ఆదర్శంగా తీసుకోవాలనిపిలపునిచ్చారు. వారిని అభినందించారు , జిల్లా స్థాయిలో రాణించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు

## టిఎన్ జి ఓ ఎల్లారెడ్డి తాలూకా యూనిట్ నూతన కార్యవర్గం ఎన్నిక



**కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/నవంబర్ 29/అక్షరంన్యూస్**
:టిఎన్ జి ఓఎల్లారెడ్డి తాలూ కాయూనిట్ నూతనకార్యవర్గాన్ని జిల్లా అ ధ్యక్షుడు నరాలవెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో టీఎన్జీవో కేంద్రకమిటీసూచనలమేరకుఎన్ని కలఅధికారిగాసాయిలు సమక్షంలోశు క్రవా రంకామారెడ్డి జిల్లాటీఎన్జీవోఎల్లారెడ్డియూ నిట్ ఎన్నికలు నిర్వహించారు నూతన క మిటీని ఏకగ్రీవంగాఎన్నుకున్నారుఎల్లారెడ్డి యూనిట్ నూతనఅధ్యక్షుడిగాఎల్ మహి పాల్ కార్యదర్శిగావిశ్రవణ్ కోశాధికారిగా యురవీందర్ వైస్ ప్రెసిడెంట్-%×% జిరాజా గౌడ్ వైస్ ప్రెసిడెంట్-%××% శ్రీకాంత్ ఫస్ట్ ప్రెసిడెంట్ ఉ మెన్ జేవసంతలక్ష్మి జాయింట్ సెక్రెటరీ-%×% ఎ న్.సంతోష్ రెడ్డి జాయింట్ సెక్రెటరీ-%××%అభిన వ్ కుమార్ జాయింట్ సెక్రెటరీఉమెన్ డి స్వాతిఆర్గనైజింగ్ సెక్రటరీ పికృష్ణ పబ్లిక్ సె క్రెటరీ శంకరయ్య ఈసీమెంబర్-%×% ప్రశాంత్ కుమార్ఈసీ మెంబర్-%××% బిశారదఈసీ మెం బర్-%××శ్రీ% శరత్ చంద్రప్రసాద్ ఈసీమెంబర్- %× ఎ% ఎంరవీందర్ లనుఎన్నుకున్నారు నూత న కమిటీకిజిల్లాఅధ్యక్షుడు నరాలవెంకట్ రెడ్డి స్వాగతంపలికిశు భాకాంక్షలుతెలిపారు ఈసందర్భంగాఆయనమాట్లాడుతూ ఉద్యో గుల సమస్యలపరిష్కారంలో టీఎన్జీవో ఎల్ల ప్పుడుముందువరుసలోఉంటుందని ఉద్యో గులఐక్యతకుప్రతిఒక్కరూకృషిచేయాలని కోరారుజిల్లాకమిటీకిఎల్లారెడ్డియూనిట్ అ నుసంధానంగాపనిచేయాలని సూచించా రుఅనంతరం నూతనఅధ్యక్షుడు మహి పాల్ మాట్లాడుతూ టీఎన్జీవోస్ సలహాలు సూచనలమేరకునడుచుకుంటానని ఉద్యో గులసమస్యలపరిష్కారానికితనవంతు పా త్ర పోషించిసహాయసహకారాలుఅందిస్తా నని తెలిపారుఈకార్యక్రమంలో కేంద్ర సం ఘంకార్యదర్శి యంనాగరాజుజిల్లా అసోసి యేట్ అధ్యక్షుడుచక్రధర్ జిల్లాకోశాధికారి యందేవరాజుజిల్లాఉపాధ్యక్షుడుఎంసి పో చయ్య జెశ్రావణ్ దోమకొండతాలూకాయూ నిట్ అధ్యక్షుడు బిసంతోష్ అర్బన్ అధ్య క్షుడుశ్రీనివాస్ రెడ్డి తదితరులు వివిధ శాఖ ల ఉద్యోగులు పాల్గొన్నారు

## మిత్రుని కుటుంబమునకు ఆర్థిక సహాయం..

**ఖమ్మం/ తల్లాడ నవంబర్ 29 (అక్షరంన్యూస్)**
కల్లూరు :పట్టణ కేంద్రంలో మోదుగు వెంకటేశ్వర్లు (ట్రైసన్ )ఇటీవల కాలంలో గుండెపోటుతో మరణించడంతో విషయం తెలుసుకున్న మిత్రుడు సెంటర్ ఫర్ డెవలప్మెంట్ యాక్షన్ కార్యదర్శి ఎఐసిసి రాష్ట్ర అధ్యక్షులు ఏనోశ్ కుమార్ శుక్రవారం వారి నివాస గృహానికి వెళ్లి కుటుంబాన్ని పరామర్శించి పలు విషయాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులకు ఐదు వేలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎఐసిసి జిల్లా మీడియా సెల్ అధ్యక్షులు దాసరి డేవిడ్ రాజు, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఖమ్మంపాటి మల్లేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి జానపాటి రోజ్ వేణు, ఆర్గనైజింగ్ సెక్రెటరీ తాళ్లూరు సుమన్ లు పాల్గొన్నారు.



# చెరకు సాగు రైతులకు రాయితీలు, ప్రోత్సాహకాలు అందించాలి

**చెరకు టన్ను నాలుగు వేల రూపాయలు ధర ఇవ్వాలి ..**
**తెలంగాణ చెరకు రైతు సంఘం ఆధ్వర్యంలో**
**మధుకన్ షుగర్స్ జనరల్ మేనేజర్ కి వినతి ...**



**ఖమ్మం/వైరా నవంబర్ 29 (అక్షరంన్యూస్)**
నేలకొండపల్లి:- చెరకు సాగు రైతులకు రాయితీలు ప్రోత్సాహకాలు అందించాలి అని, టన్ను కు నాలుగు వేల రూపాయలు ధర ఇవ్వాలి అని శుక్రవారం తెలంగాణ చెరకు రైతు సంఘం ఆధ్వర్యంలో మధుకన్ షుగర్స్ జనరల్ మేనేజర్ కోటయ్య కువినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా తెలంగాణ చెరకు రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొంతు రాంబాబు , రాష్ట్ర కమిటీ సభ్యులు రచ్చా నరసింహారావు మాట్లాడుతూ వాతావరణ మార్పులు వలన చెరకు పంట దిగుబడి తగ్గిపోయింది మరోవైపు రికవరీ కూడా తగ్గడం వల్ల రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు అని అన్నారు, చెరకు ఫ్యాక్టరీకి చేర్చిన 14 రోజుల్లో పేమెంట్ పూర్తిగా రైతు అకౌంట్ కు జమ చేయాలని 30 టన్నులు కటింగ్ పర్మిట్ ఎత్తేయాలని టన్నుకు 4000 రూపాయలు ధర ఇవ్వాలి అని కోరారు.చెరకు సాగు రైతులకు ప్రభుత్వం బోనస్ చెల్లించాలి అని, తమిళనాడు ప్రభుత్వం టన్ను కు మూడు వందల ఏభై రూపాయలు నగదు ప్రోత్సాహకం చెరకు రైతులకు అందించడం జరుగుతుంది అని అన్నారు, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో టన్ను చెరకు నాలుగు వేల రూపాయలు కి కొనుగోలు చేయుస్తామని హామీ ఇచ్చారు అని కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన ఎఫ్ ఆర్ పి టన్ను ధర రూ 3400 కి రాష్ట్ర ప్రభుత్వం రూ600 బోనస్ చెల్లించాలి అని అన్నారు, యాంత్రీకరణ సబ్సిడీ ప్రభుత్వం ప్రకటించాలని డిమాండ్ చేశారు, జనరల్ మేనేజర్ కోటయ్య మాట్లాడుతూ మధుకన్ షుగర్స్ యాజమాన్యం ఇప్పటికే కొన్ని ప్రోత్సాహకాలు ప్రకటించారు అని , యాజమాన్యం తో చర్చ జరిపి రైతు సంఘం తీసుకుని వచ్చిన అంశాలు పరిష్కారం కు సానుకూలం గా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు వాసిరెడ్డి ప్రసాద్,చెరకు రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు తోటకూర రాజు, ఇంటూరి అశోక్ రాసల కనకయ్య, యనమద్ది లెనిన్ తదితరులు పాల్గొన్నారు.

# వైద్య పరికరాల జాతీయ విధానం(ఎన్ ఎండీపీ) అమలుకు కేంద్రం ఏం చర్యలు తీసుకుంది..?

**దిగుమతుల తగ్గింపునకు ఏదైనా కార్యాచరణ రూపొందించబడిందా..?**
**ప్రత్యేక లక్ష్యసాధనకు ఆర్థిక కేటాయింపుల వివరాలేంటి..?**
**లోక్ సభలో ప్రశ్నించిన ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి**



**ఖమ్మం/ తల్లాడ నవంబర్ 29 (అక్షరంన్యూస్)**

ఖమ్మం: నేషనల్ మెడికల్ డివైజెస్ పాలసీ
(%చీవీణూ%-2023) అమలు కోసం దేశంలో ఎలాంటి చర్యలు తీసుకున్నారని ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి శుక్రవారం లోక్ సభలో ప్రశ్నించారు. పార్లమెంట్ శీతాకాల సమావేశాల సందర్భంగా.. సభలో ఆయన మాట్లాడుతూ.. దిగుమతులపై ఆధారపడటాన్ని 70 శాతానికి తగ్గించడానికి ఏదైనా ప్రణాళిక రూపొందించబడిందా..? అని..అడిగారు.దీనికి కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమం, ఎరువులు, రసాయనాల శాఖ సహాయ మంత్రి అనుప్రియాపటేల్ లిఖిత పూర్వక సమాధానమిచ్చారు. వైద్య పరికరాల జాతీయ విధాన అమలుకు చర్యలు తీసుకుంటున్నామని.. మంత్రిత్వ శాఖతోపాటు, ఫార్మాస్యూటికల్స్ విభాగంతో సమన్వయం చేసుకుంటున్నామని తెలిపారు. నిర్దిష్ట వ్యూహాల అమలుకు సమీక్ష సమావేశాలు నిర్వహిస్తున్నామని అన్నారు. దిగుమతులను తగ్గించేందుకు.. దేశీయంగా వైద్య పరికరాల తయారీని కేంద్రం ప్రోత్సహిస్తో%శీ%దని తెలిపారు.

**వైద్య పరికరాల దేశీయ తయారీ ప్రోత్సాహం ఇలా..**

ప్రత్యేక లక్ష్యసాధనకు ఆర్థిక కేటాయింపుల గురించి.. ఎంపీ రఘురా%శీ% రెడ్డి ప్రశ్నించడంతో.. కేంద్రమంత్రి వివరాలు ఇలా తెలిపారు. ప్రొడక్షన్ లింక్డ్ ఇన్సెంటివ్ స్కీమ్ ఫర్ ప్రమోటింగ్ డొమెస్టిక్ మ్యానుఫ్యాక్చరింగ్ ఆఫ్ మెడికల్ డివైసెస్ (%్రూ× వీణ%) పథకం ద్వారా
దేశీయంగా తయారీని ప్రోత్సహించడం, వైద్య పరికరాల రంగంలో భారీ పెట్టుబడులను ఆకర్షించడం ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఈ మేరకు కేంద్ర మంత్రివర్గం 20.03.2020న ప్రతిపాదనను ఆమోదించిందని, 2027-28 ఆర్థిక సంవత్సరం వరకు మొత్తం వ్యయం రూ. 3,420కోట్లుగా నిర్ణయించినట్లు ప్రకటించారు.

**ఆయా కంపెనీలకు ప్రోత్సాహకాలు..**

ఎంపిక చేసిన కంపెనీల నుంచి పెరుగుతున్న వైద్య పరికరాల అమ్మకాలపై 5 శాతం చొప్పున ఆర్థిక ప్రోత్సాహకాన్ని అందిస్తున్నట్లువివరించారు.ఈ పథకానికి 32 మంది దరఖాస్తుదారులు ఎంపికయ్యారని, సంబంధిత అమ్మకాలు సెప్టెంబర్ 2024 వరకు రూ. 8039.63 కోట్లుగా ఉన్నట్లు పేర్కొన్నారు.వైద్య పరికరాల పార్కుల ప్రమోషన్ కోసం పథకంలి వైద్య పరికరాల యూనిట్లకు ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలు దక్కేలా..
2020 మార్చి 20న "మెడికల్ డివైస్ పార్కుల ప్రమోషన్" పథకం ఆమోదించబడిందని కేంద్ర సహాయ మంత్రి అనుప్రియా పటేల్.. ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి కి తన జవాబు ద్వారా వివరించారు. రూ. 400 కోట్లతో 2025 వరకు ప్రణాళిక రూపొందించినట్లు తెలిపారు. ఈ పథకానికి 16 రాష్ట్రాల నుంచి ప్రతిపాదనలు రాగా.... ఇందులో ఉత్తరప్రదేశ్, తమిళనాడు, మధ్యప్రదేశ్ మరియు హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రాల్లోని వైద్య పరికరాల పార్కుల్లో ఉమ్మడి మౌలిక సదుపాయాల కల్పనకు కేంద్ర ప్రభుత్వం తుది ఆమోదం తెలిపిందని అన్నారు. తయారీ వ్యయం తగ్గించడానికి.. అలాగే పర్యావరణహితానికి కేంద్ర%శీ% చర్యలు తీసుకుంటుందని వివరించారు.

# అత్యంత నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లలో తొలి ప్రాధాన్యం

**దివ్యాంగులు, వ్యవసాయ కూలీలు, సాగుభూమి లేని వారు, పారిశుద్ధ్య కార్మికులకు పెద్దపీట..**
**పూర్తిస్థాయి సిబ్బందితో గృహ నిర్మాణ శాఖ బలోపేతం**
**లబ్ధిదారు ఆసక్తి చూపితే అదనపు గదుల నిర్మాణానికి అనుమతి..**
**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**



**ఖమ్మం/ తల్లాడ నవంబర్ 29 (అక్షరంన్యూస్)**

హైదరాబాద్: ఇందిరమ్మ ఇళ్ల మంజూరులో అత్యంత నిరుపేదలకు తొలి ప్రాధాన్యం ఇవ్వాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. దివ్యాంగులు, వ్యవసాయ కూలీలు, సాగుభూమిలేని వారు, పారిశుద్ధ్య కార్మికులు.. ఇలా ప్రాధాన్యక్రమం ఎంచుకోవాలని సీఎం తెలిపారు. ఇందిరమ్మ ఇళ్లపై తన నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శుక్రవారం సాయంత్రం సమీక్ష నిర్వహించారు. తొలి దశలో సొంత స్థలాలున్న వారికే ప్రాధాన్యమిస్తున్నందున తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, ఈ విషయంలో గ్రామ కార్యదర్శితో పాటు మండల స్థాయి అధికారులను బాధ్యులను చేయడంతో పాటు అవసరమైన సాంకేతికతను వినియోగించుకోవాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. ఇందిరమ్మ ఇళ్ల మొబైల్ యాప్ లో ఎటువంటి లోటుపాట్లు లేకుండా చూడాలని.. ఏ దశలోనూ లబ్ధిదారుకు ఇబ్బంది కలగవద్దని.. అదే సమయంలో శాఖపరంగా ఎటువంటి పొరపాట్లకు తావివ్వకుండా చూడాలని సీఎం ఆదేశించారు. ఆదివాసీ ప్రాంతాలు, ఐటీడీఏల పరిధిలో ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి ప్రత్యేక కోటా ఇచ్చేందుకు చర్యలు తీసుకోవాలని సీఎం సూచించారు. ఇందిరమ్మ ఇళ్లకు అదనంగా గదులు నిర్మించుకునేందుకు లబ్ధిదారులు ఆసక్తి చూపితే అందుకు అవకాశం కల్పించాలని ముఖ్యమంత్రి అధికారులకు స్పష్టం చేశారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం సమర్థమంతంగా కొనసాగించేందుకు వీలుగా గృహ నిర్మాణ శాఖ బలోపేతం కావాలని, ఇందుకు అవసరమైన అధికారులు, సిబ్బందిని నియమించుకోవాలని శాఖ ఉన్నతాధికారులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. సమీక్షలో రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ముఖ్యమంత్రి ప్రిన్సిపల్ సెక్రటరీ చంద్రశేఖర్ రెడ్డి, గృహ నిర్మాణ శాఖ కార్యదర్శి డాక్టర్ జ్యోతి బుద్ధప్రకాష్, ప్రత్యేక కార్యదర్శి వి.పి.గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.

## గణితం ఏన్కూర్ జడ్పీహెచ్ఎస్ మండల తెలుగు మీడియం టాలెంట్ టెస్ట్ లో ప్రథమం.

**ఖమ్మం/ తల్లాడ నవంబర్ 29 (అక్షరంన్యూస్)**
గణితం మండల తెలుగు మీడియం టాలెంట్ టెస్ట్ లో ప్రథమం జడ్పీహెచ్ఎస్ ఏనుకూరుమండల స్థాయిలో పదో తరగతి విద్యార్థులకు జరిగిన మాథ్స్ టాలెంట్ టెస్ట్ లో జిల్లా పరిషత్
ఉన్నత పాఠశాల కు చెందిన ఆర్ పృథ్వి ప్రథమ స్థానం, బి సతీష్ రెడ్డి ద్వితీయ స్థానం ( తెలుగు మీడియం) ఇంగ్లీష్ మీడియం లో జడ్.పి.హెచ్.ఎస్ తిమ్మారావుపేట చెందిన ఆర్ వెంకటేష్ ప్రథమ స్థానం, జి గౌతమ్ ద్వితీయ స్థానం పొందారని ఏన్కూర్ కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు కే సైదయ్య తెలిపారు. అలానే రెసిడెన్షియల్ స్కూల్ విద్యార్థులు, జన్నారం, కేజీబీవీ విద్యార్థులకు కూడా కన్సిలేషన్ బహుమతులు వచ్చాయి. ఈ కార్యక్రమంలో జడ్పీహెచ్ఎస్ బురద రాఘవపురం ,జిల్లా పరిషత్ గర్ల్స్ హై స్కూల్ తో పాటు మండలంలో అన్ని ఉన్నత పాఠశాల పాల్గొన్నాయి. వీరందరికీ గెలుపొందిన సర్టిఫికెట్లు మండల అభివృద్ధి అధికారి రమేష్ అందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు చక్రపాణి ,శ్రీధర్, వర్జీనియా, పుల్లయ్య ,శోభన్, భీమ్ సింగ్ ,నరసింహారావు, కృష్ణవేణి ,కస్తూరి మొదలగు వారు పాల్గొన్నారు.




## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం



**కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/నవంబర్ 29/అక్షరంన్యూస్:**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏడాదిపాలనపూర్తిచేసుకున్న సందర్భంగా శు క్రవారంఎల్లారెడ్డిపట్టణకేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రైతు పండుగ వేడుకలు ఘనంగా నిర్వహించి ముఖ్యమంత్రి రేవం త్ రెడ్డి చిత్రపటానికి పాలభిషేకంచేశారు అ నంతరం మిఠాయిలనుపంచిసంబరాలు చే సుకున్నారుఈసందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడుకురుమ సాయిబాబా మాట్లాడుతూగత అసెంబ్లీఎన్నికల సమ యంలో కాంగ్రెస్ పార్టీ రైతులకు ఇచ్చిన హా మీలో భాగంగా సన్న వడ్లకు500 బోనస్ అందించడం జరుగుతుందనీ రైతుల నుం డి ధాన్యంకొనుగోలు చేసిన24 గంటల లో పు రైతుల ఖాతాలో డబ్బులు జమ చేస్తుం దని అన్నారు ఎమ్మెల్యే మదన్ మోహన్ రై తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుం డా ఎప్పటికప్పుడు సంబంధిత అధికారుల ను ఆదేశిస్తున్నారని తెలిపారు కాంగ్రెస్ ప్ర భుత్వంఅంటేనే రైతుప్రభుత్వం అని రేవం త్ రెడ్డి మరోసారి నిరూపించుకున్నారని తె లిపారు ఈకార్యక్రమంలో మునిసిపల్ చై ర్మన్ పద్మ శ్రీకాంత్ పట్టణ అధ్యక్షుడు వినో ద్ గౌడ్ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ రజిత వెంకట్ రాంరెడ్డి మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ మాజీ జెడ్ పి టిసిలు షేక్ గయాజుద్దీన్ చినబాలి సామెల్ ఉషా గౌడ్ తిమ్మారెడ్డి మాజీ సర్పంచ్ శ్రీని వాస్ రెడ్డి మాజీ ఎంపీటీసీ షేక్ షేకావత్ అ లీ మాజీ కోఆప్షన్ మెంబర్ రఫీక్ నియోజ కవర్గ యూత్ అధ్యక్షుడు అజహర్ ఖాద్రి పట్టణఉపాధ్యక్షుడు ఇంతియాజ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గాదెతిరుపతి విద్యాసా గర్ సజ్జాదుల్లా సయ్యద్ గఫార్ తదితరు లు పాల్గొన్నారు

# ప్రత్యేక ప్రాధాన్యతతో సీనియర్ సిటిజన్స్‌కు వైద్య సేవలు అందించాలి

**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**
**ప్రతి శుక్రవారం ఉదయం 10 గంటల నుంచి 12 గంటల వరకు సీనియర్ సిటిజన్స్ కొరకు ప్రత్యేక క్లీనిక్..**
**సీనియర్ సిటిజన్స్ వైద్య సేవల కోసం ప్రత్యేకంగా హెల్పర్ల ఏర్పాటు..**
**సీనియర్ సిటిజన్స్ వైద్య సేవలు విభాగాన్ని వినియోగించుకోవాలి .**
**జిల్లా ఆసుపత్రిలో సీనియర్ సిటిజన్ వైద్య సేవలను ప్రారంభించిన జిల్లా కలెక్టర్**



**ఖమ్మం /తల్లాడ నవంబర్ 29 (అక్షరంన్యూస్)**

సీనియర్ సిటిజన్స్ కు జిల్లా ఆసుపత్రిలో ప్రత్యేక ప్రాధాన్యతతో ఒకేచోట వివిధ వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. శుక్రవారం ఖమ్మం జిల్లా ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన సీనియర్ సిటిజన్ ల కొరకు ప్రత్యేక వైద్య సేవల విభాగాన్ని జిల్లా కలెక్టర్ ప్రారంభించి, ఆసుపత్రిలో వివిధ విభాగాల ద్వారా రోగులకు అందుతున్న సేవలను పరిశీలించారు.సీనియర్ సిటిజన్ వైద్య సేవల విభాగంలో అందించే సేవలు, అక్కడ ఉన్న వసతులు మొదలగు అంశాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రికి వచ్చినప్పటి నుంచి వైద్యం చేయించుకొని వెళ్ళే వరకు పాటించాల్సిన పద్ధతుల గురించి కలెక్టర్ చర్చించి పలు సూచనలు చేశారు. ఆసుపత్రికి వైద్యం కోసం వచ్చిన వివిధ రోగులతో కలెక్టర్ మాట్లాడుతూ, వైద్య సేవలు ఎలా అందుతున్నాయి, ఇంకా ఏం వసతులు కావాలి వంటి అంశాలను ఆరా తీశారు. ఆసుపత్రిలో ప్రదర్శించిన బోర్డు లోని మెడిసిన్ వివరాలను మెడిసిన్ డిస్పెన్సరీలోకి వెళ్లి బోర్డుపై ఉన్న మందులు ఉన్నాయో లేదో స్టాక్ పరిశీలించారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ మాట్లాడుతూ,లి ఆసుపత్రికి వచ్చే వయో వృద్ధులకు సీనియర్ సిటిజన్ వైద్య సేవల



విభాగం ద్వారా సంపూర్ణ సేవలు అందించాలని, ఇక్కడ వృద్ధుల కోసం హెల్పర్ లను ఏర్పాటు చేయాలని అన్నారు.

ప్రతి శుక్రవారం ఉదయం 10.00 గంటల నుంచి మధ్యాహ్నం 12.00 గంటల వరకు ప్రభుత్వ ఆసుపత్రిలోని సీనియర్ సిటిజన్స్ వైద్య సేవల విభాగంలో ప్రత్యేకంగా ఓపి నిర్వహించడం జరుగుతుందని, దీనిని అవసరమైన వృద్ధులు వినియోగించు కోవాలని కలెక్టర్ తెలిపారు. సీనియర్ సిటిజన్ వైద్య సేవల కోసం వస్తే మన కుటుంబ సభ్యులు వచ్చినట్లు భావించి చికిత్స అందించాలని, సీనియర్ సిటిజన్స్ విభాగంలో స్టూలు కాకుండా కుర్చీలు ఏర్పాటు చేయాలని అన్నారు. పరీక్ష గది వద్దనే టెస్టులు చేసే విధంగా ఏర్పాట్లు చేయాలని, వృద్ధులను ఆసుపత్రిలో అటు, ఇటు తిప్పకుండా ఒకే దగ్గర సేవలు అందే విధంగా చూడాలని అన్నారు. ప్రతి ఓపి రూమ్ వద్ద వైద్యులు ఏ సమయంలో అందుబాటులో ఉంటారో తెలుపుతూ స్పష్టంగా బోర్డులు ఏర్పాటు చేయాలని అన్నారు. ఆసుపత్రిలో అవసరమైన సిబ్బంది ఔట్ సోర్సింగ్ ద్వారా రిక్రూట్మెంట్ చేయాల్సి ఉన్న జాబితా వివరాలతో కూడిన ప్రతిపాదనలు అందించాలని అన్నారు. ఫార్మసీ ఇంటర్న్ షిప్ క్రింద విధులు నిర్వహించే విద్యార్థులకు కూడా బయోమెట్రిక్ అటెండెన్స్ పెట్టాలని, ఇంటర్న్ షిప్ సమయంలో విధులకు హాజరు కాకపోతే భవిష్యత్తులో విధులు ఎలా నిర్వహిస్తారని, రాని ఫార్మసీ స్టూడెంట్ ల పై వారి కళాశాల ప్రిన్సిపల్ కు సమాచారం అందించాలని కలెక్టర్ సూచించారు. ఆసుపత్రికి నలుగురు డేటా ఎంట్రీ ఆపరేటర్లను కేటాయిస్తామని, అత్యధికంగా అవసరమున్న చోట వీరి సేవలను వినియోగించుకోవాలని కలెక్టర్ తెలిపారు.ఆసుపత్రిలో ఎక్కడపడితే అక్కడ ఉన్న గోడ ప్రతులను తొలగించి, ఎంట్రన్స్ లోపల ఒకే దగ్గర కనపడే విధంగా అంటించాలని అన్నారు. ఆసుపత్రిలో లైటింగ్ మెరుగుపర్చేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎస్. రాజేశ్వర రావు, ప్రభుత్వ ఆసుపత్రి సూపెరింటెండెంట్ డా. కిరణ్ కుమార్, నర్సింగ్ సూపరింటెండెంట్ ఇందిర, ఫార్మసిస్ట్ గ్రేడ్ -2 డిస్పెన్సరీ సోమ్లా నాయక్, సూపర్వైజర్ పద్మావతి, డా. సతీష్, డ్యూటీ డాక్టర్ లు, వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల బందును జయప్రదం చేయండి

**రోజు,రోజుకు విద్యావ్యవస్థను బ్రష్టు పట్టిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం**
**ఈ నెల 30న ఫుడ్ ఫాయిజన్ ఘటనలు పై ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని నిరసనగా**
**ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల బంద్**




**భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ నవంబర్ 29 /అక్షరం న్యూస్ :**

భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ )పట్టణ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ పాఠశాల నందు రాష్ట్రవ్యాప్త బందును జయప్రదం చేయాలని కార్యక్రమం నిర్వహించడం జరిగింది. రాష్ట్రంలో వరుసగా ఫుడ్ ఫాయిజన్ ఘటనలు జరుగుతున్న రాష్ట్ర ప్రభుత్వం స్పందించడం లేదు. ప్రభుత్వం సరైన చర్యలు తీసుకోవడం లేదు. విద్యార్థులు చనిపోతున్న అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదనీ పట్టణ నాయకులు కొప్పుల,రవీందర్ అన్నారు.

అనంతరం ఆయన మాట్లాడుతూ...పాఠశాల సంక్షేమ వసతిగృహాలు, గురుకులాలు సమస్యలతో సతమతం అవుతున్నాయి. రక్షణ కరువై, పర్యవేక్షణ లేకుండా పోతున్నాయి. నాసిరకం భోజనం వల్ల ఫుడ్ పాయిజన్ తో విద్యార్థులు రోజురోజుకీ పిట్టల్ల రాలిపోతుంటే ప్రభుత్వం కళ్ళు ఉండి కూడా చూడలేని గుడ్డివాడిలా వ్యవహరిస్తుందని,రాష్ట్రంలో ముఖ్యమైన విద్యారంగానికి విద్యాశాఖమంత్రి లేకుండానే ఒక్క సంవత్సరం గడిచిపోతుంది. ఈ సమస్యలు పై కనీసం సమీక్ష చేసే పరిస్థితి రాష్ట్రంలో లేకుండా పోయింది. అందుకే ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని నిరసనగా రాష్ట్ర వ్యాప్తంగా ఈనెల 30న ప్రభుత్వ పాఠశాలల బంద్ ఎస్ఎఫ్ఐ నిర్వహిస్తుంది. తక్షణమే ముఖ్యమంత్రి విద్యాశాఖ, వసతిగృహాలు, గురుకులాలు, కెజిబివిలపై రివ్యూ చేసి , సమస్యలు పరిష్కారం చేయాలని ఎస్ఎఫ్ఐ కోరుతుంది. పెరిగిన ధరలకు అనుకూలంగా నాణ్యమైన పౌష్టికాహారం అందించాలని డిమాండ్ చేశారు,విద్యాశాఖ మంత్రి ని తక్షణమే నియమించాలని డిమాండ్ చేస్తోంది. లేకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఈ సమస్యపై సమరశీల పోరాటలు చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. 30న రాష్ట్ర వ్యాప్తంగా బంద్ జయప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ పిలుపునిస్తుందని భద్రాచలం లో ఉన్నటువంటి ప్రభుత్వ పాఠశాలలన్నీ స్వచ్ఛందంగా బందును జయప్రదం చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొన్నారు.

## 30న జరగబోయే ప్రభుత్వ పాఠశాలల బంద్ ను జయప్రదం చేయండి..

**ఎస్ఎఫ్ఐ పాల్వంచ మండల నాయకులు అఖిల్,నాగబాబు..**



**భద్రాద్రి కొత్తగూడెం నవంబర్ 29 (అక్షరంన్యూస్)**

పాల్వంచ: భారత విద్యార్థి ఎస్ఎఫ్ఐ ప్రభుత్వ జూనియర్ కాలేజ్ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో మండల నాయకులు అఖిల్,నాగబాబు విద్యార్థులతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో పెరిగిన ధరలకు అనుకూలంగా ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు మధ్యాహ్న భోజనానికి సంబంధించిన మీడ్డే మిల్స్ చార్జీలను పెంచాలన్నారు రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు సరైన మౌలిక సదుపాయాలు లేక తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని విద్యార్థుల గదులలో ఫ్యాన్సు,ట్యూబ్ లైట్ కూడా సరిగా లేవన్నారు అంతేకాకుండా మధ్యాహ్నం పూట భోజనం చేశాక తాగుదామంటే కనీసం త్రాగునీరు కూడా లేని పరిస్థితి మన తెలంగాణ రాష్ట్రంలో ఉంది అన్నారు అంతేకాకుండా వాష్రూమ్స్ మరుగుదొడ్లు కూడా సరిగా లేవు అన్నారు.

రాష్ట్రంలో కొన్ని ప్రభుత్వ పాఠశాలల భవనాలు చా శిథిల వ్యవస్థకు చేరాయి అన్నారు విద్యార్థులు భయభ్రాంతులతో ఎప్పుడు కులుతాయో అని భయపడుతూ చదువుకుంటున్నారన్నారు .

రాష్ట్రంలో విద్యారంగా సమస్యలను తెలంగాణ

రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు పట్టించుకోవడం లేదన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి తెలంగాణ రాష్ట్రంలో సంవత్సరం దగ్గరికి వస్తున్న కూడా తెలంగాణ రాష్ట్రానికి విద్యశాఖ మంత్రి లేకపోవడం సిగ్గుచేటు అన్నారు. ఇప్పటికైనా అధికారులు ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో ఉన్నటువంటి విద్యారంగ సమస్యల పైన స్పందించి విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలన్నారు ఈ సందర్భంగా ఈ నెల 30న బంద్ ప్రకటించినట్లు తెలిపారు. సమస్యలు పరిష్కరించకపోతే రాష్ట్ర వ్యాప్తంగా తీవ్రమైన ఆందోళనలు ఉంటాయని ఈ సందర్భంగా వారు ప్రభుత్వాన్ని అధికారులను హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ ఐ స్థానిక కమిటీ సభ్యులు దేవా, గణేష్, శివాకాస్, మనోజ్, సాగర్, సంతోష్, చరణ, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ పట్టివేత

**అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తే కఠిన చర్యలు**
**ముల్కనూర్ ఎస్సై సాయిబాబు**

**హనుమకొండ/భీమదేవరపల్లి/నవంబర్ 29(అక్షరం న్యూస్):**

హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్ ను శుక్రవారం పోలీసులు పట్టుకొని కేసు నమోదు చేశారు. ముల్కనూర్ గ్రామానికి చెందిన వల్లెపు కిషన్ ఎలాంటి అనుమతులు లేకుండా ట్రాక్టర్ ద్వారా ఇసుకను తరలిస్తూ పట్టుబడినట్లు ముల్కనూర్ ఎస్సై సాయిబాబు తెలిపారు. ఇసుకతో పాటు ట్రాక్టర్ ను పోలీస్ స్టేషన్ కు తరలించి కేసు నమోదు చేశామని ఎస్సై తెలిపారు. అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్సై సాయిబాబు హెచ్చరించారు.



## పలు ప్రైవేట్ కార్యక్రమాలకు హాజరైన దయాకర్ రెడ్డి..





**ఖమ్మం/ తల్లాడ నవంబర్ 29 (అక్షరంన్యూస్)**

ఖమ్మం : తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి శుక్రవారం పలు ప్రైవేట్ కార్యక్రమాలకు హాజరయ్యారు. రామన్నపేటలోని మామిడితోటలో జరిగిన విశ్వబ్రాహ్మణ కులస్తుల వనసమారధానలో పాల్గొన్నారు. ఖమ్మం నగరం ఖనాపురంలో నూతనంగా ఏర్పాటు చేసిన సెలూన్ ను ప్రారంభించారు. అదేవిధంగా అనారోగ్యంతో బాధపడుతూ ఖమ్మంలోని కిమ్స్ ఆసుపత్రిలో లో చికిత్స పొందుతున్న కూసుమంచి మండలం పెరిక సింగారం గ్రామానికి చెందిన బొక్క ఇంద్రసేనా రెడ్డి ని పరామర్శించారు.

## మద్యం సేవించి వాహనాలు నడపరాదు

**వైరా ఎస్సై వంశీకృష్ణ భాగ్యరాజ్**

**ఖమ్మం /వైరా నవంబర్ 29 (అక్షరంన్యూస్)**



వైరా రింగు రోడ్డు సెంటర్ నందు డ్రంకన్ డ్రైవ్ టెస్ట్ లు వైరా ఎస్ఐ వంశీకృష్ణ భాగ్యరాజు నిర్వహించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడపడం వలన రోడ్డు ప్రమాదాలు చోటు చేసుకుంటాయని. ఈ ఘటనలో ఎవరైనా మృతి చెందినట్లయితే మీకోసం ఎదురు చూసే కుటుంబాలు రోడ్డున పడటం జరుగుతుందనివైరా ఎస్సై పేర్కొన్నారు. అంతేకాకుండా మద్యం సేవించి డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుపడితే కేసు నమోదు చేసి జైలుకు పంపిస్తామని వెల్లడించారు.అంతేకాకుండా నెంబర్ ప్లేట్లు లేకుండా వాహనాలు నడిపిన వారి పైన కూడా కేసు నమోదు చేపడుతుందని ఎస్ఐ పేర్కొన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకొని వాహనదారులు అందరు కూడా మద్యం సేవించి వాహనాలు నడపరాదని. వాహనాలు నడిపి ప్రమాదాలకు గురికావద్దని వారు వెల్లడించారు.

## రెండు రోజుల పాటు ప్రజా విజయోత్సవ సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ .....

**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**
**డిసెంబర్ 1న ఆదివారం ఖమ్మం రూరల్ టి.సి.వి. రెడ్డి ఫంక్షన్ హాల్ లో**
**డిసెంబర్ 2న సోమవారం మధిరలోని రెడ్డి ఫంక్షన్ హాలులో**
**కళాకారుడు అంతడుపుల నాగరాజు సారథ్యంలో సాయంత్రం 6.00 గంటల నుండి సాంస్కృతిక ప్రత్యేక కార్యక్రమాలు**
**ప్రజాప్రతినిధులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలి...**

**ఖమ్మం/ తల్లాడ నవంబర్ 29 (అక్షరంన్యూస్)**



డిసెంబర్ 1, 2న రెండు రోజుల పాటు ప్రజా పాలనప్రజా విజయోత్సవాల కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.

ప్రజా ప్రభుత్వం ఏర్పడి సంవత్సర కాలం పూర్తవుతున్న నేపథ్యంలో ప్రజా పాలన ప్రజా విజయోత్సవ కార్యక్రమాలను రాష్ట్ర ప్రభుత్వం ఘనంగా నిర్వహిస్తుందని, ఇందులో భాగంగా డిసెంబర్ 1న పాలేరు నియోజకవర్గంలోని ఖమ్మం రూరల్ మండలం నాయుడుపేట చౌరస్తా వద్ద గల టి.సి.వి. రెడ్డి ఫంక్షన్ హాల్ లో, డిసెంబర్ 2న మధిరలోని రెడ్డి ఫంక్షన్ హాలులో అంతడుపుల నాగరాజు సారథ్యంలో సాయంత్రం 6.00 గంటల నుండి వివిధ కళా రూపాలలో ప్రభుత్వ కార్యక్రమాలు, గత సంవత్సర కాలంలో సాధించిన విజయాలను తెలుపుతూ కళా ప్రదర్శనలు చేయడం జరుగుతుందని అన్నారు.ప్రజాపాలన ప్రజా విజయోత్సవాల కార్యక్రమాలకు ప్రజా ప్రతినిధులు, ప్రజలు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలి.

**సిఐటియు ఆధ్వర్యంలో ఎంఈఓ కార్యాలయం ముందు ధర్నా.**




భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ నవంబర్ 29/ అక్షరం న్యూస్ : అప్పులు చేసి విద్యార్థులకు అన్నం వండి పెడుతూ ఆర్థిక ఇబ్బందులు పడుతున్న మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సిఐటియు భద్రాచలం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక ఎంఈఓ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి ఎంఈఓ తోటమల్ల రమా కి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు నకరికంటి నాగరాజు మాట్లాడుతూ నెలల తరబడి మధ్యాహ్న భోజన కార్మికుల బిల్లులు విడుదల చేయకపోతే విద్యార్థులకు భోజనాలు ఎలా ఉండి పెడతారని ప్రశ్నించారు. ప్రభుత్వ పెద్దలు మెనూని సక్రమంగా నిర్వహించాలని ఆదేశాలు జారీ చేస్తారే తప్ప కార్మికుల సమస్యలు పట్టవా అని అన్నారు. మధ్యాహ్న భోజన కార్మికులకు పని భద్రతతో పాటు ఈఎస్ఐ పిఎఫ్ సౌకర్యం కల్పిస్తూ నెలకి 26వేల చెల్లించాలని డిమాండ్ చేశారు. వెంటనే పెండింగ్లో ఉన్న బిల్లులను చెల్లించాలని లేనిపక్షంలో సిఐటియు ఆధ్వర్యంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్మికులను ఉద్దేశించి ఎంఈఓ రామ మాట్లాడుతూ మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను అధికారులు దృష్టికి తీసుకెళ్లి వీలైనంత త్వరగా పరిష్కారిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు అజయ్ కుమార్ మధ్యాహ్న భోజన కార్మిక నాయకులు పిలక శివకుమారి బేబీ పాప కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు

## సాయి మందిరానికి వెండి అర కేజీ బహుకరణ



**భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ నవంబర్ 29/ అక్షరం న్యూస్ :**

జూనియర్ కళాశాల సెంటర్లో ఉన్న శ్రీ సాయి బాబా వారి మందిరానికి 1/2 కేజీ వెండిని బహుకరించారు. ఎటపాక సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ కే పార్థసారథి సత్యవతి దంపతులు శ్రీ సాయిబాబా వారికి అరకేజీ వెండిని ఆలయ ఉపాధ్యక్షులు కొమ్మనాపల్లి ఆదినారాయణ కోశాధికారి కుంచాల రమేష్ లకు అందజేశారని అధ్యక్షులు తుమ్మలపల్లి సత్యనారాయణమూర్తి తెలిపారు. అనంతరం దాతలను శాలువాతో సత్కరించి బాబా వారి మెమెంటోను అందజేశారు.

ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## వృద్ధాశ్రమంలో సానికొమ్ము బర్త్ డే వేడుకలు



**భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ నవంబర్ 29 /అక్షరం న్యూస్ :**

ప్రముఖ పారిశ్రామిక సంస్థ ఐటీసీ పీఎస్పీడీలో బి.ఆర్.టి.యు యూనియన్ అధ్యక్షులు సానికొమ్ము శంకర్ రెడ్డి తన పుట్టినరోజును పురస్కరించుకొని శుక్రవారం భద్రాచలం సరోజా వృద్ధాశ్రమంలో అన్నదానం చేశారు. వృద్ధులతో కలిసి కేక్ కట్ చేసి పుట్టినరోజు వేడుకను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా శంకర్ రెడ్డి మాట్లాడుతూ...తన పుట్టినరోజు వృద్ధాశ్రమంలో జరుపుకోవడం సంతోషంగా ఉందని, భవిష్యత్తులో ఈ వృద్ధాశ్రమంకు తన వంతు సహకారం అందచేస్తానని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో షేక్ అజీమ్ వెంకటేశ్వర్లు గోపి బాలిరెడ్డి గోపాల్ సతీష్ పోటు నరసింహారావు రాజశేఖర్ రెడ్డి కొండారెడ్డి వేణు దుర్గేష్ రఫీ తదితరులు పాల్గొన్నారు

## నేడు విద్యుత్ కు అంతరాయం ..

**ఖమ్మం/ వైరా నవంబర్ 29 (అక్షరంన్యూస్)**

వైరా సబ్ స్టేషన్, వైరా టౌన్ -1ఫీడర్ లో మరమ్మతుల కారణంగా మధిర రోడ్ పరిసర ప్రాంతంలో ఉదయం 9.00 నుండి 11.00 వరుకు విద్యుత్తు సరఫరా లో అంతరాయం కలుగుతుందని వైరా అసిస్టెంట్ ఇంజనీర్ పి. సుందర్ కుమార్ తెలిపారు.కావున గృహ, వాణిజ్య, రైతులు ఇతర విద్యుత్ వినియోగదారులు, అందరు కూడా విద్యుత్ శాఖ వారికి సహకరించాలని ఏఈ పి సుందర్ కుమార్ కోరారు.

## 14 రైతు వేదికలలో రైతు పండుగ కార్యక్రమం ప్రత్యక్ష ప్రసారం

### ... జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**పెద్దపల్లి, ప్రతినిధి నవంబర్- 29 అక్షరం న్యూస్**

రాష్ట్ర ప్రభుత్వం మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్న రైతు పండుగ మహాసభ కార్యక్రమాన్ని పెద్దపెల్లి జిల్లాలో ఉన్న 14 రైతు వేదిక లలో ప్రత్యక్ష ప్రసారం నిర్వహిస్తున్నామని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. నవంబర్ 30వ తేదీన శనివారం రైతుల పండుగ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహబూబ్నగర్ జిల్లా నుంచి రైతులను ఉద్దేశించి ప్రసంగిస్తారని, ఈ కార్యక్రమం జిల్లాలో ఉన్న 14 రైతు వేదిక లలో ప్రత్యక్ష ప్రసారం జరుగుతుందని తెలిపారు. పెద్దపెల్లి జిల్లాలో గుండారం, ముత్తారం, గుంజ పడుగు, రత్నాపూర్, ఎలిగేడు, తెలుకుంట, రాఘవ పూర్, కాటపల్లి, శ్రీరాంపూర్, ఓదెల, బ్రాహ్మణపల్లి, ఎలకలపల్లి, మేడిపల్లి, బోట్ల వనపర్తి రైతు వేదికలలో ప్రత్యక్ష ప్రసార కార్యక్రమం ఉంటుందని అన్నారు. జిల్లాలోని రైతు సోదరులు అందరూ తమ గ్రామాలకు సమీపంలో ఉన్న రైతు వేదికల కు తరలివచ్చి ముఖ్యమంత్రి ప్రసంగాన్ని వీక్షించాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## విద్యార్థులకు పౌష్టిక ఆహారాన్ని పెట్టాలి

**పరిసరా పరిశుభ్రంగా ఎలా చూడాలి.**

**విద్యార్థుల పట్ల పర్యవేక్షణ కలిగి ఉండాలి... శాసనసభ్యులు వైద్యులు భూక్య మురళి నాయక్**





**మహబూబాబాద్ బ్యూరో అక్షరం న్యూస్ నవంబర్ 29.**

విద్యార్థులకు పౌష్టికాహారాన్ని పెట్టారని, పరిసరాలను పరిశుభ్రంగా ఉండేలా చూడాలని శాసనసభ్యులు వైద్యులు భూక్య మురళి నాయక్ ఆదేశిం చారు. శుక్రవారం నియోజ కవర్గంలోని కే సముద్రం మండల ంలోని కల్వల మోడల్ స్కూల్, జూనియర్ కళాశాలలో శాసనసభ్యులు వైద్యులు భూక్య మురళి నాయక్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలోని విద్యాం ర్థులతో శాసనసభ్యులు మాట్లాడి వారికి అందుతున్న సౌకర్యాలు గురించి అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు అందించే భోజనం మెనూ ప్రకారం అందిస్తున్నారా లేదా అని ఆరా తీశారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం పెట్టాలని ప్రధానోపా ధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవ రెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అల్లం నాగేశ్వర్ రావు,పిసిసి సభ్యులు దశ్రు నాయక్,డిసిసి ఉపాధ్యక్షుడు మహేందర్ రెడ్డి,మాజీ పిఎసిఎస్ చైర్మన్ బండారు వెంకన్న,బండారు దయాకర్,గ్రామ కమిటీ అధ్యక్షుడు గండి శ్రీనివాస్,వేముల శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ గంట అశోక్ రెడ్డి,చింతకుంట్ల యాదగిరి, తదితరులు పాల్గొన్నారు..

## గాయత్రి కళాశాలలో విద్యార్థులకు ఇంటర్న్ షిప్ సర్టిఫికెట్స్



**పెద్దపల్లి టౌన్ నవంబర్ 29 అక్షరం న్యూస్**

పెద్దపల్లి జిల్లాలోని గాయత్రి డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో బీకాం ఫైనల్ ఇయర్ చదువుతున్న జి.అంజలి ఏ.పూజిత ఏ,రోహిత్ ఇండియ పోస్ట్ పేమెంట్ బ్యాంక్ పెద్దపల్లి ఆధ్వర్యంలో 45 రోజుల పాటు శిక్షణ పూర్తి చేసుకోవడం జరిగింది దీనిలో భాగంగా ఇండియ పోస్ట్ పేమెంట్స్ బ్యాంకు పెద్దపల్లి సీనియర్ మేనేజర్ కే.శ్రీనివాస్ అదేవిధంగా కళాశాల కరెస్పాండెంట్ అల్లెంకి శ్రీనివాస్ పాల్గొని శిక్షణ పూర్తి చేసుకున్న విద్యార్థులను అభినందిస్తూ వారికి సర్టిఫికెట్స్ అందజేయడం జరిగింది ఇండియన్ పోస్ట్ పేమెంట్స్ బ్యాంకు పెద్దపల్లి సీనియర్ మేనేజర్ కే. శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులు వృత్తి నైపుణ్యాలు పెంచుకో అని రంగాలలో రాణించాలని అదేవిధంగా సైబర్ క్రైమ్స్ పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు అల్లెంకి శ్రీనివాస్ మాట్లాడుతూ ఈరోజుల్లో మొబైల్ ఫోన్లో జరిగే అన్ని మోసాల గురించి అదేవిధంగా అనేక యాప్లలో బెట్టింగ్ వల్ల జరిగే నష్టాల గురించి తెలియజేయడం జరిగింది ఇలాంటి సైబర్క్రైమ్స్ గురించి అందరికీ తెలియజేసి అప్రమత్తంగా ఉండాలని సూచించారు ఈ కార్యక్రమంలో లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ పెద్దపల్లి సిహెచ్ వెంకటేష్ శ్రీధర్ సంతోష్ కళాశాల ప్రిన్సిపాల్ జే.రవీందర్ మరియు లెక్చరర్స్ పాల్గొన్నారు

## ఘనంగా నారాయణ ప్రీమియర్ లీగ్ క్రీడోత్సవాలు

**- ప్రతిభ కనబర్చిన జనగామ విద్యార్థులు**




**జనగామ జిల్లా /రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ )నవంబర్ 29:**

గ్రేటర్ వరంగల్ 47వ డివిజన్ పరిధిలోని నారాయణ ఇ టెక్నో స్కూల్లో నారాయణ ప్రీమియర్ లీగ్ క్రీడోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి , ఎంఈఓ మనోజ్ కుమార్, డిప్యూటీ ఫైర్ ఆఫీసర్ శంకర్ లింగం, జోనల్ డీజీఎం రిజ్వానా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని, క్రీడలతో శారీరక, మానసిక ఉల్లాసం కలుగుతుందన్నారు. డీజీఎం రిజ్వానా మాట్లాడుతూ క్రీడలతో నాయకత్వ లక్షణాలు అలవడుతాయని అన్నారు. అనంతరం క్రీడా పోటీల్లో గొలుపొందిన విజేతలకు బహుమతులను అందజేశారు. వరంగల్ జోనల్ స్థాయిలో నిర్వహించిన కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, త్రో బాల్, చెస్ పోటీల్లో జనగామ బ్రాంచ్ ప్రథమ స్థానంలో నిలిచి ట్రోఫీలను కైవసం చేసుకుంది. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ప్రిన్సిపాల్ శ్రీనివాస చారి, కోఆర్డినేటర్లు సాయి కృష్ణ, శ్యామల, శిరీష, ప్రిన్సిపాల్స్ ఫర్హానా, అనిత, అలేఖ్య, ఆర్ ఎస్ టి లక్పతి, ఆర్ ఎన్ డి కమలాకర్, పీఈటీలు ఘన శ్యామ్, మహేష్, సుమన్ గౌడ్ పాల్గొన్నారు

# అజ్ఞాత దళ కమాండర్ పూనెం రమేష్ అన్నను బేసరత్తుగా విడుదల చేయాలి

**చిలుక శంకర్. సీపీఐ (ఎం ఎల్) న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు**




**జ్యోతి నగర్ ఎన్టిపిసి నవంబర్ 29 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

సిపిఐ(ఎం-ఎల్) న్యూడెమోక్రసీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి, దళ కమాండర్ కామ్రేడ్ పూనెం రమేష్ కాచిన పెల్లి పోలీసులు అరెస్టు చేయడాన్ని ఖండిస్తున్నామని రమేష్ ను వెంటనే కోర్టులో హాజరు పరచాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం .సిపిఐ (ఎం ఎల్) న్యూ డెమోక్రసీ ఆధ్వర్యంలో ఎన్ టీ పీ సీ లో నిరసన కార్యక్రమం చేపట్టారు. ర్యాలీ నిర్వహించి నినాదాలు చేశారు. ఈ సందర్భంగా న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు చిలుక శంకర్ మాట్లాడుతూనిన్న సాయంత్రం ఇల్లందు మండలం ఎల్లాపురం గ్రామంలో అనారోగ్యంతో ఉన్న పూనెం రమేష్ ను కాచన పల్లి పోలీసులు అరెస్టు చేసి నిర్బంధించారని ఇప్పటి వరకు రమేష్ ఆచూకీని పోలీసులు ప్రకటించక పోవడంతో కుటుంబ సభ్యులు, ప్రజలు ఆందోళన చెందుతున్నారని అన్నారు. పోలీసులు అనుసరిస్తున్న వైఖరి రమేష్ కు ప్రమాదాన్ని తలపెట్టేందుకు పూనుకుంటారని అనుమానించాల్సివస్తుందన్నారు. ఇది రాజ్యాంగానికి, ప్రజాస్వామ్యానికి వ్యతిరేకమని విమర్శించారు. పూనెం రమేష్ దశాబ్దాలుగా ఆదివాసి, పేద ప్రజల పక్షాన పోడు భూముల రక్షణకై పోరాడటమే, వారికి అండగా ఉద్యమించడమే నేరమా? అని ప్రశ్నించారు. ప్రజల కోసం అను నిత్యం పోరాడుతున్న రమేష్ ను ఎలాంటి చిత్రహింసలకు గురి చేయకుండా, ప్రాణహాని తలపెట్టకుండా, తక్షణమే కోర్టులో హాజరు పరచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రమేష్ ని కోర్టులో హాజరు పరిచే వరకు జిల్లావ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపట్టాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎం-ఎల్)న్యూడెమోక్రసీ, నాయకులు ఆర్ రాయమల్లు, ఓ సుధాకర్ ,డి సత్యం, రాధక్క, లక్ష్మక్క, పి రాజేశ్వరక్క, పద్మ ,ప్రమీలక్క, పి మంగ, సరోజన అక్క.లతో పాటు 30 మంది పాల్గొన్నారు.

## సిఐఎస్ఎఫ్ సిబ్బందికి ఈ సర్వీస్ బుక్ పోర్టల్ ప్రారంభం

**జ్యోతి నగర్ ఎన్టిపిసి నవంబర్ 29 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

: భారత ప్రభుత్వం యొక్క "నేషనల్ డిజిటల్ ఇండియా" చొరవలో భాగంగా, సిఐఎస్ఎఫ్ తన ఈ-సర్వీస్ బుక్ పోర్టల్ను ప్రారంభించినట్లు ప్రకటించింది. ఇది ఫోర్స్ సభ్యులందరికీ అందుబాటులో ఉంటుంది. . పదవీ విరమణ చేసిన సిబ్బందికి రిటైర్మెంట్ తేదీలోనే అన్ని పెన్షనరీ ప్రయోజనాలను పొందేలా చూడడానికి పెన్షన్ ప్రాసెసింగ్ వ్యవస్థను క్రమబద్ధీకరించడానికి మరియు వేగవంతం చేయడానికి కొత్త చొరవ రూపొందించబడింది. ప్రస్తుతానికి సర్వీస్ బుక్ యొక్క భౌతిక బదిలీ పదవీ విరమణ బకాయిల చెల్లింపును చాలా నెలలు ఆలస్యం చేస్తుంది. ఇది వారి సర్వీస్ బుక్కు ఆన్లైన్ యాక్సెస్ను అందించడం ద్వారా మరియు దాని అప్డేట్ను నిర్ధారించడం ద్వారా దాని సేవలందిస్తున్న సిబ్బందికి ప్రయోజనం చేకూరుస్తుంది. కొత్త డిజిటల్ ఫ్రేమ్వర్క్ సర్వీస్ బుక్ యొక్క భౌతిక బదిలీ అవసరాన్ని తొలగిస్తుంది. ఇ-సర్వీస్ బుక్ యొక్క ముఖ్య లక్షణాలలో ఒకటి దాని నిజ-సమయ ట్రాకింగ్ సామర్థ్యం. వాటాదారులు ఇప్పుడు పెన్షన్ ఫైల్ల స్థితిని నిజ సమయంలో పర్యవేక్షించగలరు, పారదర్శకత మరియు జవాబుదారీతనాన్ని నిర్ధారిస్తారు. ఇది స్థిరమైన ఫాలో-అప్ల అవసరాన్ని తొలగిస్తుంది మరియు సంబంధిత పార్టీలందరికీ సకాలంలో అప్డేట్లను అందిస్తుంది. ప్రతి సంవత్సరం పదవీ విరమణ చేసే దాదాపు 2400 మంది సిబ్బందికి ఇది ప్రత్యక్షంగా ప్రయోజనం చేకూరుస్తుంది. ప్రస్తుత వ్యవస్థ, బహుళ కార్యాలయాల మధ్య సేవా పుస్తకాల భౌతిక బదిలీని కలిగి ఉంటుంది, ఇది తరచుగా ఆలస్యం మరియు లోపాలకు దారితీస్తుంది. రిమోట్ ఏరియాల్లో ఉన్న యూనిట్లకు ఇది చాలా సమస్యాత్మకం, ఎందుకంటే ప్రక్రియ ఎక్కువ సమయం తీసుకుంటుంది మరియు తప్పులకు అవకాశం ఉంటుంది. ఈ సమస్యలను పరిష్కరించడానికి మరియు సకాలంలో పెన్షన్ పంపిణీని నిర్ధారించడానికి, పి.ఆర్ నుండి ఇన్పుట్లను చేర్చిన తర్వాత ఆన్లైన్ పోర్టల్ రూపకల్పన జరిగింది. సీసీఏ (హోమ్), ఎంహెచ్ఏ పి ఏ ఓ తుది ఆకృతిని ఇవ్వడానికి ముందు. ఇ-సర్వీస్ బుక్ యొక్క మరొక ప్రధాన ప్రయోజనం ఏమిటంటే ఇది సహకార వేదికగా పనిచేస్తుంది. పేరెంట్ యూనిట్, ఉన్నత పరిపాలనా నిర్మాణాలు, సహా అన్ని వాటాదారులు ఇప్పుడు ఒకే ప్లాట్ఫారమ్లో సజావుగా సహకరించగలరు. ఇది సమర్థవంతమైన కమ్యూనికేషన్ను, ప్రశ్నల సత్వర పరిష్కారాన్ని మరియు సేవా డేటా యొక్క సకాలంలో నవీకరణను ప్రోత్సహిస్తుంది. పింఛను ప్రక్రియను క్రమబద్ధీకరించడంతో పాటు, ఇ-సర్వీస్ బుక్ వారి సేవా పుస్తకాలకు ఆన్లైన్ యాక్సెస్ను అందించడం ద్వారా సేవలో ఉన్న సిబ్బందికి అధికారం ఇస్తుంది. ఇది వారి సేవా రికార్డులను పర్యవేక్షించడానికి, ఏవైనా వ్యత్యాసాలను గుర్తించడానికి మరియు సకాలంలో దిద్దుబాటు చర్యను ప్రారంభించేందుకు వీలు కల్పిస్తుంది. సేవా రికార్డుల యొక్క ఖచ్చితత్వం మరియు సంపూర్ణతను నిర్ధారించడం ద్వారా, %జు%-సేవా పుస్తకం సేవలో ఉన్న సిబ్బందికి వారి కెరీర్ పురోగతి మరియు పదవీ విరమణ ప్రయోజనాలను సమర్థవంతంగా ప్లాన్ చేయడంలో సహాయపడుతుంది. ఇది సంస్థలో పారదర్శకతను పెంచుతుంది. మొత్తంమీద, సిఐఎస్ఎఫ్ యొక్క --సేవా పుస్తకం పెన్షన్ ప్రాసెసింగ్ వ్యవస్థను ఆధునీకరించడానికి మరియు సిఐఎస్ఎఫ్ సిబ్బందికి సేవా అనుభవాన్ని పెంపొందించడానికి ఒక ప్రధాన అడుగు. మరింత సమర్థవంతమైన, పారదర్శకమైన మరియు అనుకూలమైన సేవను అందించడం ద్వారా, సిఐఎస్ఎఫ్ సర్వీస్ డెలివరీలో కొత్త బెంచ్మార్క్లను సెట్ చేయడానికి లక్ష్యంగా పెట్టుకుందనీ డిప్యూటీ ఇన్స్పెక్టర్ జనరల్ దీపక్ వర్మ తెలిపారు.

## జాతీయ రహదారి భూములలో ట్రెంచ్ కటింగ్ పనులు ప్రారంభం

**.... జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష కన్నాల, కందులపల్లి గ్రామాలలో ట్రెంచ్ కటింగ్ ప్రారంభించిన ఎన్.హెచ్.ఏ.ఐ**

**పెద్దపల్లి ప్రతినిధి , నవంబర్-29 అక్షరం న్యూస్**



వరంగల్ -మంచిర్యాల జాతీయ రహదారి ఎన్.హెచ్ 163 జీ నిర్మాణానికి సేకరించిన భూములలో జాతీయ రహదారుల అథారిటీ ట్రెంచ్ కటింగ్ పనులు ప్రారంభించిందని లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. మంచిర్యాల- వరంగల్ -ఖమ్మం జిల్లాలను కలిపే 4 లైన్ల గ్రీన్ ఫీల్డ్ హైవే సేకరించిన భూమిని జాతీయ రహదారుల అథారిటీ అప్పగించామని, మంథని మండలం కన్నాల, కందులపల్లి గ్రామాలలో ట్రెంచ్ కటింగ్ పనులను జాతీయ రహదారుల అథారిటీ నేడు ప్రారంభించిందని, జాతీయ రహదారి నిర్మాణ పనులు సకాలంలో పూర్తి అయ్యేలా జిల్లా యంత్రాంగం తరపు నుంచి పూర్తి సహకారం అందిస్తామని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## రైతు ప్రజా పాలన విజయోత్సవ సభలో పాల్గొన్న

## తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు డాక్టర్ దనసరి అనసూయ సీతక్క

**మహబూబాబాద్ జిల్లా/ కొత్త గూడ/ నవంబర్ 29(అక్షరం న్యూస్)**



మహబూబాబాద్ జిల్లా స్థానిక కొత్తగూడ మండల కేంద్రం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రైతు ప్రజాపాలన విజయోత్సవ వేడుకలను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వజ్జ సారయ్య నేతృత్వంలో నిర్వహించారు ఈ కార్యక్రమంలో మంత్రి సీతక్క కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా... ఇచ్చిన వాగ్దానాల మేరకు రైతులకు మహిళలకు మొదటి ప్రాధాన్యత కల్పించామని తెలిపారు ఏకకాలంలో రెండు లక్షల రైతు రుణమాఫీ, సన్న వడ్లకు 500 బోనస్, మరికొన్ని రోజుల్లో అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇల్లు, మహిళా సంక్షేమ పథకాలు, వడ్డీ లేని రుణాలు, పాకాల నుండి కొత్తగూడ గంగారం ఉమ్మడి మండలాలకు రెండు పంటలు పండుటకు సాగునీరు అందించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధమైంది, గత కొన్ని ఏళ్లుగా సాగు చేసుకుంటున్నా పోడు భూములకు కూడా హక్కుపత్రాలు కల్పించి ప్రభుత్వపరంగా రైతు భరోసా రైతుబంధు బ్యాంకులలో రుణాలు అతి త్వరలో అందిస్తామని మంత్రి సీతక్క హామీ ఇచ్చారు మండలంలోని ప్రతి గ్రామ గ్రామాన నూటికి నూరు శాతం సిసి రోడ్లు కల్వర్టులు చెక్ డ్యాములు వ్యవసాయ భూములు సాగు చేసుకుంటున్న ప్రాంతాలకు నూతన చెరువులు మంజూరు, శిథిల వ్యవస్థలో ఉన్న ప్రభుత్వ భవనాలకు నూతన భవనాలు మంజూరు, గ్రామపంచాయతీ భవనాలకు పబ్లిక్ టాయిలెట్స్ మరియు మంచినీటి సౌకర్యం కలదు, ఉమ్మడి మండల కేంద్రంలో 50 లక్షల రూపాయలతో ఫంక్షన్ హాల్ నూతన భవనం కలదు సంబంధిత కాంట్రాక్టర్లు నిర్లక్ష్యం వహిస్తే తగదు అన్నారు వెంటనే కాంట్రాక్టర్లు వారు తీసుకున్న రహదారుల పనులను పూర్తి చేయాలని నాణ్యత కూడిన పనులు చేయాలని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు బ్లాక్ నాయకులు జిల్లా నాయకులు మండల నాయకులు కాంగ్రెస్ పార్టీ మాజీ ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ అన్ని కమిటీల అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## హెచ్ఐవి, లెప్రసీ నిర్ధారణ పరీక్షలు చేసుకోవాలి

**.... మందులతో ఆ రెండు వ్యాధులు నివారించవచ్చు**

**.... జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అన్న ప్రసన్నకుమారి**

**పెద్దపల్లి ప్రతినిధి నవంబర్ 29 అక్షరం న్యూస్**



హెచ్ఐవి (ఎయిడ్స్), లెప్రసి (కుష్టు) వ్యాధుల నిర్ధారణ పరీక్షలు అందరూ స్వచ్ఛందంగా చేయించుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అన్న ప్రసన్న కుమారి సూచించారు. కుష్టి వ్యాధి మందులతో పూర్తిగా నివారించవచ్చుని, ఎయిడ్స్ వ్యాధి మందుల ద్వారా వ్యాధి ఉధృతి పెరగకుండా చూడవచ్చని ఆమె తెలిపారు.షుగర్ వ్యాధి పరీక్షల మాదిరి గా ఈ పరీక్షలు కూడా చేయించుకోవడం ద్వారా సమాజంలో ఆ వ్యాధుల వ్యాప్తి జరగకుండా సహకరించాలని ఆమె కోరారు.

జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి కార్యాలయం, పెద్దపల్లి నందు కుష్టు వ్యాధి కేసుల నిర్ధారణ క్యాంపెయిన్ మరియు డిసెంబర్ 1న నిర్వహించే ప్రపంచ ఎయిడ్స్ నివారణ దినమును పురస్కరించుకొని డాక్టర్ జి .అన్న ప్రసన్న కుమారి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి, పెద్దపల్లి గారి ఆధ్వర్యంలో ప్రెస్ ప్రెస్ మీట్ నిర్వహించడం జరిగినది. లెప్రసి కేసులు ఇంకా నమోదవుచున్నవని, రాష్ట్ర వ్యాధి వ్యాప్తి రేటు కంటే మన జిల్లాలో ఈ వ్యాధి ప్రబిలే వ్యాప్తిరేటు తక్కువగా ఉన్నది అని అన్నారు. ఈ క్యాంపెయిన్ డిసెంబర్ 2 నుండి డిసెంబర్ 15 వరకు ప్రతి గ్రామంలో, ప్రతి వార్డులో నిర్వహించడం జరుగుతున్నది అన్నారు. ఆశాలు ఇంటింటికి వచ్చి కుటుంబంలోని ప్రతి వ్యక్తికి ఏమైనా గోధుమ రంగు, మొద్దు బారిన మచ్చలు ఉన్నాయా అని పరిశీలిస్తారు. అనుమానిత మచ్చలు ఉన్న వారి పేరు నమోదు చేసుకొని వారిని స్థానిక వైద్యాధికారి ద్వారా పరీక్షలు నిర్వహించి నిర్ధారణ అయిన వారికి, తగిన మందులు ఉచితంగా అందిస్తారు. ఈ వ్యాధి మందులకు తగ్గే వ్యాధి అని, అంగవైకల్యాలు ఏర్పడే వరకు ఆగకుండా అనుమానం ఉన్నవాళ్లు ఈ పరీక్షలు చేయించుకోవాలి అని కోరారు. అదేవిధంగా డిసెంబర్ 2న ప్రపంచ ఎయిడ్స్ నివారణ దినోత్సవం సందర్భంగా పెద్దపెల్లి జిల్లా ప్రధాన ఆసుపత్రి నుండి స్థానిక మండల పరిషత్ అధికారి కార్యాలయం వరకు అవగాహన ర్యాలీ నిర్వహిస్తాము అని అన్నారు. ప్రతి పౌరులు హెచ్ఐవి టెస్ట్ చేయించుకొని వారి ఆరోగ్య స్థితిని తెలుసుకోవాలని అన్నారు. వ్యాధి నిర్ధారణ అయిన వారి పేరు గుప్తంగా ఉంచుతామని, రామగుండంలోని ఏ .ఆర్. టి. కేంద్రం ద్వారా మందులు అందించడం జరుగుతుందని, ఆ మందులు వాడడం వలన వ్యాధి తీవ్రత పెరగకుండా సాధారణ జీవనాన్ని కొనసాగించవచ్చు అని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజలు భాగస్వామ్యం పంచుకోవాలని కోరారు.

## ఉద్యమాలకు మానుకోట ఘటన చిరస్మరణీయం.

**-సమైక్యవాదులను తరిమికొట్టిన గడ్డ.**

**-భారాస పార్టీ అధ్యక్షురాలు మాలోత్ కవిత**


**మహబూబాబాద్ బ్యూరో అక్షరం న్యూస్ నవంబర్ 29**



ఉద్యమాలకు మానుకోట ఘటన చిరస్మరణీయం, సమైక్యవాదులను తరిమికొట్టిన చరిత్ర కలిగినది మానుకోట గడ్డ అని భారాస పార్టీ అధ్యక్షురాలు మాలోత్ కవిత అన్నారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర మలి ఉద్యమానికి శ్రీకారం చుట్టిన కల్వకుంట్ల చంద్రశేఖర రావు దీక్ష దివాస్ "2009 నవంబర్ 29 నా ప్రత్యేక తెలంగాణ సాధన కోసం కేసీఆర్ దీక్షకు దిగిన దినాన్ని పురస్కరించుకొని శుక్రవారం జిల్లా కేంద్రంలోని కోర్టు సమీపంలో గల అమరవీరుల స్థూపానికి పూలమాలు వేశారు. అనంతరం జిల్లా కేంద్రంలోని ఇంద్ర నగర్ కాలనీలో గల భారతీయ రాష్ట్ర సమితి జిల్లా కార్యాలయంలో తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలు వేశారు. జిల్లా కార్యాలయంలో తెలంగాణ ఉద్యమ చరిత్ర సన్నివేశాలను నాటి తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు కోసం మన దేశ ఉద్యమానికి శ్రీకారం చుట్టిన కల్వకుంట్ల చంద్రశేఖర రావు చేపట్టిన దీక్షలు, రాస్తా రోకోలు, వంట వార్పు తెలంగాణ కోసం సాగిన ఉద్యమ సన్నివేశాలను చెల్లె చిత్రాలధార తిలకించారు. ఈ సందర్భంగా భారతీయ రాష్ట్ర సమితి జిల్లా అధ్యక్షురాలు మాజీ పార్లమెంట్ సభ్యురాలు మాలోత్ కవిత మాట్లాడుతూ ఉమ్మడి వరంగల్ జిల్లా మహబూబాబాద్ ప్రాంతంలో ఎంతో చారిత్రాత్మకమైనటువంటి తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం కేసీఆర్ పిలుపుమేరకు ఎన్నో ధర్నాలు, రాస్తారోకలు , సదస్సులు,ఉద్యమాలు చేసిన సందర్భంలో కేసులు అయిన అదరక ,బెదరక అనేకసార్లు కేసులపాలై 60 ,70 కేసులు అయినాయి. జైలు కెళ్ళి కూడా పరీక్షలు రాసి ఉద్యమంలో క్రియసీలక పాత్ర పోషించడం జరిగింది.ఈ ప్రాంతంలో ఉద్యమకారులు తెలంగాణ సాధన కోసం వారిజీవితాన్ని ఎంతో త్యాగం చేశారు ఉద్యమాలు నిర్మించి ఇక్కడ పార్టీ నిర్మాణంలో క్రియసీలక పాత్ర పోషించారని అన్నారు. ఈ సమావేశంలో మాజీ శాసనసభ్యులు డి ఎస్ రెడ్యా నాయక్, భానోత్ శంకర్ నాయక్, జిల్లా ఇంచార్జ్ కోటేశ్వరరావు, పురపాలక సంఘ చైర్మన్ వైద్యులు పాల్వాయి రామ్మోహన్ రెడ్డి, వైస్ చైర్మన్ మార్నింగ్ వెంకన్న, బీరవెల్లి భరత్ కుమార్ రెడ్డి, పర్కాల శ్రీనివాస్ రెడ్డి, ఎండి ఫరీద్, మంగళపెల్లి శ్రీనివాస్, యాకుబ్ రెడ్డి, అంగోత్ బిందు, భానోత్ రవికుమార్, జిల్లాలోని వివిధ మండలాల పార్టీ అధ్యక్షులు, మాజీ ఎంపీపీలు, మాజీ సర్పంచులు, పార్టీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## రైతును రాజుగా చేయాలన్నదే కాంగ్రెస్ లక్ష్యం

**మార్కెట్ కమిటీ చేర్మెన్ తాలారి రాణి**



**రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /నవంబర్ -29(అక్షరం న్యూస్ )**

ఆ ధునిక వ్యవసాయ పద్ధతులతో రైతును రాజు ను చేసి దేశ చరిత్రలోనే రైతులు గొప్పస్థాయికి ఎదిగే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తున్నదని పోతుగల్ మార్కెట్ కమిటీ చేర్మెన్ తాలారి రాణి నర్సయ్య అన్నారు. శుక్రవారం.రేవంత్ రెడ్డి ప్రభుత్వం మూడు రోజుల పాటు రైతు విజయోత్సవాలలో భాగంగా . రైతులకు అవగాహన కల్పించేలా ప్రభుత్వం ఈ వేడుకలు జరుపుతుంది అని దానిలో భాగంగా మార్కెట్ కమిటీ కార్యాలయం వద్ద రైతు పండుగ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 12 నెలల్లో ఏ రాష్ట్ర ప్రభుత్వం చేయలేనంత గొప్ప కార్యక్రమాలు కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణలో చేపట్టిందన్నారు రైతులు దళారుల చేతిలో మోసపోకుండా రాష్ట్ర ప్రభుత్వం ధాన్యం కొనుగోళ్లను కట్టుదిట్టంగా నిర్వహించిందిఅని,. రైతులు నెలలకొద్దీ ఎదురు చూడకుండా డబ్బులను వేగంగా చెల్లించి రికార్డు నెలకొల్పిందిఅన్నారు . రబీ సీజన్‌కు సంబంధించి కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం అమ్మిన రైతులకు కేవలం మూడు రోజుల్లోనే డబ్బులు చెల్లించింది అన్నారు

అధికారంలోకి వచ్చిన ఏడాది కాలంలోనే రూ. రైతు రుణ మాఫీ చేసిందన్నారు. అదే విధంగా రైతుల సంక్షేమ కోసం ని ధులు ఖర్చు చేసిందన్నా రు.

వరిసాగు విస్తీర్ణంలో తెలంగాణ దేశంలోనే నంబర్ వన్ స్థానంలో నిలిచిందిఅన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పంటల బీమా పథకాన్ని పునరుద్ధరించింది.అన్నారు. పోతుగల్ నూతన మార్కెట్ కమిటీ పాలక వర్గం ఏర్పడిన తర్వాత మార్కెట్ యాడ్ నందు వానకాలం పంట దొడ్డు రకం 82 మంది రైతుల నుండి 9658 క్వింటాళ్ల వరి ధాన్యం సేకరించినట్లు తెలిపారు రానున్న రోజుల్లో మార్కెట్ యార్డు అందు రైతుల కనీస సౌకర్యాల కోసం సీసీ, డ్రైనేజీ, గోడౌన్,కులిన ప్రహరీ గోడ నిర్మాణం అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ వెలుముల రామిరెడ్డి కార్యదర్శి హరినాథ్ డైరెక్టర్లు బొప్పా శంకర్, రాగం కొమరయ్య, కదిరే సత్యం గౌడ్ బద్ది పడిగే ప్రతాపరెడ్డి, మామిండ్ల శ్రీకాంత్ లకావత్ మున్న తదితరులు పాల్గొన్నారు

# తెలంగాణ ఉద్యమంలో కేసీఆర్ పాత్ర చిరస్థాయిగా నిలిచిపోతుంది

**- దీక్షా దివస్తోనే దిగివచ్చిన కేంద్ర సర్కార్ - తెలంగాణ వచ్చుడో … కేసీఆర్ సచ్చుడో..**

**- నినాదంతో ఉద్యమానికి ఊపిరి పోసిన కేసీఆర్ - ఇచ్చిన హామీలు నెరవేర్చని కాంగ్రెస్ సర్కార్**

**- కెసిఆర్ స్ఫూర్తితో తెలంగాణ సర్కారుపై ఉద్యమం - మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ పిలుపు**

**- పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని బి.ఆర్.ఎస్ భవన్ లో దీక్ష దివస్ కార్యక్రమం**



**పెద్దపల్లి ప్రతినిధి నవంబర్ 29 అక్షరం న్యూస్‌బీ**

తెలంగాణ ఉద్యమంలో రాష్ట్ర సాధనలో కెసిఆర్ పాత్ర చరిత్రలో చిరస్థాయిగా పోతుందని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. కెసిఆర్ చేపట్టిన దీక్ష దివాస్తోనే కేంద్ర సర్కార్ దిగివచ్చి తెలంగాణ రాష్ట్ర ప్రకటన చేసిందని, ఆ తర్వాత వెనక్కి తీసుకోవడంతో ఉద్యమం మరింత ఉధృతంగా మారి సకల జనుల సమ్మెతో పరిపూర్ణం అయింది అన్నారు.తెలంగాణ తెచ్చిడో.. కెసిఆర్ చచ్చుడో.. అనే నినాదంతో ఆమరణ నిరాహార దీక్ష చేపట్టి తెలంగాణ రాష్ట్ర సాధనలో కేసీఆర్ కీలకపాత్ర పోషించారని ఆయన గుర్తు చేశారు.దీక్షా దివాస్ సందర్భంగా పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సభలో మాజీ మంత్రి జిల్లా ఇంచార్జ్ కొప్పుల ఈశ్వర్ పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు కోరుకంటి చందర్, పుట్ట మధుకర్, దాసరి మనోహర్ రెడ్డి, మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ రఘువీర్ సింగ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ ఎన్నికల ముందు ఎన్నో హామీలు, వాగ్దానాలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ సర్కార్ ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో ఘోరంగా విఫలమైందని కెసిఆర్ స్ఫూర్తితో రాష్ట్ర సర్కార్ పై ఉద్యమించేందుకు కార్యకర్తలు అందరూ కలిసికట్టుగా ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు.స్వరాష్ట్ర సాధన కోసం ఉద్యమంలో కీలకమైన మలుపు తిప్పిన రోజు కేసిఆర్ ఆమరణ నిరాహారదీక్ష చేపట్టిన రోజు నవంబర్ 29.వ తేదీన కేసీఆర్ సచ్చుడో తెలంగాణ వచ్చుడోనని నినదించి 11 రోజులు ఆమరణ నిరాహారదీక్ష చేసి ఉద్యమాన్ని విజయ తీరాలకు మరల్చిన కల్వకుంట చంద్రశేఖర్ రావు స్వరాష్ట్ర ఉద్యమ చరిత్రగా నిలిచారు.తెలంగాణ ఎదుర్కొంటున్న జీవన్మరణ సమస్యలకు స్వరాష్ట్ర సాధనే పరిష్కారమని అసెంబ్లీ సాక్షిగా చెప్పి డిప్యూటీ స్పీకర్ పదవికి రాజీనామా చేసి టీఆర్ఎస్ పార్టీని స్థాపించారు.2001 నుండి తెలంగాణ వచ్చేవరకు ఎన్నో ఉద్యమాలు కార్యక్రమాలు కట్టలు తెగుతున్న ప్రజా ఆగ్రహాన్ని ప్రజా సంఘాల, ఉద్యమ కారులతో కలిసి ప్రభుత్వాన్ని రాజకీయ ప్రక్రియగా మర్చి కేంద్రం మెడలు వంచి స్వరాష్ట్ర లక్ష్యాన్ని నేరవేర్చిన నాయకుడు కేసీఆర్ అని పేర్కొన్నారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కాకముందు తెలంగాణ అంటే భీడు భూములు, వలసలు, ఆకలి చావులు ఉండేవని గుర్తు చేశారు.కెసిఆర్ ఆ రోజు ఒక మాట చెప్పింద్రు ఈ ఉద్యమాన్ని అనేక మంది చేసింద్రు కాని విఫలమయ్యారు..! అధికారంలో ఉన్న ఆంధ్ర పాలకులు అనచివేసిద్రు అప్పటికే 1969 ఉద్యమంలో చేదు అనుభవం 371 మంది ఉద్యమకారులను పొట్టన పెట్టుకుని, ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం నిరంకుశంగా వ్యవహరించిందని పేర్కొన్నారు.ఇక చేసే ఉద్యమం శాంతియుతంగా ముందుకు పోఎలని.. మడమ తిప్పకుండా తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకొవలనే ఉద్దేశంతోనే అనేక ఉద్యమ కార్యక్రమాలు చేపట్టడం జరిగింద న్నారు.అందులో భాగంగానే మానవహారం, చలో ఢిల్లీ, రాజీవ్ రహదారి దిగ్బంధం, వంటావార్పు, రైలు రోకో కార్యక్రమం, సకలజనుల సమ్మె, అందులో భాగంగానే నవంబర్ 29 దీక్షా దివస్ నిర్వహించారని తెలిపారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కావడానికి దీక్షా దివస్ ఒక మలుపు తిప్పింది.. ఇది చరిత్ర లో లిఖించదగిన విషయం..!తెలంగాణ లో ఏ చరిత్రకారుడు చరిత్ర రాయాలన్నా ఈ సంఘటనను మినహాయించి ఒక అక్షరం రాయలేరన్నారు..ఆనాడు కెసిఆర్ పార్లమెంట్ సభ్యులుగా ఉండి 2006 లో తెలంగాణ పై ప్రజల అభిప్రాయం తెలుసుకుందామని తన పదవికి రాజీనామా చేసిండు కేసీఆర్ రాజీనామా చేసి, కరీంనగర్ గడ్డమీద పార్లమెంటు స్థానంలో రెండు లక్షల మెజారిటీతో గెలిచిన చరిత్ర కేసీఆర్ దని అన్నారు.2008 లో తెలంగాణ కోసం 16 మంది ఎమ్మెల్యే 4 ఎంపీలు, 4 ఎమ్మెల్సీలు పదవులను రాజీనామా చేయడం జరిగింది.. తరువాత 2010 లో కూడా మళ్ళీ పదవులను త్యాగం చేయడం జరిగిందని గుర్తు చేశారు.ఎన్నో అబద్ధపు హామీలు, 420 గ్యారంటీలూ మాటలు చెప్పి కాంగ్రెస్ వాళ్లు అధికారంలోకి వచ్చారు. తెలంగాణలో ఏ వర్గాన్ని నమ్మించి గొంతు కోశార న్నారు.ఆనాటి కేసీఆర్ ఉద్యమ స్ఫూర్తితో మళ్లీ తెలంగాణలో మరో పోరాటం చేయాల్సిన పరిస్థితి వచ్చిందని.! కేసీఆర్ దీక్ష స్ఫూర్తిగా మరోసారి కాంగ్రెస్ పార్టీ మీద పోరాటం చేయాలని కార్యకర్తకు సూచించారురేవంత్ రెడ్డి సర్కార్ ఇచ్చిన హామీలు అమలు చేసే వరకూ పోరాటం చేయాల్సి ఉంటుందన్నారు.రాబోయే నాలుగేళ్ల ప్రజల కోసం పోరాటం చేద్దాం. ప్రతి వేదికలో తెలంగాణ పక్షాన పోరాడుదాం అందరూ కలిసి రావాలని పిలుపునిచ్చాం

# పది విద్యార్థులకు సాయంత్రం వేళల్లో ప్రత్యేక తరగతులు...

**అర్ధాకలితో నిరసిస్తున్న విద్యార్థులు...**

**దాతల కోసం ఎదురుచూపులు..**

**అల్పాహారం కోసం...అందాలి సహకారం**

**రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /నవంబర్ -**



నూటికి నూరు శాతం సాధిం చ డమే లక్ష్యంగా నిర్వహిస్తున్న పదో తరగతి విద్యార్థుల ప్రత్యేక తరగతు లకు దాతల సాయం అవసరమవుతోంది. పాఠశాల విద్యార్థులు పై చదు వులకు వెళ్లేందుకు పదో తరగతి తొలిమెట్టుగా భావిస్తుంటారు. పదో తర గతిలో మెరుగైన ఫలితాలు సాధిస్తే ఉన్నత చదువులు చదివే అవకాశం ఉంటుంది. ఇందుకు ఉపాధ్యాయులు సైతం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటు న్నారు. వార్షిక పరీక్షల్లో వంద శాతం ఫలితాలు సాధించేలా విద్యాశాఖ కా ర్యాచరణ రూపొందించి ముందుకు వెళ్తోంది. అయితే క్షేత్ర స్థాయిలో పరి స్థితులు అనుకూలించడం లేదు. విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వ హించే సమయంలో సాయంత్రం ప్రభుత్వం అల్పాహారం అం దించడం లేదు. ఇందుకు అవసరమైన ప్రత్యేక నిధులు పాఠశాలల్లో లేక పోవడంతో ఉపాధ్యాయులు, విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు.

అల్పాహారం లేకుండా స్టడీ అవర్స్! పదో తరగతి విద్యార్థులకు సాయంత్రం ప్రత్యేక తరగతులు స్టడీ అవర్స్ నిర్వహిస్తున్న అల్పాహారం అందించడం లేదు దీంతో విద్యార్థులు అర్ధాకలి తో క్లాసులు వినవలసిన పరిస్థితి నెలకొంది. ఈ నేపథ్యంలో నిర సించిపోతూ చదువుపై దృష్టి సారించలేకపోతున్నారని తెలుస్తుంది.నవంబర్ నుంచి మార్చి వరకు క్లాసులు .. మార్చిలో జరిగే వార్షిక పరిస్థితిలో కొరకు ప్రత్యేక తరగతులు నిర్వహించాలని రాష్ట్ర విద్యాశాఖ ఆదేశాలు జారీ చేసింది అన్ని ప్రభుత్వ యాజమాన్యాల్లో విద్యార్థులు జీపీఏ (గ్రేడ్ పాయింట్ యావరేజ్ )సాధించాలని దిశా నిర్దేశం చేసింది కానీ ప్రభుత్వం గురువారం పరీక్షల్లో ఈసారి ఇంటర్నల్ మార్కుల విధానాన్ని పూర్తిగా రద్దు చేసింది. ఇకపై 100 మార్కులకు ఫైనల్ పరీక్షలు జరగనున్నాయి. దీంతో పాత పద్ధతిలోనే మళ్లీ టెన్త్ ఎగ్జామ్ ప్యాట్రన్ ఉండనుంది. ఈ ఏడాది నుంచే అమలు చేయనున్నట్లు ప్రకటించిన విద్యాశాఖ వంద మార్కుల మోడల్ పేపర్లను మాత్రం రిలీజ్ చేయలేదు. దీంతో ఏ సెక్షన్లో ఎన్ని ప్రశ్నలు ఉంటాయి.. ఎన్ని మార్కులకు ప్రశ్నలు ఉంటాయన్న అవగాహన విద్యార్థులకు లేకుండా పోయింది. సాధారణంగా ఇలాంటి కీలక మార్పులు అకడామిక్ ప్రారంభంలో వెల్లడించాలి కానీ మధ్యలో మార్చడంపై విద్యార్థి సంఘాలు మండిపడుతున్నాయి.రాజన్న సిరిసిల్ల జిల్లా లో ..రాజన్న సిరిసిల్ల జిల్లా పరిషత్, ప్రభుత్వ, మోడల్, కేజీబీవి. పాఠశాల లకు సంబందించి పదో తరగతి పదవ తరగతి పరీక్షలు హాజరై విద్యార్థులు6918మంది ఉన్నారు. వీరిలో బాలురు 3186మంది బాలికలు.3732మంది ఉన్నారు. జడ్పీ ఉన్నత పాఠశాల ల్లో 3045మంది ఉన్నారు



దీనిలో ముస్తాబాద్ మండల పరిధిలో 12ప్రభుత్వ పాఠశాల లోపదో తరగతి చదువు తున్న 535మంది విద్యార్థిని విద్యార్థులు ఉన్నారు. గతం లో అప్పటి ఎంపీపీ జనగామ శరత్ రావు. సత్య సాయి ట్రస్ట్ వారు అల్పాహారం అందించేవారు.ప్రస్తుతం సాయంత్రం 4.15గంటల నుంచి 5.15వరకు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నారు. డిసెంబర్లో సిలబస్ పూర్తయిన తర్వాత ఉదయం 8 గంటల నుంచి 9 గంటల వరకు తరగతులు నిర్వహించనున్నారు గతంలో అల్పాహారం అందించడానికి ప్రభుత్వంతోపాటు దాతలు కూడా ముందుకు వచ్చేవారు ఈసారి ప్రభుత్వం అల్పాహారం పై స్పష్టత ఇవ్వలేదు పదో తరగతి పరీక్షలకు విద్యార్థులను సంసిద్ధులను చేసేందుకు విద్యా శాఖ అమలు పరచిన ప్రత్యేక ప్రణాళిక అమలు చేస్తున్నాం విద్యార్థులు ప్రతీ సబ్జెక్టుపై పట్టు సాధించేలా సాయంత్రం ప్రత్యేక తరగతులను నిర్వహి స్తున్నాము. అయితే విద్యార్థులు ఆకలితో ఇబ్బంది పడకుండా దాతల సాయం కోరుతున్నాముమండల విద్యా అధికారి రాజిరెడ్డి ముస్తాబాద్.



# సాంఘిక సంక్షేమ గురుకులాన్ని పరిశీలించిన బీపీ నాయక్...



పరిశుభ్రత వాతావరణం, మెరుగైన పౌష్టికాహారం, నాణ్యమైన విద్య ప్రభుత్వ ధ్యేయం..
విద్యార్థులను కన్నబిడ్డల వలే చూడాలి..
గురుకులాల మేలుకొరకే డైట్ మరియు కాస్మోటిక్ చార్జీల పెంచిన ప్రభుత్వం..
విద్యార్థుల పైన రాజకీయం చేయడం విద్యా వ్యవస్థను నాశనం చేయడమే..
ప్రతిపక్షాలు రాజకీయాలకు వేరే అంశాలు ఎంచుకోవాలి...



**ఖమ్మం/వైరా నవంబర్ 29 (అక్షరంన్యూస్)**

బోనకల్: పాఠశాలలను, గురుకులాలను తనిఖీ చేయాలంటూ సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లులి వారి పిలుపుమేరకు, స్థానిక మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ వసతి పాఠశాల కళాశాల మధ్యాహ్నం భోజనాన్ని పరిశీలించిన లికాంగ్రెస్ యువ నాయకులు బీపీ నాయక్.లి ఈ సందర్భంగా పాఠశాల కిచెన్, స్టోర్ రూమ్ లతో పరిసర ప్రాంతాలను, సదుపాయాలను పరిశీలించారు. మధ్యాహ్నపు వంటను పరిశీలించి, వంట మనుషులతో మాట్లాడి ప్రతిరోజు పాటిస్తున్న శుభ్రత పైన ఆరా తీశారు. అనంతరం పిల్లలందరితో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గురుకులాలతో, విద్యార్థులతో ప్రతిపక్షాలు రాజకీయం చేస్తూ పిల్లల తల్లిదండ్రులలో అభద్రతాభావం కలిగించి గందరగోళాన్ని సృష్టిస్తున్నారని అన్నారు, ఇది మంచి సంప్రదాయం కాదని హితువు పలికారు. విద్యార్థులకు గురుకులాలకు ఉపయోగపడే విధంగా డైట్ మరియు కాస్మోటిక్ ఛార్జీలు పెంచి ప్రభుత్వం స్టూడెంట్ ఫ్రెండ్లీగా నడుచుకుంటే ప్రభుత్వాన్ని అప్రతిష్టపాలు చేసేందుకు కొందరు కుట్రలు పన్నుతున్నారని అందుకు కొందరు ఉద్దేశపూర్వకంగా తప్పుడు విషయాలను ప్రచారం చేస్తూ అతి పెద్ద నేరానికి పాల్పడుతున్నారు. వారి పట్ల కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. స్థానిక పాఠశాలలో మధ్యాహ్న భోజన నాణ్యత బాగున్నాయని, రక్షిత మంచినీటి విషయంలో కొంతమేరకు మెరుగైన సదుపాయాలు అందించాల్సి ఉందని, ఇదే విషయాన్ని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క దృష్టికి తీసుకెళ్లే విధంగా నివేదికలు తయారు చేస్తామని అన్నారు. అనంతరం పిల్లలతో పలు విషయాల మీద చర్చిస్తూ అధైర్య పడకుండా మధ్యాహ్న భోజనం చేయాలని, ప్రశాంతత వాతావరణంలో చదువులు కొనసాగించాలని కోరారు. మిగతా గురుకులాలను, పాఠశాలను పార్టీ నాయకులతో కలిసి మధ్యాహ్న భోజనాన్ని పరిశీలిస్తామని అన్నారు.

## శ్రావ్యా మృతికి కారకులైన వారిని కఠినంగా శిక్షించాలి.



**మహబూబాబాద్ బ్యూరో అక్షరం న్యూస్ నవంబర్ 29**

గిరిజన న్యాయ విద్యార్థి ఇస్లావత్తు శ్రావ్య మృతి కారకులైన వారిని కఠినంగా శిక్షించాలని గోర్ సేన నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో గోర్ సేన రాష్ట్ర కోశాధికారి బోడ హరిలాల్ నాయక్, గోర్ సేన మానుకోట జిల్లా అధ్యక్షుడు బానోత్ సురేష్ నాయక్ మాట్లాడుతూ... ఇస్లావత్ శ్రావ్యా మృతికి గల కారణాలను పోలీసు శాఖ వారు, ప్రభుత్వం నిమ్మకు నీరు ఎత్తినట్టు ఉండడం దుర్మార్గమని అన్నారు. నెలకు ఒకటి రెండు అమ్మాయి పై మానభంగాలు, హత్యలు జరుగుతుంది. మా గిరిజన జాతి పిల్లలే దొరుకుతున్నారా, ఈరోజు శ్రావ్య మొన్న ప్రీతి అంతకుముందు చైత్ర లక్ష్మి కోటేశ్వరి ఇలా చెప్పుకుంటూ పోతే చాలామంది గిరిజన పిల్లలు బయటికి వస్తారు. చెప్పని పేర్లు బయటికి రాని ఆడపిల్లల పేర్లు చాలా ఉంది గత ప్రభుత్వం ఉన్నప్పుడు మా గిరిజనులపైనే మానభంగాలు హత్యలు జరిగాయి, కానీ ఈ ప్రభుత్వమైనా మాకు న్యాయం జరుగుతుంది. అనుకుంటే ఎలాంటి న్యాయం జరగట్లేదు కనీసం పరామర్శించడానికి కూడా వెళ్ళని పరిస్థితి అంత దుర్మార్గం మా గోర్ గిరిజన అంత చులకననా! ఇప్పటికైనా ప్రభుత్వం శ్రావ్య మృతికి కారకులైన సీనియర్ లాయర్స్ పై నవీన్ విజయ్ వారిపై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం పోలీస్ శాఖ వారిని గోర్ సేన డిమాండ్ చేస్తుంది మృతి చెందిన శ్రావ్య కుటుంబానికి కోటి రూపాయలు ఎక్స్గ్రేజ్, కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం డబుల్ బెడ్ రూమ్ కేటాయించాలని డిమాండ్ చేస్తూ శ్రావ్య కి న్యాయం జరగని ఎడల రాస్తారోకోలు ధర్నాలు రాష్ట్రం మొత్తం ఉద్రిక్తత నీ ఉంటారని దీనికి ప్రభుత్వమే బాధ్యులని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గోర్ సేన నాయకులు. రాష్ట్ర కోశాధికారి బోడ హరిలాల్ నాయక్ జిల్లా అధ్యక్షులు బానోత్ సురేష్ నాయక్, బయ్యారం మండల అధ్యక్షుడు లావిడియా హరిలాల్ నాయక్, గోపాల్ నాయక్ రమేష్ నాయక్ పాల్గొన్నారు.

## రాహుల్ గాంధీని కలిసిన ఎంపీ బలరాం నాయక్.



**మహబూబాబాద్ బ్యూరో అక్షరం న్యూస్ నవంబర్ 29.**

కాంగ్రెస్ పార్టీ అగ్ర నేత పార్లమెంట్ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీని మహబూబాబాద్ పార్లమెం ట్ సభ్యులు పోరిక బలరాం నాయక్ కలిశారు. శుక్రవారం ఢిల్లీలో కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలు పార్లమె ంట్ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీని, ఇటీవల కేరళ రాష్ట్రంలోని వాయనాడు పార్లమెంటుకు జరిగిన ఉప ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో గెలుపొందిన పార్లమెంటు సభ్యురాలు ప్రియాంక గాంధీలను మహబూబా బాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపినట్లు తెలిపారు.

## జిల్లా గ్రంథాలయ చైర్మన్ కు ఘనంగాసన్మానం



**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ )నవంబరు 29:**

జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గా బాధ్యతలు చేపట్టిన మండల కేంద్రానికి చెందిన మారజోడు రాంబాబును మండల కేంద్రంలో శ్రీమహాదేవ స్వామి ఆలయ కమిటీ చైర్మన్ కూరెల్లి పెద్దఉపేందర్. శుక్రవారం శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో మల్లేష్, లోనే శ్రావణ్ కుమార్, యాద రాములు, వేదకుమార్, వినయ్ కుమార్. పిండిప్రోలు శ్రీనివాస శర్మ. రవిందర్, చీమలపాటి మధు, తదితరులు పాల్గొన్నారు.

## స్వరాష్ట్ర స్వప్నం కోసమే దీక్ష దివాస్

### కొత్తగూడ బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు కొమ్మానబోయిన వేణు యాదవ్



**మహబూబాబాద్ జిల్లా/ కొత్త గూడ/ నవంబర్ 29(అక్షరం న్యూస్)**

కొత్త గూడ మండలం లోని తెలంగాణ స్వరాష్ట్ర స్వప్నం కోసమే దీక్ష దివాస్ అని బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు కొమ్మనబోయిన వేణు యాదవ్ అన్నారు శుక్రవారం మండల కేంద్రం లో దీక్ష దివాస్ కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రాణాలను తెగించి కెసిఆర్ గారు తెలంగాణ స్వరాష్ట్రము సిద్దించాలని దీక్ష చేపట్టారని అన్నారు. కెసిఆర్ సచ్చుడో తెలంగాణ వచ్చుడో అనే నినాదం తో తెలంగాణ ప్రజలకు, విద్యార్థులకు, మేధావులకు స్వరాష్ట్రము కోసం ఉద్యమం లో ఆదర్శం అయ్యాడని అన్నారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం ఢిల్లీ లో మహా యుద్ధమే చేసాడని గుర్తు చేశారు. ఎన్ని అడ్డంకులు ఎదురైనా తెలంగాణ ను సాధించిన ఘనత కెసిఆర్ గారిది అని అన్నారు ఈ కార్యక్రమం లో మండల అధికార ప్రతినిధి బానోత్ నెహ్రూ నాయక్,గంగారం మండల అధ్యక్షులు ఈర్ప సూరయ్య. మాజీ ఎంపీటీసీ నానుబోతుల స్వప్న లింగన్న. మోకాళ్ళ సంతోషరాణి వెంకటేష్. మాజీ సర్పంచ్ బానోత్ కిషన్. బానోత్ వీరన్నగోగ్గెల లక్ష్మయ్య పార్టీ సినియర్ నాయకులు బొల్లు రవి. చెన్నూరి వెంకన్న బాలకొమురయ్య. వెంకటనారాయణ చారీ కోమనబోయిన మలయ్య ఆవుల రమేష్ పడాల నాగేశ్వరావు. ఈర్ప సాంబయ్య చెన్నూరు దేవేందర్ తాళ్ళ రవి జనగం రవి రెడ్యానాయక్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## అంగరంగ వైభవంగా కాశీ విశ్వేశ్వర స్వామి కళ్యాణం



**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ )నవంబరు 29:**

మండల కేంద్రంలోని రైల్వే స్టేషన్ వెనుక కాలనీలో ఉన్న శివాలయంలో శ్రీకాశీ విశ్వేశ్వర స్వామి-అన్నపూర్ణ దేవి కళ్యాణ మహోత్సవం శుక్రవారం అంగరంగ వైభవంగా జరిగింది, కళ్యాణ మహోత్సవంలో వరుడు శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి తరపున తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య కౌన్సిల్ సభ్యులు పోకల శివకుమార్, వధువు తరపున దుదిల్ల రాజేందర్ లు వ్యవహరించి, కళ్యాణాన్ని అంగరంగ వైభవంగా జరిపించారుకార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ మారజోడు రాంబాబు, తుమ్మలపల్లి సోమేశ్వర్, దుద్దెల రాజేందర్, పోకల శివకుమార్, కూరెల్లి ఉపేందర్, మొగిలిపల్లి నాగరాజు, గందె లిరిల కుమార్, కూరెల్లి గౌరిశంకర్, బచ్చు శ్రీనివాస్, వీరమల్ల రాజేశ్వర్ రావు, పుల్లూరి సంతోష్ పాల్గొన్నారు.

## వెంకన్న పార్థివ దేహానికి నివాళులర్పించిన మంగళంపల్లి



**మహబూబాబాద్ బ్యూరో అక్షరం న్యూస్ నవంబర్ 29.**

మలిశెట్టి వెంకన్న పార్థివ దేహానికి మహబూబాబాద్ జడ్పీ మాజీ ఫ్లోర్ లీడర్ మంగళంపల్లి శ్రీనివాస్ నివాళులర్పించారు. తొర్రూర్ మున్సిపాలిటీ పరిధిలోని 16వ వార్డు నివాసి ప్రముఖ స్వామి హోటల్ యజమాని మలిశెట్టి వెంకన్న(55) శుక్రవారం గుండెపోటుతో హఠాన్మరణం చెందగా మంగళంపల్లి శ్రీనివాస్ వారి గృహానికి వెళ్లి వెంకన్న పార్థివ దేహానికి పూలమాలు వేసి నివాళులు అర్పించారు. వారి వెంట జర్నలిస్టు ముత్యాల వెంకటరమణ (టీవీ9), ఏడు నూతల ప్రవీణ్ కుమార్ (డిడి న్యూస్) టిఆర్ఎస్ నాయకులు బొమ్మరాతి సుధాకర్ తదితరులు ఉన్నారు.

## శతాధిక వృద్ధురాలు మరికంటి

### ధనమ్మ ఘన నివాళి అర్పించిన..

### సీనియర్ నాయకులు పరికపల్లి బిక్షం,

### జిల్లా కాంగ్రెస్ నాయకులు మాజీ సర్పంచ్ పరికపల్లి శ్రీను



**ఖమ్మం/వైరా నవంబర్ 29 (అక్షరంన్యూస్)**

పెద్ద మునగాల శతాధిక వృద్ధురాలు మరికంటి ధనమ్మ 112 సం . గుండెపోటుతో మృతి చెందారు. వారి పార్థివ దేహానికి నివాళులు అర్పించిన సీనియర్ నాయకులు పరికపల్లి బిక్షం జిల్లా కాంగ్రెస్ నాయకులు మాజీ సర్పంచ్ పరికపల్లి శ్రీను. ఈ సనదర్భంగా ఆయన మాట్లాడుతూ దనమ్మా భక్తి భావాలతో ఎన్నో ఆధ్యాత్మిక కార్క్రమాలు సేవా కార్యక్రమాలు నిర్వహించారని గ్రామంలో అందరికీ అమ్మలా అందరిని ప్రేమగా చుస్కునే వారని కార్టిగా శుక్రవారం మృతి చెందడం ఆ భగవంతుడు స్వర్గానికి తీసుకుపోయారని వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో మరికంటి ఎల్లయ్య, గణేష్, బంటు లాలయ్య, బంటు యాలద్రి రొంటే కృష్ణయ్య, బాలకోటి, దాడే పెద్ద పుల్లయ్య, పాల్గొన్నారు.

## తెలంగాణ క్యాడర్ కు ఎంపికైన ప్రణయ్

### రాష్ట్రానికిసేవచేసే అదృష్టం



**జనగామ జిల్లా/ రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ ) నవంబర్29:**

నిరుపేద తల్లిదండ్రులు ఆశయాలు నెరవేర్చుడమే లక్ష్యంగా ఉన్నత చదువులు చదివి ఐఏఎస్ గా ఎన్నికైన కొయ్యడ ప్రణయ్ కుమార్ తన పుట్టిన తెలంగాణ ప్రాంతానికి సేవలు అందించేందుకు ప్రభుత్వం తనను నియమించినందుకు సంతోషంగా ఉందని ఐఏఎస్ అధికారి ప్రణయ్ కుమార్ అన్నారు. తన తల్లిదండ్రులైన కొయ్యడ ప్రభాకర్ లక్ష్మీ ఆశయ సాధనకై తాను ఎంతో కష్టపడి ఉన్నత చదువు చదివి దేశవ్యాప్తంగా పోటీ పరీక్షలో తాను 554 స్థానంలో వచ్చి ఐఏఎస్ సాధించి శిక్షణ పూర్తి చేసి నేడు సొంత తెలంగాణ క్యాడార్ కు రావడం చాలా సంతోషంగా ఉందని ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉంటూ సేవలందిస్తానని ఆయన వివరించారు. సొంత రాష్ట్రానికి రావడం పట్ల గ్రామ ప్రజలుహర్షం వ్యక్తం చేసి బాణాసంచా పేల్చి మిఠాయిలు పంచుకొని సంబరాలు జరుపుకున్నారు.

# రైతును రాజుగా చేయాలన్నదే కాంగ్రెస్ లక్ష్యం

### మార్కెట్ కమిటీ చేర్మెన్ తాలారి రాణి



**రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /నవంబర్ -29(అక్షరం న్యూస్ )**

ఆ ధునిక వ్యవసాయ పద్ధతులతో రైతును రాజు ను చేసి దేశ చరిత్రలోనే రైతులు గొప్పస్థాయికి ఎదిగే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తున్నదని పోతుగల్ మార్కెట్ కమిటీ చేర్మెన్ తాలారి రాణి నర్సయ్య అన్నారు. శుక్రవారం.రేవంత్ రెడ్డి ప్రభుత్వం మూడు రోజుల పాటు రైతు విజయోత్సవాలలో భాగంగా . రైతులకు అవగాహన కల్పించేలా ప్రభుత్వం ఈ వేడుకలు జరుపుతుంది అని దానిలో భాగంగా మార్కెట్ కమిటీ కార్యాలయం వద్ద రైతు పండుగ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 12 నెలల్లో ఏ రాష్ట్ర ప్రభుత్వం చేయలేనంత గొప్ప కార్యక్రమాలు కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణలో చేపట్టిందన్నారు రైతులు దళారుల చేతిలో మోసపోకుండా రాష్ట్ర ప్రభుత్వం ధాన్యం కొనుగోళ్లను కట్టుదిట్టంగా నిర్వహించిందిఅని,. రైతులు నెలలకొద్దీ ఎదురు చూడకుండా డబ్బులను వేగంగా చెల్లించి రికార్డు నెలకొల్పిందిఅన్నారు . రబీ సీజన్‌కు సంబంధించి కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం అమ్మిన రైతులకు కేవలం మూడు రోజుల్లోనే డబ్బులు చెల్లించింది అన్నారు అధికారంలోకి వచ్చిన ఏడాది కాలంలోనే రూ. రైతు రుణ మాఫీ చేసిందన్నారు. అదే విధంగా రైతుల సంక్షేమ కోసం ని ధులు ఖర్చు చేసిందన్నా రు. వరిసాగు విస్తీర్ణంలో తెలంగాణ దేశంలోనే నంబర్ వన్ స్థానంలో నిలిచిందిఅన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పంటల బీమా పథకాన్ని పునరుద్ధరించింది.అన్నారు. పోతుగల్ నూతన మార్కెట్ కమిటీ పాలక వర్గం ఏర్పడిన తర్వాత మార్కెట్ యాడ్ నందు వానకాలం పంట దొడ్డు రకం 82 మంది రైతుల నుండి 9658 క్వింటాళ్ల వరి ధాన్యం సేకరించినట్లు తెలిపారు రానున్న రోజుల్లో మార్కెట్ యార్డు అందు రైతుల కనీస సౌకర్యాల కోసం సీసీ, డ్రైనేజీ, గోడౌన్,కులిన ప్రహరీ గోడ నిర్మాణం అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ వెలుముల రామిరెడ్డి కార్యదర్శి హరినాథ్ డైరెక్టర్లు బొప్పా శంకర్, రాగం కొమరయ్య, కదిరే సత్యం గౌడ్ బద్ది పడిగే ప్రతాపరెడ్డి, మామిండ్ల శ్రీకాంత్ లకావత్ మున్న తదితరులు పాల్గొన్నారు.

## చలో హైదరాబాద్ మాలల సింహ గర్జన వాల్ పోస్టర్ విడుదల...



మెదక్, బ్యూరో, హత్నూర,నవంబర్,29( అక్షరం న్యూస్ ):

సంగారెడ్డి జిల్లా హత్నూర మండలంలోని దౌల్తాబాద్ లో వాల్ పోస్టర్ విడుదల చేసిన మాల ఉద్యోగుల సంఘ జిల్లా అధ్యక్షుడు బక్కన్న మాల మహానాడు సీనియర్ నాయకులు శాంత కుమార్ మాట్లాడుతూ డిసెంబర్ 1న మాలల సింహ గర్జనకు రాష్ట్ర నలుమూలలనుంచి మాల కుల బంధువులు పెద్ద ఎత్తున పాల్గొనాలి మాలలు అనేక రంగాలలో వెనుకబాటు గురయ్యారని తలపెట్టిన సింహ గర్జనకు పెద్ద సంఖ్యలో తరలి వచ్చి తమ సత్తా చాటాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మాల ఉద్యోగుల సంఘ ఉపాధ్యక్షులు పుండరీకం జిల్లా కమిటీ సభ్యులు శ్రీనివాస్ కిష్టయ్య మాల మహానాడు మండల అధ్యక్షుడు పలంచ రాజీవ్ గాంధీ తదితరులు పాల్గొన్నారు.

## బ్రిడ్జి నిర్మాణానికి శంకుస్థాపనకు ముఖ్య అతిథిగా జహీరాబాద్ ఎంపీ , ఎమ్మెల్యే





ఝరాసంగం మండలంలోని ప్యారవరం గ్రామ శివారులో ఉన్న వాగుపై రూ. 3కోట్ల వ్యయంతో నిర్మించే బ్రిడ్జి నిర్మాణానికి శంకుస్థాపన. ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ కెనరా బ్యాంక్ పక్కన ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా ఏర్పాటు చేసిన క్యాంటీన్ ప్రారంభోత్సవం చేయనున్నారు ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జహీరాబాద్ ఎంపీ శ్రీ సురేష్ కుమార్ షెట్కర్ ఎమ్మెల్యే మాణిక్ రావు,సెట్విన్ చైర్మన్ గిరిధర్ రెడ్డి ,మాజీ మంత్రివర్యులు చంద్రశేఖర్ , సీనియర్ నాయకులు ఉజ్వల్ రెడ్డి పాల్గొంటున్నారు.

## మద్రి గ్రామంలో టొరెంటో గ్యాస్ ఏజెన్సీ పైప్ లైన్ తవ్వకాలను నిలుపుదల చేయ్యాలి



మాజీ మంత్రి వర్యులు జహీరాబాద్ ఇన్ చార్జి డాక్టర్ ఏ చంద్రశేఖర్‌లి

సంగారెడ్డి / జహీరాబాద్ / నవంబర్ 29 / అక్షరం న్యూస్

జహీరాబాద్. కోహిర్ మండల పరిధిలోని మద్రి గ్రామ శివారు పొలల నుంచి గ్రామానికి అనుకోని టొరంటో గ్యాస్ ఏజెన్సీ వారు రాత్రికి రాత్రి పైప్ లైన్ కనెక్షన్ ఇస్తున్న విషయాన్ని గ్రహించి గతకొద్దీ రోజులుగా నిరసన వ్యక్తం చేస్తూ ధర్నా చేసిన విషయం తెలిసిందే. శుక్రవారం నాడు జహీరాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ డా చంద్రశేఖర్ కార్యాలయంలో మద్రి గ్రామస్తులు టొరెంటో గ్యాస్ ఏజెన్సీ అక్రమ తవ్వకాలను నిలిపివేసి గ్యాస్ పైపులైన్ నిలుపుదల చేయ్యాలని విజ్ఞప్తి చేయడంతో స్పందించిన నియోజకవర్గ ఇంచార్జ్ డా చంద్రశేఖర్ గ్రామస్తులతో కలిసి టొరెంటో గ్యాస్ పనులు జరుగుతున్న స్థలాన్ని పరిశీలించి గ్రామస్తులకు అండగా నిలిచి ఎవరికి ఎలాంటి నష్టం జరగకుండా ఉన్నత అధికారులతో మాట్లాడి గ్రామస్తులకు న్యాయం జరిగే విదంగా చర్యలు తీసుకొంటమని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో న్యాల్కల్ మండల అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, కోహిర్ అధ్యక్షుడు శంషీర్ అలీ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు షేక్ ఆర్షద్ అలీ, వైస్ ఎంపిపి షాకిర్ అలీ, ఎంపిటిసి అబ్దుల్ హన్నన్ జావిద్, మల్లన్న పాటిల్, సంగరెడ్డి జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు పి నర్సింలు, మొహమ్మద్ ఎక్బాల్, వినోద్ రాథోడ్, పట్టణ కాంగ్రెస్ యువ నాయకులు పబ్బతి రాకేష్ గుప్త, తదితరులు పాల్గొన్నారు.

## డిపోలో కార్తీకమాస వనభోజనాలు



సంగారెడ్డి / జహీరాబాద్ / నవంబర్ 29 / అక్షరం న్యూస్

జహీరాబాద్ ఆర్టీసీ డిపోలో కార్తీకమాస వనభోజనాలు

కార్తీక మాసం సందర్భంగా జహీరాబాద్ డిపోలో వి సి సజ్జనార్ ఆదేశానుసారం డిపోలో కార్తీకమాస వనభోజనాలు ఏర్పాటు చేసుకోవడం జరిగింది దీనికి ముఖ్యఅతిథిగా రీజినల్ మేనేజర్ శ్రీ ప్రభు లత ను ఆహ్వానించడం జరిగింది. అదేవిధంగా ఆర్ఎం మొక్కలు నాటడం మరియు కొత్త ట్రైనింగ్ భవనాన్ని ప్రారంభించడం జరిగింది. సిబ్బంది యొక్క కుటుంబ సభ్యుల్ని కూడా వనభోజనాలకు ఆహ్వానించడం జరిగింది అదేవిధంగా ఈ వనభోజనాల కార్యక్రమంలో సిబ్బందికి మధ్య ఆటల పోటీలు నిర్వహించి నిర్వహించి గెలుపొందిన వారికి రీజినల్ మేనేజర్ శ్రీ ప్రభు లత గారి చేతులమీదుగా బహుమతులు అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ శ్రీ జాకీర్ హుస్సేన్ మరియు అసిస్టెంట్ మేనేజర్ శ్రీ ప్రవీణ్ కుమార్ మరియు గ్యారేజ్ సూపర్వైజర్ శ్రీ తిరుమలేష్ మరియు ఇతర సూపర్వైజర్లు మరియు సిబ్బంది అధిక సంఖ్యలో పాల్గొని ఈ వనభోజన కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది.


## ఫుట్ బోర్డ్ పై ప్రయాణం




సంగారెడ్డి / జహీరాబాద్ / నవంబర్ 29 / అక్షరం న్యూస్

జహీరాబాద్ నుంచి శుక్రవారం సాయంత్రం సంగారెడ్డి వెళుతున్న ఆర్టీసీ పల్లె వెలుగు బస్సులో స్థలం లేకపోవడం వల్ల పలువురు ప్రయాణికులు ఫుట్ బోర్డ్ పై నిల్చొని ప్రయాణించారు. అదనపు బస్సులు ఏర్పాటు చేయాలని జహీరాబాద్ నియోజకవర్గ ప్రజలు ఆర్టీసీ అధికారులను కోరుతున్నారు.

## పదవి విరమణ అభినందన సభ లో పాల్గోన్న ఎ సాయి చరణ్




సంగారెడ్డి / జహీరాబాద్ / నవంబర్ 29 /అక్షరం న్యూస్

జహిరాబాద్: జహిరాబాద్ వ్యవసాయ మార్కెట్ సేక్రేటరిగా సేవలు అందించి నేడు పదవి విరమణ చేస్తున్న సందర్భంగా సన్మాన సభ లో పాల్గోని సేక్రటరి అనిల్ బాబు ని ఘనంగా సన్మానించి, పదవి విరమణ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తిరుపతి రెడ్డి,డైరక్టర్లు శేఖర్,అఖీల్ అహ్మద్,కిషాన్ రాథోడ్, వంశీ రాజ్ , శంకర్ పటేల్ ,మండల అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, మక్సుద్, హర్షద్ అలీ ,మార్కెట్ కమిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రైతుల పండుగ గురించి అవగాహన



సంగారెడ్డి / జహీరాబాద్ / ఝరాసంగం / నవంబర్ 29 / అక్షరం న్యూస్

ఝరాసంగం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన రైతుల పండుగ కార్యాలయం పిఎసిఎస్ ఝరాసంగం సంఘం పరిధిలోని రైతులకు రైతుల పండుగ గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. రేపు మహబూబ్నగర్ జిల్లా అమిస్తాపూర్ లో జరిగే రైతుల పండుగ కార్యక్రమం సంఘం నుండి రైతులు వెళ్లడానికి కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో సంఘ అధ్యక్షులు ఎండి గౌసుద్దీన్ సంఘ కార్యదర్శి ని సార్ అహ్మద్ మరియు సంఘ సిబ్బంది సంఘ సభ్యులు మరియు రైతులు తదితరులు పాల్గొనడం జరిగింది

## అంగన్వాడీ విద్యార్థులకు యూనిఫామ్స్ పంపిణీ



చొప్పదండి /కరీంనగర్,నవంబర్ 29 (అక్షరం న్యూస్ )

చొప్పదండి మండలం కొలిమికుంట గ్రామం లోని మొదటి అంగన్వాడి కేంద్రం లో పిల్లలకు యూనిఫామ్ అందించారుఈ కార్యక్రమం కి అంగన్వాడి సూపర్వైజర్ శశి కిరణ్మయి,అంగన్వాడీ టీచర్ మల్లీశ్వరి, పిల్లలు, తల్లిదండ్రులు పాల్గొన్నారు

## డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల చెక్కులపంపిణీ



కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/నవంబర్ 29/అక్షరంన్యూస్:ఎల్లారెడ్డిమండల కేంద్రంలో ని కళ్యాణి గ్రామానికి చెందిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల లబ్ధిదారులకు శుక్రవారం ఎమ్మె ల్యే మదన్ మోహన్ చెక్కులను పంపిణీ చే శారు ఈసందర్భంగాఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రతిఒక్కబిల్లులురాని డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారులకు బిల్లులు మంజూరు అయ్యేవిధంగా కృషి చేస్తానని తెలిపారు ఎమ్మెల్యే ప్రత్యేక చొరవతో చెక్కు లను అందుకున్న లబ్ధిదారులు ఆయనకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్ర మంలో ఇంచార్జ్ ఎంపీడీవో ప్రకాష్ కాంగ్రెస్ పార్టీ మండలఅధ్యక్షుడు కురుమసాయిబా బా మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుముల స త్యనారాయణ మాజీ జడ్పిటిసి చినబాలి సామెల్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు వెంకట్ రాంరెడ్డి మాజీ ఎంపీటీసీ శేఖావథ్ అలి త దితరులు గ్రామస్తులు పాల్గొన్నారు

## పెద్దపల్లి విజయోత్సవ సభలో సింగరేణి ఉద్యోగ నియామక పత్రాలు వచ్చేనా!?

జ్యోతి నగర్ నవంబర్ 29 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్ పెద్దపల్లి జిల్లాలోని చిన్న కలవులలో డిసెంబర్ 4న ముఖ్యమంత్రి నిరుద్యోగ విజయోత్సవ సభ నిర్వహిస్తున్నారు. ఇటీవల సింగరేణిలో 520 ఉద్యోగాలు ఫలితాలు వెలువరించారు మెడికల్ పరీక్షలు సర్టిఫికెట్ల వెరిఫికేషన్ కూడా పూర్తయింది. అయితే ఈ సభలో వారికి నియామక పత్రాలు ఇస్తారా అనే విషయంలో ఇంకా స్పష్టత రాలేదు. ఈ ఉద్యోగాలకు ఎంపికైన నిరుద్యోగులంతా నియామక పత్రాలు సమాచారం కోసం ఎదురుచూస్తున్నారు దాదాపు 400 మంది ఇంజనీరింగ్ చదివిన విద్యార్థిని విద్యార్థులు సింగరేణి వివిధ అధికారుల పదవులకు ఎంపికై వేచి ఉన్నారు. 2020 నుంచి ఎదురుచూస్తున్న సింగరేణి అధికారుల ఉద్యోగాలు ఎట్టకేలకు ప్రభుత్వం మారి కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక సఫలీకృతం కావడం పట్ల నిరుద్యోగులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. రామగుండం నియోజకవర్గం ఎమ్మెల్యే మక్కాన్సింగ్ ఎన్నికైన మొట్టమొదటిసారి సింగరేణిలో భర్తీ కావలసిన 320 అధికారుల ఉద్యోగాలు ఇవ్వాలని సింగరేణి సిఎండీకి వినతిపత్రం సమర్పించారు. దీనికి స్పందించిన సీఎన్ఎండి అధికారులు వెంటనే భర్తీ నియామక ప్రక్రియ చేపట్టారు.

## నల్లపూసల గొలుసు బాధితురాలికి అందజేత



భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ నవంబర్ 29/ అక్షరం న్యూస్ : శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో గురువారం రాత్రి నల్లపూసల గొలుసు పోగొట్టుకున్న బాధితురాలికి ఎస్ పి ఎఫ్ సిబ్బంది దాన్ని అందజేశారు. రాత్రి ఎస్పీఎఫ్ సిబ్బందికి నల్లపూసల గొలుసు లభ్యం కాగా ఈ విషయం దేవస్థానం ఈవో ఎల్ రమాదేవి దృష్టికి తీసుకెళ్లారు. ఈ క్రమంలో ఆ నల్లపూసల గొలుసు పోగొట్టుకున్న మహిళను గుర్తించి అందజేయాలని ఈవో సూచించారు. ఈ నేపథ్యంలో శుక్రవారం నల్లపూసల గొలుసు పోగొట్టుకున్న మహిళ వచ్చి తగిన ఆధారాలను చూపించడంతో ఎస్పీఎఫ్ సిబ్బంది ఆ గొలుసును ఆమెకు అందజేశారు. విధి నిర్వహణలో నిజాయితీగా వ్యవహరించి నల్లపూసల గొలుసు పోగొట్టుకున్న మహిళకు అందజేసిన ఎస్పిఎఫ్ సిబ్బందిని దేవస్థానం ఈవో రమాదేవి, సిబ్బంది భక్తులు అభినందించారు

## మంత్రి శ్రీధర్ బాబుతో మణికొండ మున్సిపల్ కాంగ్రెస్ నాయకుల భేటీ



రంగారెడ్డి /రాజేంద్రనగర్/ గండిపేట్/ నవంబర్ 29/ అక్షరం న్యూస్ : గత కొంత కాలంగా పెండింగ్ లో ఉన్న పనులను త్వరగా పూర్తి చేయాలని మణికొండ మున్సిపల్ పార్టీ ప్రెసిడెంట్ జితేందర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కిరణ్, కౌన్సిలర్లు లక్ష్మి నారాయణ, పురుషోత్తం, సీనియర్ నాయకులు ముత్యాలు, మహేష్ రెడ్డి, కస్తూరి శ్రవణ్, శరత్, మైనారిటీ ప్రెసిడెంట్ షైక్ హాజీలు జిల్లా ఇంచార్జ్ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబును కోరారు. ఈ మేరకు మంత్రిని వారు మర్యాదపూర్వకంగా కలిసి సమస్యలను వివరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. గత కొద్దీ కాలంగా పెండింగ్ లో ఉన్న కొన్ని పనుల పై సమీక్ష చేసి త్వరగా పూర్తి చేయాలని కోరారు. గత కొద్దీ కాలంగా అగ్ని ప్రమాదాలు ఎక్కువ అయ్యాయని, దాదాపు రూ. 3 లక్షల జనాభా ఉన్న మున్సిపాలిటీ కి ఫైర్ స్టేషన్ మంజూరు చేయాలని, అలాగే కనెక్టింగ్ రాడియాల్ రోడ్స్ సమస్య పై ప్రత్యేక దృష్టి పెట్టాలని విన్నవించారు. ఇబ్రహీంబాగ్ - నెక్నాంపుర్ చెరువుల అభివృద్ధి పనులు, గత ప్రభుత్వం కక్షపూరితంగా ఆపేసిందని అవి త్వరగా ప్రారంభించాలన్నారు. దీని కోసం మిషన్ కాకతీయ కింద రూ. 28 కోట్లు మంజూరు అయ్యాయని వివరించారు. దీని పై ప్రత్యేక దృష్టి పెడితే మూసి ప్రాజెక్ట్ కు అనుసంధానం అయినందున ప్రజలకు మేలు చేసేలా ఉంటుందని వివరించామన్నారు. అశోక లీవియానో అపార్ట్మెంట్ వాటర్ కనెక్షన్ పెండింగ్ లో పెట్టారని, ఫీజు కట్టిన కూడా కావాలని పెండింగ్ పెట్టి అపార్ట్మెంట్ వాసులని ఇబ్బందికి గురిచేస్తున్నారని వివరించారు. అలాగే హాల్మార్క్ వీసీనియా దగ్గర ఆర్ ఎంసీ ప్లాంట్ వల్ల అనేక సమస్యలు తలెత్తుతున్నాయన్నారు. వాయు కాలుష్యంతో అపార్ట్మెంట్ వాసులు చాలా ఇబ్బంది పడ్తున్నారని, అతి త్వరగా ప్లాంట్ మూసివేసేలా చూడాలని కోరామన్నారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల కృషిని మర్చిపోవద్దని, కష్టపడ్డ వాళ్లకి తగిన గుర్తింపు ఇవ్వాలని కోరారు. అతి త్వరలో మణికొండ మున్సిపాలిటీ లో క్షేత్ర స్థాయిలో పర్యటిస్తానని హామీ ఇచ్చినట్లు వెల్లడించారు.

## ఎస్సీ వర్గీకరణ అమలు చేయకుండా మాదిగలను మోసం చేస్తున్న రేవంత్ రెడ్డి

చొప్పదండి /కరీంనగర్,నవంబర్ 29 (అక్షరం న్యూస్ )

ఎస్సీ వర్గీకరణను అమలు చేసి దేశంలోనే తెలంగాణను తొలి రాష్ట్రంగా నిలబెడుతామని నిండు అసెంబ్లీలో ప్రకటించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆ మాటను వంద రోజులు గడిచినా నిలబెట్టుకోలేదని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు బెజ్జంకి అనిల్ మాదిగ అన్నారు. చొప్పదండి మండలం ఎమ్మార్పీఎస్ మండల సమావేశం మండల ఇన్చార్జి తడగొండ శంకర్, మండల అధ్యక్షులు నరేష్ మాదిగ అధ్యక్షతన నిర్వహించారు. ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు నూతన మండల కమిటీల నిర్మాణంలో భాగంగా ఎంఎస్పి మండల అధ్యక్షులు గా వెదురుగట్టు గ్రామానికి చెందిన చిలుక దేవేందర్ మాదిగ ని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు బెజ్జంకి అనిల్ మాదిగ నియమించారు .ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాలల ఒత్తిడికి తలొగ్గి ఎస్సీ వర్గీకరణను అమలులోకి తీసుకురావడంలో జాప్యం చేస్తున్నారని అన్నారు. కొంత మంది మాల ఎంఎల్ఏలు కాంగ్రెస్ పార్టీ విధానాన్ని , రేవంత్ రెడ్డి ఇచ్చిన ప్రకటనను , చేవెళ్ళ డిక్లరేషన్ ను ధిక్కరించి మాట్లాడుతున్న వారిని కాంగ్రెస్ పార్టీ నుండి ఎందుకు సస్పెండ్ చేయడం లేదని ప్రశ్నించారు. ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా ఎమ్మెల్యేలు వివేక్ వెంకటస్వామి , కేఆర్ నాగరాజులు పెడుతున్న సభల వెనుక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రొత్బలం ఉందని వారు విమర్శించారు. మాలల మాట విని ఎస్సీ వర్గీకరణ లేకుండానే టిచర్ ఉద్యోగాలు భర్తీ చేసి రేవంత్ రెడ్డి మాదిగ జాతికి ద్రోహం చేశాడని అన్నారు

# తెలంగాణ దీక్షా దివస్!

**కేసీఆర్ దీక్షకు ముందు.. దీక్ష తర్వాత'**

సంగారెడ్డి / జహీరాబాద్ / నవంబర్ 29 / అక్షరం న్యూస్

అ ఉద్యమాధ్యాయంలో పూర్వోత్తరాలను వేరుచేసి చర్చించేలా సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు చింతా ప్రభాకర్ అధ్యక్షతన,జిల్లా ఇంఛార్జి దేవీప్రసాద్ అధ్వర్యంలో దీక్షా దివస్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన జహీరాబాద్ శాసనసభ్యులు కోనింటి మాణిక్ రావు ,మాజి జిల్లా పరిషద్ చైర్మన్ మంజు శ్రీ జైపాల్ రెడ్డి ,అందోల్ మాజి శాసనసభ్యులు చంటి క్రాంతి కిరణ్ నారాయణే?డ్ మాజి శాసనసభ్యులు భూపాల్ రెడ్డి ,ఉమ్మడి మెదక్ జిల్లా డిసిఎంఎస్ చైర్మన్ శివకుమార్ పాల్గొన్నారు.ఈ సంధర్భంగా ఎమ్మెల్యే మాణిక్ రావు మాట్లాడుతూ

కేసీఆర్ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తన ప్రాణాలకు తెగించి ఆమరణ నిరాహార దీక్ష చేయడంతోనే తెలంగాణ ఏర్పాటు సాధ్యమైందని జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్ రావు డీసీఎంఎస్ చైర్మన్ మల్కాపురం శివకుమార్ అన్నారు.తెలంగాణ ప్రజలు ఎదుర్కొంటున్న వివక్ష, సమస్యలకు పరిష్కారం తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఒక్కటే అని ఆనాడు టీడీపీలోతనకున్న పదవులన్నింటిని వదిలేసి బీఆర్ఎస్ ను స్థాపించారని ఆయనన్నారు. 2001 లో వచ్చిన ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో నిజామాబాద్ జిల్లా ప్రజలు టీఆర్ఎస్ పార్టీకి పట్టం కట్టారన్నారు.రాష్ట్ర చరిత్రలో పార్టీ ఏర్పడిన తర్వాత జరిగిన మొదటి ఎన్నికల్లోనే జిల్లా పరిషత్ కైవసం చేసుకున్న పార్టీగా టీఆర్ఎస్ గుర్తింపు పొందిందన్నాడు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు ఒప్పుకుంటేనే కాంగ్రెస్ తో పొత్తు పెట్టుకుంటామని ఆనాడు కేసీఆర్ తెగేసి చెప్పారని అన్నారు.కేసీఆర్ చేపట్టిన రాష్ట్ర సాధన ఉద్యమం,ప్రజల్లో ఉన్న రాష్ట్ర కాంక్షను గమనించిన కాంగ్రెస్ పార్టీ 2004 ఎన్నికల్లో టీఆర్ఎస్ తో తో పొత్తు పెట్టుకుందన్నారు. 2004 లో తీరా పొత్తు పెట్టుకొని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ , సోనియాగాంధీ 2009 వరకు తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేయకుండా మోసం చేసిందని ఎమ్మెల్యే మాణిక్ రావు అన్నారు. ఆనాడు ప్రభుత్వంలో చేరిన కేసీఆర్ తెలంగాణ ఏర్పాటు డిమాండ్ తో అటు కేంద్ర మంత్రి పదవులను, ఇక్కడ రాష్ట్రంలో మంత్రి పదవులను కూడా వదిలేశారని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేస్తామని చెప్పి మాట మార్చి తెలంగాణ ప్రజలను వంచించిన కాంగ్రెస్ పార్టీని భూస్థాపితం చేసి రాష్ట్రాన్ని సాధించడమే లక్ష్యంగా కేసీఆర్ నవంబర్ 29, 2009 లో ఆమరణ నిరాహార దీక్షకు దిగారన్నారు. కరీంనగర్ నుండి దీక్ష చేయడానికి సిద్దిపేటకు బయలుదేరిన కేసీఆర్ ను అలుగునూరు వద్ద అరెస్ట్ చేసి ఖమ్మం అక్కడి నుండి నిమ్స్ కు తరలించారు.

హాస్పిటల్ లోనే 11 రోజుల పాటు ఆమరణ దీక్ష చేశారు.కేసీఆర్ దీక్షతో యూనివర్సిటీ విద్యార్థి లోకం, మేధావులు,ఉద్యోగులు తెలంగాణ సబ్బంద వర్గాలు తెలంగాణ ఉద్యమంలో




చురుగ్గా పాల్గొన్నాయని, కేసీఆర్ దీక్షా ఫలితంగానే డిసెంబర్ 9 న తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రకటన వచ్చిందని ఎమ్మెల్యే మాణిక్ రావు గుర్తు చేశారు. అందుకే రాష్ట్ర ఏర్పాటులో జరిగిన పరిణామాలను ప్రజల్లోకి తీసుకెళ్లడానికి ఈ నెల 29 న దీక్షా దివస్ కార్యక్రమాన్ని రాష్ట్రంలోని అన్ని జిల్లా కేంద్రాల్లో పెద్ద ఎత్తున నిర్వహించాలని బీఆర్ఎస్ పార్టీ ఆదేశించిందన్నారు. ప్రతి నియోజకవర్గం నుంచి సుమారు 500 పై చిలుకు కార్యకర్తలు ఆ రోజు కార్యక్రమానికి హాజరు కావాలని కోరారు. సీఎం రేవంత్ రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ బీఆర్ఎస్ పార్టీ ఇక ఉండదని, కనుమరుగైపోతుందని ఆవాకులు చెవాకులు పేలుతూ ఇష్టమున్నట్టు మాట్లాడుతున్నారని ప్రశాంత్ రెడ్డి మండి పడ్డారు. పైరవీకారులు, కాంట్రాక్టులు చేసుకునే వారు పార్టీ మారితే మాకు పెద్దగా నష్టమేమీ లేదని ఆయనన్నారు.

ప్రజా సమస్యలపై సైనికుల్లా పోరాడే బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలే ప్రజల పక్షాన పోరాడుతారన్నారు. వారే కాంగ్రెస్ పార్టీ భరతం పడుతారని ఎమ్మెల్యే తో పాటు చైర్మన్ అన్నారు. అధికారంలోకి వచ్చిన సంవత్సరం కాలంలోనే ఇంతలా ప్రజల చేత తిట్టించుకున్న నాయకుడు రేవంత్ రెడ్డి తప్పమరొకరు లేరన్నారు. కాంగ్రెస్ పార్టీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజల్లో పూర్తిగా నమ్మకం కోల్పోయారని ఆయనన్నారు

ఈ కార్యక్రమంలో మాజి మార్కెట్ చైర్మన్ గుండప్ప ,మాజి ఆత్మ చైర్మన్ విజయ్ కుమార్ ,జహీరాబాద్ మండల పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ, కొహీర్ మండల పార్టీ అధ్యక్షులు నర్సింలు , ఝూరసంఘం మండల పార్టీ అధ్యక్షులు వెంకటేశం , మోగుడంపల్లి మండల పార్టీ అధ్యక్షులు సంజీవ్ రెడ్డి,పాక్స్ చైర్మన్ లు స్రవంతి అరవింద్ రెడ్డి,మచ్చేందర్ ,

నియోజకవర్గా బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అనుబంధ సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## మలి దశ తెలంగాణ ఉద్యమాన్ని కీలక మలుపు తిప్పిన రోజుగా దీక్షా దివాస్



– మాజీ కౌన్సిలర్ ఎస్.వెంకటేష్

రంగారెడ్డి /రాజేంద్రనగర్/ గండిపేట్/ నవంబర్ 29/ అక్షరం న్యూస్ : మలి దశ తెలంగాణ ఉద్యమాన్ని కీలక మలుపుతిప్పిన రోజుగా దీక్షా దివాస్ నిలుస్తుందని మాజీ కౌన్సిలర్ ఎస్.వెంకటేష్ అన్నారు. కేసీఆర్ ఆమరణ దీక్షకు పూనుకున్న సందర్భాన్ని పురస్కరించుకుని మైలార్ దేవ్ పల్లి చౌరస్తాలో డివిజన్ యువజన విభాగం అధ్యక్షుడు అక్కెం రాఘవేందర్ యాదవ్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ దీక్షా దివస్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. దీక్ష దివాస్ కార్యక్రమంలో భాగంగా పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటానికి పార్టీ నాయకులు, కార్యకర్తలు క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును డిమాండ్ చేస్తూ తొమ్మిది సంవత్సరాలుగా సాగుతున్న ఉద్యమంలో పెను కదలిక తీసుకవచ్చి గుణాత్మక దశకు చేర్చడానికి కేసీఆర్ నడుం కట్టారని తెలిపారు. తెలంగాణ వచ్చుడో.. కేసీఆర్ సచ్చుడో.. అన్న నినాదంతో ఆమరణ దీక్ష పూనారని తెలిపారు. తెలంగాణ కోసం కేసీఆర్ ఆ రోజు ప్రాణత్యాగానికి కూడా వెనుకాడలేదని.. ఆయన గొప్పతనాన్ని భవిష్యత్ తరాలకు తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో నోముల రాము యాదవ్, రాజేష్ యాదవ్, రమేష్ ముదిరాజ్, మైసి రెడ్డి, సురేష్ ముదిరాజ్, యాదగిరి, భాస్కర్ నేత , మంచర్ల చిరంజీవి, జగన్ ముదిరాజ్, తదితరులు పాల్గొన్నారు.

## కేసీఆర్ స్ఫూర్తితోనే తెలంగాణ సాధనలో ముందడుగు వేసాం.

- సింగరేణిలో ఆంధ్రా వాళ్ల పెత్తనం భరించాం.
- స్కాం ల కాంగ్రెస్ ప్రభుత్వానికి చరమగీతం పాడాలి.
- కేసిఆర్ నాయకత్వంలోమే బంగారు తెలంగాణ నిర్మాణం.
- టిబిజికెఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాపు కృష్ణ.




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ కొత్తగూడెం/ 29 నవంబర్ /అక్షరం న్యూస్ : కేసిఆర్ ఇచ్చిన స్పూర్తితో తెలంగాణ సాధనలో అడుగులు వేశామని, సింగరేణిలో ఆంధ్రా వాళ్ల పెత్తనం భరించామని, ఉద్యమాన్ని ఉధృతం చేయాలని చూస్తున్న తరుణంలో ఆంధ్రా వాళ్ల దాడులు చేశారని, స్కాం ల కాంగ్రెస్ ప్రభుత్వానికి చరమగీతం పాడాలని, కేసిఆర్ నాయకత్వంలోమే బంగారు తెలంగాణ నిర్మాణం సాధ్యమని టిబిజికెఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాపు కృష్ణ అన్నారు. కొత్తగూడెం బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో పార్టీ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు అధ్యక్షతన దీక్షా దివస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాజ్యసభ సభ్యులు, దిక్షా దివస్ ఇన్చార్జి వద్దిరాజు రవిచంద్ర, మాజీ మంత్రి వనమావెంకటేశ్వరరావు, దింఎఇగాల రాజేందర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాపు కృష్ణ మాట్లాడుతూ.. సింగరేణి ఉద్యోగిగా ఉద్యమానికి వెనుక నుండి ప్రోత్సాహం ఇచ్చేవాడినని, సింగరేణి లో ఆంధ్రా వాళ్లకు మంచి పోస్టులు వెట్టిచాకిరి పనుల్లో తెలంగాణ ప్రాంతానికి చెందిన వారిని ఉంచే వారని అన్నారు. 2003లో టిబిజికెఎస్ యూనియన్ ఏర్పాటు చేయడం జరిగిందని, ఆ నాడు జరిగిన ఎన్నికలలో 9000 వేల ఓట్లు సాధించడం జరిగిందని, 2004లో సొసైటీ ఎన్నికలలో ఆవునూరి సంజీవరావు గెలవడం జరిగిందని గుర్తు చేశారు. పదిహేను ఏండ్ల కిందట నవంబర్29న సిద్ధిపేటలో ధర్నా చేపట్టి అరెస్టు చేసి ఖమ్మం తీసుకొస్తే వెళ్లి కలిశామని, తెలంగాణ వచ్చుడో కేసిఆర్ సచ్చుడో అని సాగిన పోరాటంలో కేసిఆర్ ఇచ్చిన స్పూర్తితో ఉద్యమంలో పాల్గొనడం జరిగిందన్నారు. సకలజనుల సమ్మెలో 38 రోజులు పాటు కార్మికులు 10మంది మాత్రమే పాల్గొనేవాళ్లమని, మమ్మల్ని చూసి హేళన చేసే వారని, అనంతరం ఇతర కార్మికులు సైతం పాల్గొని తెలంగాణ సాధనలో భాగస్వాములయ్యారని తెలిపారు. తెలంగాణ సాధనతో పాటుబంగారు భవిష్యత్తు నిర్మించుకున్నామని, మాటల గారడీతో పాలన చేపట్టిన కాంగ్రెస్ స్కాంలు, దందాలు చందాలకు మారుపేరుగా నిలిచిందని, మళ్లీ కేసిఆర్ సిఎం కావాలని తెలంగాణ ప్రజలు కోరుకుంటున్నారని కాపు కృష్ణ పేర్కొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చూపిన తెగువ మరువలేనిది

**- మణికొండ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు సీతారాం ధూళిపాళ**



రంగారెడ్డి /రాజేంద్రనగర్/ గండిపేట్/ నవంబర్ 29/ అక్షరం న్యూస్ : తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చూపిన తెగువ మరువలేనిదని మణికొండ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు సీతారాం ధూళిపాళ అన్నారు. నవంబర్ 29 వ తేదీకి చరిత్రలో ప్రత్యేక గుర్తింపు ఉందని వివరించారు. రాష్ట్ర సాధనలో నాటి టీఆర్ ఎస్ పార్టీ చరిత్రలో నిలిచిపోతుందని వ్యాఖ్యానించారు. మణికొండ భారత రాష్ట్ర సమితి గుట్టమీది నరేందర్, విఠల్ ల ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ గత 2009 సంవత్సరం నవంబర్ 29 వ తేదీన రాష్ట్రం కోసం ఆమరణ దీక్ష చేపట్టడాన్ని గుర్తు చేసుకుంటూ బీఆర్ ఎస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. అందులో భాగంగా పుప్పాలగూడ ఎల్ఐసీ కాలనీ, మణికొండ ఆంధ్ర బ్యాంకు సర్కిల్ వద్ద సంగం శ్రీకాంత్ ఆధ్వర్యంలో, పైప్ లైన్ రోడ్డులో గల లాలమ్మ గార్డెన్ సమీపంలో బుద్దోల్ బాబు ఆధ్వర్యంలో, నెక్నాంపూర్ ప్రభుత్వ పాఠశాల వద్ద కందాడ ప్రవీణ్ కుమార్ ల ఆధ్వర్యంలో జెండాలను సీతారాం ధూళిపాళ హాజరై ఆవిష్కరించారు. అనంతరం పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కుంభగళ్ళ ధనరాజ్ అల్పాహారాన్ని అందించారు. ఈ సందర్భంగా సీతారాం ధూళిపాళ మాట్లాడుతూ.. ఆరు దశాబ్దాల పాటు తెలంగాణను నాటి పాలకులు నిర్వీర్యం చేశారని గుర్తుచేశారు. తెలంగాణ చరిత్రను మలుపు తిప్పడానికి 2009 నవంబర్ 29 న ఉద్యమ నేత, తెలంగాణ మొదటి ముఖ్య మంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు ఎంతో కష్టనష్టాలను ఓర్చి రాష్ట్రాన్ని సాధించారని గుర్తు చేశారు. ప్రస్తుత కాంగ్రెస్ పాలనలో ప్రజలు ఎదుర్కుంటున్న విపరీత పరిస్థితిని దృష్టిలో పెట్టుకొని దీక్షా దివస్ ను స్ఫూర్తిగా తీసుకొని గులాబీ సైన్యం సమన్వయం చేసుకొని పని చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ నవీన్ కుమార్, మహిళా అధ్యక్షురాలు రూపారెడ్డి, సీనియర్ నాయకులు ముత్తాంగి లక్ష్మయ్య, అందె లక్ష్మణ్ రావు, బొమ్ము ఉపేంద్రనాధ్ రెడ్డి, యాలల కిరణ్, రామసుబ్బారెడ్డి, మల్లేష్, రాజేంద్ర ప్రసాద్, విజయ లక్ష్మి, నాయుడు, షేక్ ఆరిఫ్, గణేష్, శ్రీకర్, బాబు, దిలీప్, బొడ్డు శ్రీధర్, మహేష్, శ్రీనివాస్, బాలాజీ, రేఖ, సుమ, నర్సింగ్ రావు, కృపాకర్, కరుణాకర్, మొనేశ్, తిరుపతి, ఎల్లస్వామి, ఉసేన్, గట్టు చంద్రశేఖర్, గోపి సాగర్, సంగం ప్రశాంత్, బాలకృష్ణ, రాజు, చారి తదితరులు పాల్గొన్నారు.

## సెప్టిక్ ట్యాంకు, పార్కు పరిరక్షణకు చర్యలు తీసుకోవాలని రోడ్డెక్కిన శ్రీ వెంకటేశ్వర కాలనీవాసుల



రంగారెడ్డి /రాజేంద్రనగర్/ గండిపేట్/ నవంబర్ 29/ అక్షరం న్యూస్ : మణికొండ మున్సిపాలిటీ పరిధిలోని శ్రీ వెంకటేశ్వర కాలనీలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కాలనీవాసులు రోడ్డెక్కారు. సెప్టిక్ ట్యాంక్, పార్కు పరిరక్షణపై చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు అధికారులను డిమాండ్‌చేశారు. ఈ మేరకు వారు శుక్రవారం నిరసనను తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మణికొండ మున్సిపాలిటీ పరిధిలోని శ్రీ వెంకటేశ్వర కాలనీ సర్వే నెంబర్ 22/పి, 23, 24, 25, 26 లలోని ప్లాట్ నెంబర్ 336, 337 లలోని 527 గజాల స్థలంలో సెప్టిక్ ట్యాంక్, పార్కును ఆక్రమించి, మున్సిపాలిటీ డోర్ నెంబర్లు కేటాయించారని వివరించారు. మున్సిపాలిటీ పరిధిలోని డోర్ నెంబర్ 6-1-336, 6-1-337 కేటాయించడం పట్ల కాలనీ వాసులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ ఈ నిర్మాణాలకు అనుమతిని ఇచ్చిందన్నారు. అయితే, ఈ ప్రక్రియలో ఇరిగేషన్ ఈఈ బన్సీలాల్ సింగ్ చేసిన తప్పుడు నివేదిక ఆధారంగా పందన్ వాగు నాలాని 10 మీటర్ల వెడల్పు, 2 మీటర్ల బఫర్ జోన్‌గా చూపించారన్నారు. కానీ, మరో సర్వే నివేదికలో అదే నాలాను 27.1 మీటర్ల వెడల్పు, 9 మీటర్ల బఫర్ జోన్‌గా చూపారన్నారు. జీవో నెంబర్ 168 (2012) ప్రకారం 9 మీటర్ల బఫర్ జోన్ తప్పనిసరి అని వ్యాఖ్యానించారు. హెచ్ఎండీఏ తప్పుడు నివేదిక ఆధారంగా ఇచ్చిన అనుమతిని తక్షణమే రద్దు చేయాలన్నారు. కాలనీలోని పార్క్, సెప్టిక్ ట్యాంక్ స్థలాలను రక్షించేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలన్నారు. హైడ్రా ఈ సమస్యపై స్పందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు ఉపేంద్రనాథ్‌రెడ్డి, సందీప్, జస్వంత్, అష్రఫ్ అహ్సాన్, నాగరాజు, మల్లికార్జున్‌రెడ్డి, స్వప్న, సుజాత,రాధిక, పారిజాత, అనిత, నర్సింహ్మారెడ్డి, నరసింహులు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఏఐటియుసి యూనియన్ పై మండుపడ్డ సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులు.

కొండంత రాగం తీసి ఇదేమిటి ఇలా చేశారు.

గుర్తింపు సంఘం ఏఐటియుసి స్ట్రక్చలర్ సమావేశంపై సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల హక్కుల పరిరక్షణ సంఘం అధ్యక్షులు రాసూరి శంకర్ తీవ్ర విమర్శ.



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా /రుద్రంపూర్ /29 నవంబర్ /అక్షరం న్యూస్: కొండంత రాగం తీసి ఇదేమిటి ఇలా చేశారు అంటూ యాజమాన్యంతో గుర్తింపు సంఘం ఏఐటియుసి స్ట్రక్చలర్ జరిగిందని సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల హక్కుల పరిరక్షణ సంఘం అధ్యక్షులు రాసూరి శంకర్ విమర్శించారు . శుక్రవారం నాడు కొత్తగూడెంలో జరిగిన సింగరేణి సివిల్ వాటర్ సప్లై కాంట్రాక్ట్ కార్మికులతో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాలుగు సంవత్సరాల నుంచి కార్మికులు ఎంతో ఉత్కంఠగా ఎంతో ఎదురుచూస్తున్నటు వంటి కాంట్రాక్ట్ కార్మికులకి తిరిగి వారికి అన్యాయం జరిగే విధంగానే తూతూ మంత్రంగానే సింగరేణి డైరెక్టర్ లెవెల్ స్ట్రక్చర్ సమావేశం జరిగిందని కొండంత రాగం తీసి పిచ్చిగుంట్ల పాట పాడినట్లుగా ఉందని ఆయన ఆరోపించారు. గెలిచినటువంటి యూనియన్ స్థానిక ఎమ్మెల్యే సిపిఐ ఎమ్మెల్యే కూనవేని సాంబశివరావు గారు ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి రాష్ట్ర సిపిఐ అధ్యక్షులు అయినటువంటి సాంబశివ గారు కనీసం సింగరేణిలో పనిచేస్తున్న 32,000 మంది కాంటాక్ట్ కార్మికుల భవిష్యత్తుని తెలిసిన గాని ఈ స్ట్రక్చర్ మీటింగ్లో ఎలాంటి చర్చను లేవనెత్తుకపోవటం చాలా బాధాకరమని ఆయన వాపోయారు. ఇప్పటికైనా సింగరేణి వ్యాప్తంగా ఉన్నటువంటి కాంట్రాక్ట్ కార్మికులు ఎవరో వస్తారు ఏదో చూస్తారు అని ఎదురు చూడ ఐకమత్యంతో అందరూ ఏకమై మన సమస్యలను మనమే పరిష్కరించుకుందాం అని ఆయన కాంట్రాక్ట్ కార్మికులకు పిలుపునిచ్చా.రాబోయే రోజులలో కార్మికులందరినీ ఏకం చేసి 22 జీవో ఉద్యోగ భద్రత, ఐ ఎస్ ఐ వైద్యం, విద్య వీటన్నింటి మీద పోరుబాట పట్టే సమయం ఆసన్నమైందని కార్మికులనుద్దేశించి ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రధాన కార్యదర్శి మేడిపల్లి కరుణాకర్,కొత్తగూడెం ఏరియా ఉపాధ్యక్షులు గూడలి యాకయ్య, కోశాధికారి అనిల్, సంఘం బాధ్యులు భాష బోయిన రవికుమార్, పెద్ద ఎత్తున కాంట్రాక్ట్ కార్మికులు పాల్గొన్నారు.

# ఒక ఉద్యమకారుని భార్యకు దక్కిన గౌరవమే మున్సిపల్ చైర్ పర్సన్ పదవి

కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు బిఆర్ఎస్ పెద్దపీట.

కేటిఆర్ సారధ్యంలో మున్సిపాలిటీకుమహర్దశ.

కేసిఆర్ తోనే బంగారు తెలంగాణ సాధ్యం.

రేవంత్ రెడ్డిది గద్దె కింద ఒక మాట.. గద్దెనెక్కినాక ఒక మాట..

అమలు కానీ హామీలను నమ్మి మోసపోయునం..

మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి.




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ కొత్తగూడెం /29 నవంబర్/ అక్షరం న్యూస్: తెలంగాణ రాష్ట్ర సాధనలో సింగరేణి ప్రాంతంలో ఆంధ్రా పాలకులకు ఎదురొడ్డి నిలబడిన ఒక ఉద్యమకారుని భార్యకు దక్కిన గౌరవమే చైర్ పర్సన్ పదవి అని, కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు బిఆర్ఎస్ పెద్దపీట వేస్తుందని, కేటిఆర్ సారధ్యంలో మున్సిపాలిటీలకు మహర్దశ కల్పించారని, కేసిఆర్ తోనే బంగారు తెలంగాణ సాధ్యమని, రేవంత్ రెడ్డిది గద్దె కింద ఒక మాట.. గద్దెనెక్కినాక ఒక మాట.. ఉందని, అమలు కానీ హామీలను నమ్మి మోసపోయునమని, రాబోవు కాలంలో దీక్షా దివస్ స్ఫూర్తితో మరింత ఉద్యమాలు చేపట్టాలని మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి అన్నారు. కొత్తగూడెం బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో పార్టీ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు అధ్యక్షతన దీక్షా దివస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాజ్యసభ సభ్యులు, దిక్షా దివస్ ఇన్చార్జి వద్దిరాజు రవిచంద్ర, మాజీ మంత్రి వనమావెంకటేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యేలు బానోత్ హరిప్రియా నాయక్, మెచ్చా నాగేశ్వరరావు, దిండిగాల రాజేందర్, భద్రాచలం ఇన్చార్జి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాపు సీతాలక్ష్మి మాట్లాడుతూ... 420 హామీలతో గద్దెనక్కిన రేవంత్ రెడ్డి కేవలం రెండే రెండు హామీలు అమలు చేసి తెలంగాణ ప్రజలనుమోసం చేశారని విమర్శించారు. ఉచిత బస్సు పెట్టి ఇంట్లో ఉన్న మహిళలను బస్సుల్లో అల్లం వెల్లుల్లి పొట్టు తీసుకోవడానికి, సరదా కబుర్లు చెప్పుకోవడానికి ఉపయోగపడేలా మార్చారని, కళ్యాణ లక్ష్మితో పాటు తులం బంగారం ఇస్తామని చెప్పి ఉన్న పథకాలను ఎత్తేశారని అన్నారు. ఉచిత విద్యుత్ పేరుతో నాలుగు నెలలకు కలిపి వేలల్లో వసూలు చేస్తున్నారని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ హయాంలో కేటిఆర్ సారధ్యంలో మునుపెన్నడూ లేని అభివృద్ధి చేసుకోవడం జరిగిందన్నారు. నేడు కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో మున్సిపల్ ఉద్యోగులకు జీతాలు ఇచ్చే పరిస్థితి లేదన్నారు. పదవుల కోసం పార్టీ మారిన నాయకులు కాంగ్రెస్ పార్టీ విధానాలతో తలలుఎక్కడ పెట్టుకోవాలో తెలియడం లేదని, జై తెలంగాణ అని నినాదం ఇస్తే నోరు మెదపలేని దుస్థితి వచ్చిందన్నారు. కాంగ్రెస్ పార్టీ రాగానే తనపై అవిశ్వాసం పెట్టి పైశాచిక ఆనందం పొందారని, ముగ్గురు మంత్రులు ఉండి కూడా అవిశ్వాసంతో ఏమీ చేయలేకపోయారని, ఉద్యమ నాయకుని భార్యగా ఇలాంటి కుటిల ప్రయత్నాలకు భయపడలేదన్నారు. ఉద్యమ సమయంలో ఎన్నో సందర్భాలలో ఉద్యమకారులకు భోజనాలు వండి పెట్టిన రోజులు మరచిపోలేనివని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ పనితీరు తెలంగాణలో తేటతెల్లం అయ్యిందని, రాబోవు కాలం బిఆర్ఎస్ పార్టీదేనని, కష్టపడి పనిచేసే కార్యకర్తలకు పెద్దపీట వేస్తుందని, రాబోయే రోజుల్లో ముఖ్యమంత్రిగా కేసిఆర్ కానున్నారని తెలిపారు. అబద్ధపు హామీలకు చరమగీతం పాడడం ఖాయమన్నారు.

# పేదలలో అత్యంత పేదలకు మాత్రమే డబల్ బెడ్ రూమ్ ఇల్లు అందాలి.

జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ కొత్తగూడెం/ 29 నవంబర్/ అక్షరం న్యూస్ : పేదలలో అత్యంత నిరుపేదలకు మాత్రమే డబుల్ బెడ్ రూమ్ ఇల్లు మంజూరు అవ్వాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. శుక్రవారం డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక, సమగ్ర కుటుంబ సర్వే డేటా ఎంట్రీ మరియు జిల్లాలో నెలకొన్న భూ సమస్యలపై ఆర్డీవోలు, జిల్లా అధికారులు మరియు జిల్లాలోని అందరు తాసిల్దారుల తో జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే డేటా ఎంట్రీ వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. కొత్తగూడెం లక్ష్మీదేవి పల్లి, పాల్వంచ, అశ్వరావుపేట, చర్ల మండలాల్లో డేటా ఎంట్రీ పురోగతిపై అసహనం వ్యక్తం చేశారు. కరకగూడెం మరియు చర్ల మండలాలు ఆరు మూల ప్రాంతాల్లో ఉండటం, విద్యుత్ అంతరాయం, నెట్వర్క్ సమస్య మరియు డేటా ఎంట్రీ ఆపరేటర్లు కొరత ఉన్నందువలన బూర్గంపాడు మండలం డేటా ఎంట్రీ ప్రక్రియ పూర్తి అయిన తర్వాత కరకగూడెం మరియు చర్ల మండలం డేటా ఎంట్రీ ప్రక్రియను చేపట్టాలని, భద్రాచలం ఆర్డీవో ని పర్యవేక్షించాల్సిందిగా ఆదేశించారు.

జిల్లాలో పూర్తి అయిన డబల్ బెడ్ రూమ్ ఇళ్లకు లబ్ధిదారులు ఎంపిక కు తాసిల్దారులు అందరూ క్షేత్రస్థాయిలో అన్ని గ్రామాలలో పర్యటించి పేదలలో అత్యంత పేద వాళ్లకు మాత్రమే లబ్ధి చేకూరేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పిల్లలతో జీవనం సాగిస్తున్న ఒంటరి మహిళలు, వితంతువులు, గుడిసెలలో జీవనం సాగిస్తున్న వారిని గుర్తించాలన్నారు. తాసిల్దారులందరూ ఈరోజు తమ పరిధిలోడికి వచ్చిన దరఖాస్తులను ప్రత్యక్షంగా తనిఖీ చేసి, పేదవారిని గుర్తించి నివేదికలు అందజేయాలని ఆదేశించారు. తాసిల్దారులు గుర్తించిన పేదవారిని ఆర్డీవోలు క్షేత్రస్థాయిలో విచారించి తుది జాబితా సిద్ధం చేయాలని కొత్తగూడెం మరియు భద్రాచలం ఆర్డీవో లను ఆదేశించారు.లబ్ధిదారుల ఎంపికలో అధికారులు మరియు ఉద్యోగస్తులు ఎటువంటి పైరవీలు లేదా అవకతవకలకు పాల్పడిన ఉపేక్షించేది లేదు అని కలెక్టర్ హెచ్చరించారు. జిల్లాలో ఎవరైనా గిరిజనేతరులకి విభజన పేరుతో పట్టా మార్పు లేదా భూమి అమ్మకానికి అధికారులు సహాయం చేస్తే వారిని సస్పెండ్ చేయడంతో పాటు వారి మీద క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని అధికారులను కలెక్టర్ హెచ్చరించారు.

# మహిళలు, పిల్లల సంక్షేమానికి శుక్రవారం సభ





**ప్లాస్టిక్ నిషేధాన్ని ఈ సభ ద్వారా ప్రచారం చేయాలి**

**రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్**

కరీంనగర్/ చిగురుమామిడి/ నవంబర్ 29(అక్షరం న్యూస్)

కరీంనగర్ జిల్లాలోని అంగన్వాడీ కేంద్రాల పరిధిలో ప్రతి శుక్రవారం నిర్వహిస్తున్న శుక్రవారం సభ మహిళలు, పిల్లల సంక్షేమానికి ఎంతో దోహదపడుతోందని రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. చిగురు మామిడి మండల కేంద్రంలో నూతన అంగన్వాడి భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసిన మంత్రి గ్రామపంచాయతీ ఆవరణలో జిల్లా యంత్రాంగం ఏర్పాటు చేసిన శుక్రవారం సభ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా అంగన్ వాడీ పిల్లలకు యూనిఫాం పంపిణీ చేశారు. బాల్య వివాహ ముక్త భారత్ పోస్టర్ ఆవిష్కరించారు. గర్భిణీలకు సీమంతం కార్యక్రమాన్ని నిర్వహించారు.అనంతరం మాట్లాడుతూ ప్రతి మహిళా తన ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని అప్పుడే కుటుంబం ఆరోగ్యంగా ఉంటుందని అన్నారు. గర్భిణీ, బాలింతల ఆరోగ్యం పట్ల శుక్రవారం సభలో చక్కటి అవగాహన కల్పిస్తున్నారని తెలిపారు. మహిళా సమస్యల పరిష్కారానికి ఈ సభ వేదికగా నిలుస్తోందని అన్నారు. ప్లాస్టిక్ నియంత్రించాలని నినాదాన్ని కూడా శుక్రవారం సభ ద్వారా ప్రజల్లోకి తీసుకెళ్లాలని జిల్లా కలెక్టర్ ను కోరారు. ప్రతి గ్రామంలో స్టీల్ ప్లాంట్ ఏర్పాటు చేయడం ద్వారా ప్లాస్టిక్ వినియోగానికి చెక్ పెడతామని తెలిపారు.జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ గ్రామస్థాయిలో అధికారులందరి సమన్వయంతో గత ఆరు నెలలుగా ఈ శుక్రవారం సభ నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ సభ ద్వారా గర్భిణీలు, బాలింతలు చిన్నారులు తీసుకోవాల్సిన ఆహారాన్ని సూచిస్తారని తెలిపారు. పిల్లలు ఎత్తుకు తగిన బరువు ఉండేలా అంగన్వాడి, ఆరోగ్యశాఖ సిబ్బంది ఎప్పటికప్పుడు సమన్వయంతో తల్లులకు తగు సూచనలు ఇస్తారని తెలిపారు. ఆరోగ్య మహిళ కార్యక్రమం ద్వారా మహిళలకు సుమారు రూ.50 వేలు ఖర్చయే 60 రకాల పరీక్షలను ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో నిర్వహిస్తున్నామని తెలిపారు. దీనివల్ల ప్రమాదకరమైన వ్యాధులను ముందే గుర్తించి నివారించవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, ఆర్డీవో మహేశ్వర్, హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుపతి రెడ్డి, తహసిల్దార్ రమేష్, ఎంపీడీవో మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.

# కేర్ టేకర్ పోస్ట్ కుదరఖాస్తుల ఆహ్వానం

కరీంనగర్ /చిగురుమామిడి/ నవంబర్ 29 (అక్షరం న్యూస్)

చిగురు మామిడి మండలంలోని తెలంగాణ మోడల్ స్కూల్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బాలికల వసతి గృహంలో కేర్ టేకర్ (అవుట్ సోర్సింగ్) పోస్టు మండలానికి చెందిన మహిళా అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని మండల విద్యాధికారి వి.పావని ఒక ప్రకటనలో తెలిపారు. డిగ్రీ, బీఈడీ లేదా డీఈడీ ఉత్తీర్ణతతో పాటు 25 నుంచి 45 ఏండ్లలోపు పాటు వయసుగల వారు అర్హులని పేర్కొన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ అభ్యర్థులకు 5 సంవత్సరాల మినహాయింపు ఉంటుందని తెలిపారు. ఆసక్తి, అర్హత గల అభ్యర్థులు ఆధార్ కార్డు జిరాక్స్, బయోడేటా ఫామ్, విద్యార్హతల ధ్రువీకరణ పత్రాల జిరాక్స్ లు డిసెంబర్ 3వ తేదీ సాయంత్రం 5 గంటల్లోపు మండల వనరుల కేంద్రం లో సంప్రదించాలని కోరారు. ఎంపి కైన వారికి నెలకు వేతనం రూ. 12,500 అందుతుందని వారు తెలిపారు.

# నాణ్యమైన ఆహారాన్ని విద్యార్థులకు అందించాలి..... స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ



**తేమ శాతం రాగానే ధాన్యం కొనుగోలు చేయాలి...**

**ఇందిరా మహిళా శక్తి యూనిట్ లు లాభ సాటిగా నడిచేలా చర్యలు...**

**కామేపల్లి మండలంలో విస్తృతంగా పర్యటించిన అదనపు కలెక్టర్**

ఖమ్మం/ తల్లాడ నవంబర్ 29 (అక్షరంన్యూస్)

ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు మధ్యాహ్న భోజనం క్రింద నాణ్యమైన ఆహారం అందించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ అన్నారు.

శుక్రవారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, కామేపల్లి మండలంలో విస్తృతంగా పర్యటించారు. కామేపల్లి మండలంలోని ముచ్చెర్ల, కొత్తలింగాల గ్రామాల్లో ఇందిరా మహిళా శక్తి క్రింద ఏర్పాటు చేసిన నూడుల్స్ తయారీ, పౌల్ట్రీ, పండ్లకు సంబంధించిన మొదలగు యూనిట్లు, సింగరేణి గ్రామ పంచాయతీలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రంను, జడ్పీ హెచ్ఎస్ స్కూల్ ను అదనపు కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం క్రింద గ్రామాలలో ఏర్పాటు చేసిన వ్యాపార యూనిట్లు లాభసాటిగా నడిచే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. మహిళలు తయారు చేసే నూడుల్స్, పౌల్ట్రీ మొదలగు అంశాలకు మంచి మార్కెట్ ఉండే విధంగా చూడాలని అన్నారు. సింగరేణి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణం, స్టోర్ రూమ్ లను తనిఖీ చేసిన అదనపు కలెక్టర్ పిల్లలతో కలిసి మధ్యాహ్న భోజనం స్వీకరించారు. విద్యార్థులకు అందించే ఆహారంలో నాణ్యమైన పదార్థాలు మాత్రమే వాడాలని అధికారులను ఆదేశించారు. మధ్యాహ్న భోజనం క్రింద పిల్లలకు అందించే ఆహారం నాణ్యతతో ఉండాలని, పాఠశాలకు సరుకులు వచ్చే సమయంలో నాణ్యతను పరిశీలించి స్వీకరించాలని అదనపు కలెక్టర్ అధికారులకు తెలిపారు. పిల్లలకు అందించే ఆహారం పట్ల అప్రమత్తంగా ఉండాలని ఎటువంటి పొరపాట్లు జరగడానికి వీలు లేదనీ స్పష్టం చేశారు. కొనుగోలు కేంద్రాలకు వచ్చే ధాన్యం నాణ్యతను నిరంతరం పరిశీలించాలని, ధాన్యం తేమ శాతం రాగానే వెంటనే కొనుగోలు చేసి, సెంటర్ కు కేటాయించిన రైస్ మిల్లులకు త్వరితగతిన తరలించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వంద శాతం కొనుగోలు చేసిన ధాన్యం వివరాల ట్యాబ్ ఎంట్రీ పూర్తి చేయాలని, రైస్ మిల్లుల వద్ద ఎటువంటి కోతలు లేకుండా చూడాలని అన్నారు. ఈ పర్యటనలో సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# దీక్ష దివస్ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే: జాజాల సురేందర్




కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/నవంబర్29/అక్షరంన్యూస్: కామారెడ్డి జిల్లా కేంద్రంలో ఏర్పాటుచేసినదీక్షాదివస్ కార్యక్రమానికి శుక్రవారంఎల్లారెడ్డి నియోజకవర్గ మాజీ ఎ మ్మెల్యే జాజాల సురేందర్ హాజరయ్యారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తా ను ఉద్యమంలో పాల్గొన్న రోజులను స్మరిం చుకుంటూ గులాబీ కుటుంబ సభ్యులను చైతన్య పరుస్తూ ప్రసంగించారు ఈ కార్యక్ర మానికి నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ నా యకులు కార్యకర్తలు హాజరయ్యారు

# చదువుతో పాటు క్రీడలకు ప్రాధాన్యత ఇవ్వాలి....



జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

ఖమ్మం /తల్లాడ నవంబర్ 29 (అక్షరంన్యూస్)

విద్యార్థులు చదువుతో పాటు క్రీడలకు ప్రాధాన్యత ఇవ్వాలని, క్రీడలతో శారీరక, మానసిక ఉల్లాసం కల్గుతుందని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. తెలంగాణ స్టేట్ పుట్ బాల్ సబ్ జూనియర్, సీనియర్ బాలికల పోటీలలో పాల్గొన్న మెడల్ విజేతలకు శుక్రవారం కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ అభినందించారు. 40 ట్రాక్ సూట్స్ లను క్రీడాకారులకు అందజేశారు. క్రీడల్లో రాణించేందుకు అన్ని విధాల సహకారం అందించనున్నట్లు కలెక్టర్ అన్నారు. ఈ సందర్భంగా పిఇటి కె. ఆదర్శ్, తదితరులు ఉన్నారు.

# రుద్రహెూమంలో పాల్గొన్న ఎమ్మెల్యే:మదన్ మోహన్ రావు



కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/ నవంబర్ 29/అక్షరంన్యూస్: ఎల్లారెడ్డి డివిజన్ నాగిరెడ్డి పేట మండలకేంద్రం తాండూర్ గ్రామంలోని శ్రీ త్రిలింగరామేశ్వర స్వామివారి రుద్రయాగ మహెూత్సవ కార్యక్రమానికి ఎల్లారెడ్డి నియోజకవర్గఎమ్మెల్యే మదన్ మోహన్ రావు శు క్రవారం హాజరై ప్రత్యేక పూజలునిర్వహించా రుఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వామివారి ఆశీస్సులు నియోజకవర్గప్రజలపై ఎల్లప్పుడుఉండాలని కోరుకున్నట్లుఆయన తెలిపారుఈకార్యక్రమంలో ఆయనతోపాటుఎల్లారెడ్డిఆర్ డిఓమన్నె ప్రభాకర్ గ్రామ స్తులుభక్తులుతదితరులు పాల్గొన్నారు

## చొప్పదండి పీఏసీఎస్ ద్వారా మహిళలకు కుట్టు మిషిన్లు పంపిణీ



చొప్పదండి /కరీంనగర్,నవంబర్ 29 (అక్షరం న్యూస్ )
ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లిమిటెడ్ చొప్పదండి లో క్రిబ్ కో ఎరువుల కంపెనీ వారు మూడు కుట్టుమిషన్లను ఉచితంగా పంపిణీ చేసారు.

సొసైటీ అధ్యక్షులు వెల్మ మల్లారెడ్డి, క్రిబ్ కో జిల్లా మేనేజర్ ప్రేమ్ తేజ నాయుడు లు ముగ్గురు మహిళలకు కుట్టు మిషన్లను అందజేశారు. ఈ సందర్భంగా సంఘ అధ్యక్షులు వెల్మ మల్లారెడ్డి మాట్లాడుతూ క్రిప్కో కంపెనీ వారు మన సహకార సంఘాన్ని దత్తత తీసుకోవడం జరిగిందని, దీనిలో భాగంగానే శుక్రవారం రోజు నిరుపేదలైన ముగ్గురు మహిళలకు ఉచితంగా కుట్టు మిషన్లు పంపిణీ చేశారని దానికి వారికి కృతజ్ఞతలు తెలిపారు. క్రిబ్ కో కంపెనీ కేవలం ఎరువులు అమ్మడమే కాకుండా సామాజిక కార్యక్రమాలు కూడా చేస్తుందని తెలిపారు.మన సొసైటీ ఇదివరకే 25 వేల రూపాయల విలువగల వాటర్ కూలర్, 50 వేల రూపాయల విలువగల కుర్చీలు, ఇంతకుముందు పశువులకు హెల్త్ క్యాంపులు, రైతులకు కూడా హెల్త్ క్యాంపులు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారని తెలిపారు.రైతులు కూడా క్రిబ్ కో ఎరువులను వాడాలని వాటిద్వారా కంపెనీకి వచ్చిన లాభాలు ఇలాంటి సామాజిక కార్యక్రమాలకు ఉపయోగిస్తారని దీనివల్ల మన డబ్బు తిరిగి మనకే చెందుతుందని తెలిపారు.

ఈ కార్యమంలో చొప్పదండి ప్రాథమిక సహకార సంఘం ఉపాధ్యక్షులు ముద్దం మహేష్ గౌడ్, సొసైటీ కార్యదర్శి కళ్లెం తిరుపతి రెడ్డి లు పాల్గొన్నారు

## వీరన్న బ్రహ్మోత్సవాలలోపే నూతన పాలకమండలి

**హాస్టళ్లను అధికారులు నిరంతరం పర్యవేక్షించాలి**

**త్వరలో మిగిలిన రైతులకు రైతు రుణమాఫీ**

**వీరన్నను దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్న మంత్రి పొన్నం**

**కొండపైకి మెట్ల మార్గం కోసం శంకుస్థాపన**



హనుమకొండ/భీమదేవరపల్లి/నవంబర్ 29(అక్షరం న్యూస్):
హాస్టళ్లను నిరంతరం పర్యవేక్షించాలని, అధికారులు విధిగా గురుకులాలను సందర్శించి సమస్యలు తెలుసుకోవాలని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. శుక్రవారం మాస శివరాత్రి సందర్భంగా మండలంలోని కొత్తకొండ వీరభద్రస్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కొండపై ఉన్న వీరభద్ర స్వామి పురాతన ఆలయానికి సుమారు రూ.10 లక్షలతో మెట్ల మార్గం నిర్మించేందుకు శంకుస్థాపన చేశారు. అనంతరం కొత్తకొండలో నూతన పల్లె దావఖానాను ప్రారంభించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామిని కోరుకున్నట్లు తెలిపారు. త్వరలో రూ.2 లక్షల లోపు రుణమాఫీ ఉన్న 4 లక్షల మందికి రైతు రుణమాఫీ చేసున్నట్లు తెలిపారు. ప్రభుత్వం ఇప్పటికే మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు రవాణా, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 కే గ్యాస్ అందిస్తున్నామన్నారు. నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక జరుగుతుందని, త్వరలోనే నూతన రేషన్ కార్డులు అందిస్తామన్నారు. రాష్ట్రంలో ఎక్కడ గురుకులాల్లో ఫుడ్ పాయిజన్ కాకుండా అధికారులు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

ఇప్పటికే స్థానిక అధికారులతో మండల, జిల్లా కమిటీలు ఏర్పాటు చేశామని చెప్పారు. దీక్ష దివాస్ పేరుతో బి.ఆర్.ఎస్ నిమ్మరసం తాగి దీక్ష విరమిస్తే, ఉస్మానియా విద్యార్థి లోకం ఉద్యమాన్ని లేవనెతిందన్నారు. ఈ దినం రాజకీయంగా విమర్శలు చేయనని, ఒక్కసారి ఆత్మ విమర్శ చేసుకోవాలన్నారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం సాధించడంలో అప్పటి తెలంగాణ ఎంపీలు కీలకపాత్ర పోషించారన్నారు. సోనియా గాంధీ లేకుంటే తెలంగాణ రాష్ట్రం ఏర్పడేది కాదని, సోనియా గాంధీ పట్ల రాజకీయ పార్టీలు కృతజ్ఞతతో ఉండాలన్నారు. తెలంగాణ రాష్ట్రంపై బిజెపి వివక్ష చూపుతోందని, కేంద్ర బడ్జెట్లో తెలంగాణకు మొండి చేయి చూపారన్నారు. ఇక్కడ వరదలు వచ్చి రూ.10 వేలకోట్ల తీవ్ర నష్టం వాటిలితే, ముష్టి రూ.400 కోట్లు ఇచ్చారని మండిపడ్డారు. తెలంగాణ రాష్ట్రంలో ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ ప్రభుత్వ ఉద్యోగులందరికీ ఒకటవ తేదీనే జీతాలు అందిస్తున్నామన్నారు. కుల గణన సర్వే దాదాపు పూర్తయిందని, ఆన్లైన్ ప్రాసెస్ జరుగుతుందన్నారు. ఎక్కడైనా కుల గణన పెండింగ్ ఉంటే స్పెషల్ డ్రైవ్ పెడతామన్నారు. త్వరలో కొత్త కొండ ఆలయ పాలకమండలిని నియమిస్తామని, జనవరిలో వచ్చే వీరభద్ర స్వామి బ్రహ్మోత్సవాలు నూతన పాలకమండలి ఆధ్వర్యంలోనే నిర్వహిస్తామన్నారు.

# సమరశీలానికి అరుణాంజలి..






**కడపటి వీడ్కోలుకు కదిలొచ్చిన జనం..**

**అశ్రునయనాల మధ్య పోటు ప్రసాద్ అంతిమ యాత్ర...**

**అమర్ హై నినాదాల మధ్య మమత వైద్య కళాశాలకు పార్థివ దేహం .**

ఖమ్మం/ తల్లాడ నవంబర్ 29 (అక్షరంన్యూస్)
కడ వరకు కమ్యూనిస్టుగా నిలిచి ఎందరికో స్ఫూర్తినిచ్చి కమ్యూనిస్టు ఉద్యమ భవిష్యత్తుపై ఆశలు రేపిన సమరసేనాని పోటు ప్రసాద్కు ఘనంగా నివాళులర్పించారు. ఆయనకు కడపటి వీడ్కోలు పలికేందుకు రాష్ట్ర నలుమూలల నుంచి కమ్యూనిస్టు శ్రేణులు, వామపక్ష అభిమానులు, వివిధ రాజకీయ పక్షాల నేతలు కదిలొచ్చారు. అమర్ హై పోటు ప్రసాద్ నినాదాలతో ఆ ప్రాంతం మారుమ్రోగింది. అంతిమ యాత్రలో పాల్గొన్న ప్రతి హృదయం బరువెక్కింది. పోటు ప్రసాద్ తమకున్న అనుబంధాన్ని లోలోపలే గుర్తు చేసుకుంటూ కళ్లు చెమరుస్తుంటే అరుణ పతాకం చేబూని అడుగులేశారు. బుధవారం మరణించిన సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ అంతిమ యాత్ర శుక్రవారం ఖమ్మం సిపిఐ కార్యాలయం గిరిప్రసాద్ భవన్ నుంచి ప్రారంభమైంది. ప్రజల సందర్శనార్థం పార్థివ దేహన్ని పార్టీ కార్యాలయానికి తరలించిన నేతలు సంతాప సభ అనంతరం ర్యాలీ ప్రారంభమైంది. పోటు ప్రసాద్ 64 సంవత్సరాల వయస్సుకు సంకేతంగా 64 అరుణపతాకాలను చేబూనిన యువ దళం ముందు నడవగా ఆ తర్వాత డప్పు దళం, పార్టీ నాయకత్వం, కుటుంబ సభ్యులు ర్యాలీగా కదిలారు. బైపాస్ రోడ్డు, ఆర్టివో కార్యాలయం, గట్టయ్య సెంటర్, ఇల్లందు క్రాస్ రోడ్డు, ఐటి హబ్ సెంటర్, మమత రోడ్డు మీదుగా ర్యాలీ మమత మెడికల్ కళాశాలకు చేరుకుంది. దారి పొడవునా జనం ప్రసాద్కు నివాళులర్పించారు. సమకాలిన రాజకీయాలలో తనకంటూ ఒక ప్రత్యేకతను చాటి ఖమ్మంజిల్లా రాజకీయాలలోనూ ముఖ్యంగా కమ్యూనిస్టు పార్టీ యవనిక పైన తనదైన ముద్రవేసిన పోటు ప్రసాద్కు ఘనమైన వీడ్కోలు లభించింది. ఇటీవల కాలంలో ఏ రాజకీయ నేత మరణానికి జనం ఇంతగా స్పందించలేదంటే అతిశయోక్తి కాదు. విద్యార్థి ఉద్యమం నుంచి ఎర్రజెండాతో పెనవేసుకున్న ఆయన బంధం, త్యాగాలకు చిరునామాగా మారిన ఆయన కుటుంబం వెరసి ప్రసాద్ను ఉద్యమ పదంలో ఒక వేగుచుక్కలా నిలిపింది. బరువెక్కిన హృదయాలు అమర్ హై నినాదాలతో ముందుకు సాగాయి. ప్రసాద్ కోరిక మేరకు కుటుంబ సభ్యులు 1/2

ఆయన పార్థివ దేహన్ని మమత మెడికల్ కళాశాలకు అప్పగించారు. మమత వైద్య విద్యా సంస్థల కార్యదర్శి పువ్వాడ జయశ్రీ కుటుంబ సభ్యుల నుంచి అశ్రునయనాల మధ్య స్వాధీనపర్చుకున్నారు. మమత సంస్థలకు అంకురార్పణ చేసిన వారిలో పోటు ప్రసాద్ ఒకరని పోటు ప్రసాద్, పువ్వాడ ఉదయ్ కుమార్ బంధాన్ని జయశ్రీ గుర్తు చేసుకున్నారు. ఉదయ్, ప్రసాద్ అనుబంధాలకు గుర్తుగా ఉదయ్ చిత్ర పటం సాక్షిగా ప్రసాద్ పార్థివ దేహన్ని వైద్య విద్యార్థుల పరీక్షల కొరకు అప్పగించారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు, సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్కె సాబీర్పాషా, పోటు ప్రసాద్కు అత్యంత ఆప్తులుగా ఉన్న దండి సురేష్, మహ్మద్ మౌలానా, బి. అయోధ్య, జమ్ముల జితేందర్రెడ్డి, ఎస్కె జానిమియా, గోవిందరావు, పలువురు యువ నేతలు ఆయన పార్థివ దేహన్ని మోశారు. ఈ అంతిమ యాత్రలో కుటుంబ సభ్యులతో పాటు పెద్ద సంఖ్యలో కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు. ర్యాలీ అగ్రభాగాన సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎన్. బాలమల్లేష్, ప్రజా సంఘాల బాధ్యులు, వివిధ జిల్లాల సిపిఐ కార్యదర్శులు, కుమారుడు సాత్విక్, తల్లి సక్కుబాయి, సతీమణి నిర్మల, సోదరి, సోదరులు పాల్గొన్నారు.

## మాలలసింహసింహగర్జనకుతరలిరావాలి



కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/నవంబర్ 29/అక్షరంన్యూస్:మాలల సింహగర్జనకు తర లిరావాలని రాష్ట్ర అధ్యక్షుడురమేష్ అన్నా రు శుక్రవారంఎల్లారెడ్డి పట్టణంలోనిశివాజీ పూలే అంబేద్కర్ కార్యాలయ ఆవరణలో దళిత ఐక్యవేదిక కార్యాచరణ మహాసభ తెలంగాణ యువజన హక్కుల పోరాట స మితిరాష్ట్రఅధ్యక్షుడు రమేష్ ఆధ్వర్యంలో మాలల సింహగర్జన పోస్టర్ ను ఆవిష్కరిం చారు ఈ సందర్భంగాఆయన మాట్లాడు తూడిసెంబర్1వతేది సికింద్రాబాద్ లోని ప రెడ్ గ్రౌండ్ లో నిర్వహిస్తున్న మాలలసింహ గర్జన కార్యక్రమానికికామారెడ్డిజిల్లావ్యాప్తం గా ఉన్న బాబాసాహెబ్ భీమ్ రావు అంబే ద్కర్ వారసులైన మాలసోదరులు ఇంటికొ క్కరిచొప్పునతరలిరావాలనిపిలుపునిచ్చా రుఈకార్యక్రమంలో దళితఐక్యవేదిక కా ర్యాచరణ మహాసభ తెలంగాణా యువజ న హక్కులపోరాటసమితి రాష్ట్ర ప్రధాన కా ర్యదర్శి మంత్రిచిన్న సాయిలు ఆలిండియా అంబేద్కర్ యువజనసంఘంఎల్లారెడ్డి డివి జన్ అధ్యక్షుడు ప్రదీప్ కుమార్ మండల అ ధ్యక్షుడు ఎడ్లకిషన్ జిల్లాఉపాధ్యక్షుడు బెగ రి మహేందర్,మండలఅధ్యక్షులుజేగ్గ సా యిలుఅంబేద్కర్ సేనాఅధ్యక్షుడుఎం పెద్ద సాయిలుజేశ్రవణ్ నిరడిశివబి రాములు సి హెచ్ సాయిలుతదితరులు పాల్గొన్నారు

## రైతులు వరి కొయ్యలను కాల్చకండి


వ్యవసాయ అధికారులు రైతులకు సూచన



చొప్పదండి/ కరీంనగర్, నవంబర్ 29(అక్షరం న్యూస్ )
చొప్పదండి మండలం గుమ్లాపూర్ లోని రైతు వేదిక లో రైతులు వరి కొయ్య కాలు కాల్చడం వలన కలిగే నష్టాలు పైన రైతులకు వ్యవసాయ అధికారులు అవగాహన కల్పించారు.

వరి పంటలో కొయ్యకాలు కాల్చడం వలన భూమి లో ఉన్న పంటకు మేలు చేసే సూక్ష్మ జీవులు చనిపోవడం జరుగుతుందని, తద్వారా పంటకు అందవల్సిన పోషకాలు అందకుండా పంట తగ్గిపోవడం , వాతావరణం లో వాయు కాలుష్యం పెరగడం జరుగుతుందని, కావున వరి కొయ్య కాల్చే బదులు రోటరీ మాల్చర్ ద్వారా దున్ని 100 కిలోగ్రాముల సూపర్ ఫాస్ఫేట్ వేసుకోవటం ద్వారా కొయ్యకాలు మురుగడం జరుగుతుందని, పంటకు మేలు జరుగుతుందని మండల వ్యవసాయ అధికారి వీ. వంశీ కృష్ణ రైతులకు సూచించారు..ఈ కార్యక్రమంలో రైతులు, ఏఈవో సాయి ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

## కేసీఆర్ అంటే తెలంగాణ , తెలంగాణ కేసీఆర్, స్వచ్ఛమైన తెలంగాణ నాయకుడు. కేసీఆర్ : చల్లా ధర్మారెడ్డి.



వరంగల్ జిల్లా /నాని గార్డెన్స్ /అక్షరం న్యూస్ :కేసీఆర్ వల్లే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు సాధ్యమైందని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నాడు. దీక్ష దివస్ సందర్భంగా హనుమకొండ జిల్లా పార్టీ కార్యాలయంలో వరంగల్ పట్టణంలోని నాని గార్డెన్స్ లో జరుగుతున్న కార్యక్రమాల్లో పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పాల్గొనీ మొదటగా అమరవీరుల స్థూపానికి నివాళులు అర్పించి,తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాల వేశాడు.ఈ సందర్భంగా చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ దీక్షా దివస్ అనేది ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం మలిదశ తెలంగాణ ఉద్యమంలో భాగం తెలంగాణ రాష్ట్ర సాధనే ధ్యేయంగా ఏర్పాటైన తెలంగాణ రాష్ట్ర సమతి స్థాపకుడైనా కేసిఆర్ మలిదశ తెలంగాణ ఉద్యమానికి తెరలేపాడు. ఇదే తేదీన 2009లో తెలంగాణ వచ్చుడో– కేసీఆర్ సచ్చుడో అనే నినాదంతో తెలంగాణ రాష్ట్ర సమితి అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ నిరవధిక నిరాహార దీక్ష ప్రారంభించిన రోజు సిద్ధిపేట దగ్గర రంగధాంపల్లిలో ఏర్పాటుచేసిన దీక్షా స్థలం వద్దకి బయల్దేరిన కేసీఆర్ వాహనాన్ని కరీంనగర్ మానేరు బ్రిడ్జ్ సమీపంలో పోలీసు బలగాలు,రిజర్వ్ పోలీస్ బెటాలియన్లు చుట్టుముట్టి అడ్డుకున్నారు.కేసీఆర్ ను వాహనం నుంచి బలవంతంగా దించివేయడంతో రోడ్డుమీదే ధర్నా చేస్తుండడంతో ఖమ్మం జైలుకు తరలించారు.ఆ జైలులోనే తన దీక్షను ప్రారంభించారు. ఆ దీక్ష.. ప్రత్యేక రాష్ట్ర ఉద్యమ గతిని మార్చేసింది.ఊరూవాడను ఏకం చేసింది.నాలుగున్నర కోట్ల గొంతుకలు ఒక్కటయ్యేలా చేసింది.మలిదశ ఉద్యమం ఉవ్వెత్తున ఎగసిపడేలా చేసింది. తెలంగాణ ఆకాంక్షను ఢిల్లీకి ఎలుగెత్తేలా చేసింది.తెలంగాణ రాష్ట్ర సాధనకు పునాది పడింది. 2009 డిసెంబరు 9న తెలంగాణ రాష్ట్రం ఇస్తున్నట్లుగా ప్రకటన వెలువడిన తరువాత తన 11 రోజుల దీక్షను విరమించిన కేసీఆర్.ఈ నిరాహారదీక్ష యావత్ భారత రాజకీయ వ్యవస్థను కుదిపివేసి తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటుచేస్తున్నట్లు కేంద్ర ప్రభుత్వమే ప్రకటించేలా చేసింది.దశాబ్దాల తెలంగాణ ప్రజల చిరకాల వాంఛ నెరవేర్చేలా చేసింది. తెలంగాణ సాధనలో కేసీఆర్ చేసిన ఆమరణ దీక్ష మైలురాయిగా నిలిచింది.నవంబర్ 29 తేదీని తెలంగాణ ప్రజలు మరిచిపోలేని రోజు. కేసీఆర్ తెలంగాణ రాష్ట్రానికి తోలి ముఖ్యమంత్రి అయ్యాక తెలంగాణ రాష్ట్ర అభివృద్ధే లక్ష్యంగా..రాష్ట్ర ప్రజల సంక్షేమమే ధ్యేయంగా సుపరిపాలన కొనసాగించారు. దేశంలో ఎక్కడా లేని విధంగా సంక్షేమ పథకాలు అమలు చేసి పారదర్శకంగా ప్రజలకు చేరవేశారు.తెలంగాణ రాష్ట్రాన్ని ప్రపంచ దేశాలకు తెలిసేలా చేసిన ఘనత ఆయనది.తెలంగాణ రాష్ట్రాన్ని దేశానికే ఆదర్శంగా..దిక్సూచిలా మార్చిన మహనీయుడు కేసీఆర్. బీడుబారిన భూములను కాళేశ్వరం ప్రాజెక్ట్ ద్వారా గోదావరి నీళ్లతో పచ్చని పంటపొలాలుగా మార్చిన అపర భగీరధుడు కేసీఆర్,మిషన్ కాకతీయ గొలుసుకట్టు చెరువులకు పునర్జీవం పోశారు,

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609